REGISTERED No 1118.

ఆంధ్ర పత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. 313431 Telephone No. 2544.

సంపుటము ౨౨ Vol. 22

చెన్నపట్టణము 1935-వ సం॥ మేనెల 13-వ తేది సోమవారము
(యువనామ సంవత్సరము వైశాఖమాస శుద్ధ దశమి)
MADRAS MONDAY 13th MAY 1935

సంచిక ౩౫ No. 35

ఆంధ్ర దినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాతసూరివారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆరుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	క్రొత్తచందాదారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆరుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

విడిప్రతులకు వేరొకటి కావలెను.
నెల 1-కి రు. 2 మాత్రము.

గజ్జికి తైలము

కాం డబ్బీ 1-కి రు 0-4-0.
ఒక డబ్బీమాత్రము కావలసినవారు 0-7-0 అణాల స్టాంపు మూలముగా పంపగోరదగును.
1 నుండి 3 డబ్బీలకు పోస్టేజి 0-5-0 అణాలు ప్రత్యేకము.

గజ్జి, చీడ శరీరమంతటా వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జల మొదలగునవి నశించును. తప్పక పని జేయును.

రోమహారి

కాం డబ్బీ 1-కి రు 0-8-0 వి. పి. తో 0-14-0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన, రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కదు, మంట యుండదు. రోమములు రాలిపోవును.

అమృతాంజనం డిపో
బొంబాయి, మదరాసు.

అమృతాంజనము

అనగా నేమి?

తలనొప్పులనివారిణి
మరియు
దగ్గు, జలుబు, పార్శ్వనొప్పులు, వాపు, దురద, బెణుకు మొదలైన వాటికి అద్భుతనివారిణి.

వారపత్రిక

సంవత్సరచందా 4 0 0
వారపత్రిక సంవత్సరమునకు శక్తిమేర చందాలు వంపబడును.

సంవత్సరాది సంచికలు

దినపత్రిక చందాదారులకు	1	0	0
వారపత్రిక ,,	1	4	0
చందాదారులు కానివారికి	2	0	0
సంచికల సంపుటము టపాలు ఖర్చులు ప్రతి 1-కి	0	6	0

భారతి నచిత్రమాసపత్రిక

సంవత్సర చందా	6	0	0
అర్ధసంవత్సర చందా	3	0	0
విడిపత్రిక	0	8	0

దంతచూర్ణము

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముటవలన చిగుళ్లు గట్టిపడును. చిగుళ్లనుండి రక్తము కారకుండును. నోట దుర్గంధము లేక యుండును. పండ్లు మూర్యముల వలె తెల్లగానుండును.

సర్వసామాన్యముగ వాడుటకు దగియున్నది.

డబ్బీ 1-కి వెల రూ. 0-2-0
డజా 1-కి రూ. 1-4-0

ఒక డబ్బీమాత్రమే కావలసినవారు 0-5-0 అణాల స్టాంపులు మూలముగా పంపగోరదగు.

అమృతాంజనముడిపో.,
బొంబాయి మద్రాసు

నోటీసులు

విజయనగరములో హెడ్ క్వార్టర్సులో చావలి శేషయ్యగారు ఆంధ్రదేశమునకును నైజాం డొమినియనులకును మాకంపెనీ తరపున బ్రాంచి మేనేజరుగా నియమింపబడి రని యిందుమూలమున తెలియపరచడమైనది.

వైద్య అండ్ దేశాయ్,
మేనేజింగ్ ఏజంట్లు.
శ్రీలైఫ్ అస్యూరన్సు కంపెనీలిమిటెడ్.

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో
O. P. 1935

పిటీషనరులు:—శ్రీమత్కందాళ వెంకట శేషమ్మ వగయిరా.

పశ్చిమగోదావరి డి॥ తాడేపల్లిగూడెం పబ్లిక్ పెంటపాడు అగ్రహారం కాపురస్తులు లేటు యిరంగంటి వెంకటలక్ష్మమ్మగారికి రావలసిన కొన్ని బాకీలను వసూలుచేసికొనుటకుగాను ఆమె కుమార్తెలయిన పిటీషనరులు వారసత్వపు సర్టిఫికట్టు యిప్పించవలసినదిగా పిటీషను దాఖలు చేసియున్నారు. అందుకు ఏమయినా ఆక్షేపణలున్నవారు 25-6-1935 తేదీని పగలు 11 గంటలకు యీకోర్టుయెదుట హాజరయి తెలియపర్చుకోవలెను.

డా. సత్యాధీరావు, క్లీడరు.

స్వయంశిక్షాసంస్కృత గ్రంథములు

తెలుగులిపి, తెలుగు పదములు శబ్దము మొదలగు నాలుగు పుస్తకములసెట్టు అడలు ధర 2-8-0, తద్దుధర రు 1. సంస్కృత వ్యాకరణము (ఆంగ్లమున) 0-12-0

ఎస్. ఎస్. నరసింహం, ట్రెయినింగుకాలేజి, రాజమండ్రి.
(9-2)

దోమ తెరలు

ప్రతియొక్కటికి ఒకదింపుతెర ఇనాం. మా భాగ్యతశేషపు దోమతెరలు వాటియొక్క వలకు, దీర్ఘకాలము నుండుట, సాగకుగాతియారుచేయబడుట మున్నగువాటికై అతి గొప్ప వారిచే ప్రశంసించబడినవి.

పొడవు.	వెడల్పు.	ఎత్తు.	ధర.	ధర.
6	అడి 3½ అడి	2½ అడి	రు 1- 6-0	రు 1-12-0
6	,, 4 ,,	4 ,,	రు 1-12-0	రు 2- 0-0
6½	,, 4½ ,,	4½ ,,	రు 2- 0-0	రు 2- 4-0
7	,, 5 ,,	5 ,,	రు 2- 4-0	రు 2- 8-0
7½	,, 6 ,,	6 ,,	రు 2-12 0	రు 3- 0 0

తపాలఖర్చు ప్రత్యేకము. ప్రతి ఒక్క తెరకో జరదార్ (కర్లి) బార్డరుగల పెళ్ళెట్ ఇండువర ఇనాం.

IMPERIAL TRADING CO.,
Post Box No. (701, Calcutta.
(126-35)

ఔషధములు

వసంతకుసుమాకరము
రసాయనము, వృద్ధవర్గములకుమంచిది.
దుఃకిరుకం-
ఆర్యరసాయనశాలమన్సూరు

సార్సామృతము

క్షీణించియున్న పవామేహములు, నిక్కాకలు పరిహారములచేసి రక్తశుద్ధినికలుగచేయును
సార్సామృతము డిపో, బెజవాడ.
(27-2)

రత్నపురుష లేహ్యము

శుక్లనష్టము తగ్గించి కండపుష్టి, బలము, రక్తము, వీర్యము వృద్ధిచేయును. 20 రోజులకు రు 1 శేట్లాగుచితం.

(ఈశ్వర ఫార్మసి. పాలకొల్లు)
(22-2)

మంచి అవకాశము

డాక్టరు. ఆచంట లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి అండ్ సి.యం, భివ గ్రర్మగారు ప్రతిబుధవారము వాడును బెడవాడ రాజమహేంద్రవరములకు వచ్చి రోగులను పరీక్షించి మందులు ఇచ్చుదురు.

బెజవాడ గవర్నరుపేట ఉ. 7-10 ఘంటలు రాజమహేంద్రవరము మెయిను రోడ్డు, సా. 4 మొదలు 7 ఘంటలవరకు.

వివరములకు ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసి. లిమిటెడ్, 43, హారిస్‌రోడ్డు. మౌంటురోడ్డు, మద్రాసు, అని వ్రాయవలెను.

టెలిగ్రాము అడ్రసు:—ఆయుర్వేద, మద్రాసు.
(232-35)

పుస్తకాలు

ద్వితీయఖండము ముద్రణమైనది.
వరములు:—
శ్రీమాన్ కవిరాజ ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులుగారు
(58-2) గవర్నరుపేట, బెజవాడ

సుందరమగు వెండి సామానులకు
శ్రీలక్ష్మీజ్యూయెలరీ కంపెనీ,
ఎన్నని లక్ష్మీనారాయణ బాబరి
(7-2) ప్రొప్రైటరు, బెజవాడ.

డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ

బంగారము నిస్సందేహముగ కలసిపట్టియు, సమస్త తత్త్వములమీదను సమస్తవ్యాధులకును అమోఘముగ పనిచేయుచున్నట్టియు, జబత్వములను వృద్ధిపరచునట్టియు, సర్వప్రమేహములను నశింపజేయునట్టి, మా "సిద్ధమకరధ్వజ"ను అందరును సేవించుట మంచిది. తు 1 కి. రు 40-0-0 అం. (1)
(5-2)

ప్రత్యేకముగా బిడ్డల విషయమై ఔషధములతో
కాలయాపనచేయుట పాడిగాదు
జమ్మి వెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

(రిజిస్టర్డ్)

భద్రమైనది. మీరు భద్రతలేనిదాని వాడకూడదు. బిడ్డలకు కలుగు కాలేయ (లీవర్) వ్యాధులకిది అమోఘముగా పనిచేయును. అందుచేతనే అనేకమంది వైద్యులు దీనినే సిఫార్సు చేయుచున్నారు. మరియు దీనినే వారి బిడ్డలకే కొనుచున్నారు.

దీనిచే గలుగు ఫలితము అమోఘము, తల్లితండ్రులు దానిని ఆశ్చర్యమని తెలుపుచున్నారు.

మదరాసు, 8 సాలైవీధి, మైలాపూరు
కలకత్తా. 125 హారిసన్‌రోడు,
(153-35) ఫోను : 8139 ఫోన్ బి. బి. 2058.

ది న్యూ నేషనల్ హిందూ హోటలు

బోర్డింగు అండు లాడ్జింగు. 154, బింగిలు స్ట్రీటు, మద్రాసు.

ఆదారము గల బ్రాహ్మణులవలన వంటచేయబడి, రుచికరమగు భోజనము పెట్టబడును. మంచి గాలివచ్చు రూములు ఎలక్ట్రిక్ దీపములతో నివ్వబడును. వేడినీళ్లు స్నానమునకు ఇవ్వబడును. దినము 1-కి, మధ్యన్నము 1-కి, స్పెషలు బోర్డింగు అండు లాడ్జింగు, రూ. 1-4-0, ఆర్డినరి, రూ. 0-12-0.
(170-35)

మోలవ్యాధి

బవాసీర్ కేంకర్ మూలవ్యాధులు మండియున్న వ్యాధిగాని, గ్రొత్తదైనా, పెట్టితిలోయున్నదైనా జాస్తి నా, మొలలు మంటి పొరలను కోయకుండ రూటుగాని నివారణ చేయును. ఆపరేషన్ లేకుండ 3 రోజులలో సంపూర్ణముగా నయమగును. గుణమివ్వనిచో పాత్ర వాపసు ఇవ్వబడును. వెల రూ. 2.

శ్రీ సుధా శాస్త్రాలయము, కొంబార్‌వాడ 4-వీధి, బొంబాయి, నెం. 6

కాలేయము

"లివర్" "బిహార్‌దీపక్" రైలుకు చెవి బాధలకు దివ్యౌషధమైనది. చెవులు చెవిలో నీరు, చీముకారుట, పోటు, దురద, పుండ్లు మొదలగు వాటిని శీఘ్రముగ పోగొట్టును. పేలకొలది చెవిటివారు ఈ ఔషధముచే గుణమొందిరి. గుణమివ్వని యెడల సొమ్ము తిరిగి ఇవ్వబడును. వెల రూ. 3

శ్రీ సుధా శాస్త్రాలయము, కొంబార్‌వాడ 4-వీధి, బొంబాయి, నెం. 6

జ్యోతిషము

లకోటా ప్రశ్నలు:- నీళ్ల కూడు లోని 5 ప్రశ్నలకు ఫలితములు జీవితమానవి వ్రాసి పంపుటకు రు. 1-5-0. పంచిన ఫలితం నెలలవారీ రు. 1-8-0.

నేమాని సోమేశ్వరశర్మ,
శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, కాకినాడ.
(12.2)

మీకంటిని గమనింపుడు:

'చాట్టో' ఆవాలతైలమువాడుడు. కంటిలోని పొర, కంటిసంబంధమైన తదితరవ్యాధులకు తప్పక గుణమిచ్చునివారిణి. పూచీగా గుణమిచ్చును. దీనికి సంబంధించిన పుస్తకము ఇనాం. కాంపిల్ బుడ్డి 1-కి రు 1.

The Chatto & Co., Sagunna, Bengal.
(S-87) (A-P.)

సరస్వతి సిద్ధి అమూల్య మహామంత్ర.

(మానవుల కొక గొప్ప వరప్రసాదము)

పూర్వపు భారతదేశ పరిజ్ఞానముయొక్క ఫలితము ఒక వృద్ధమహర్షిచే యుపదేశింపబడినది. కొన్నిపదములు పుచ్చరించుటచే జీవితమునందు గొప్ప మహిమలను సంపాదించుకొనగలరు. ఈ మహామంత్రమును 7 సార్లు తప్పులేక పుచ్చరించి మీ మనోభీష్టము ఎంత కష్టమైనవిగా నున్నను సాధించగలరు. కోర్టు వ్యవహారములందు జయప్రదమగును. చెడుపును పారద్రోలును. దురదృష్టమును పూచీగా పారద్రోలును. తప్పక మీకు ఉద్యోగము, వేతనాభివృద్ధి, పరీక్షలో ఆశ్చర్యకరమగు ఫలితములు, వ్యాపారమందు జయము, లావాదేవీలయందు, లాటరీ, పందెము, ఆటలు, వ్యాజ్యములు మున్నగువాటియందు తప్పక జయము గలుగును. సంతానములేనివారికి తప్పక మొగ సంతతిగలుగును. మిక్కిలి ఫలప్రదమైన వశీకరణ మంత్రము. ఇయ్యది "మన్మథుని బాణము" ప్రయోగించి యెంత గర్వముతో నున్నను, మార్గముగా నున్నను ఇంద్రజాలమువలె ఇది పనిచేయును. ప్రపంచమునం దపూర్వమైనది. దీనిని ఉచ్చరించుట అతిసులభము. దీనికి ప్రత్యేకపద్ధతి యేమియు లేదు. ఒకసారి వాడిచూడుడు. దీనియందు గుణము లేదని రూపించునట్టివారికి రు 100 ఇనాం మివ్వబడును. అబద్ధపు, మోసపు ప్రకటనలుగాని, మోసపోక, జాగ్రత్తపడుడు. ఒక మంత్రమునకు వేతనము. రు. 2.

SIDHI MAHA MANTRA ASHRAM,
No. 44 P.O. Katrisarai, Gaya.
(96-35)

కావలెను

బెల్లారిలోని గ్రామసంబంధమయిన మకానములలో పనిచేయుటకు తెలుగు మాట్లాడగలిగిన యిద్దరు మంత్రసానులు కావలెను. అందు వెన్నుతోపాటు నెలకు రు 30/- ల జీతము యివ్వబడును. వెంటనే దరఖాస్తులు పంపుకొనుడు.

గౌరవకార్యదర్శి,
రెడ్‌క్రాస్ బిల్డింగ్సు, మౌంటీత్‌రోడ్,
యెగ్మూరు, మదరాసు.

B. C. I. BANK Ltd., VIZAGAPATAM.

APPLICATIONS ARE INVITED from respectable Ladies and Gentlemen for the posts of District Managers and agents in the districts of WARANGAL (Hyderabad) and KISTNA, GANJAM, PURI, CUTTACK, BALASORE, SAMBALPUR AUGAL, BILASAPUR, and RAIPUR on Rs. 140/- and Rs. 40/- p. m. with increments, ESTABLISHMENT charges and PENSION benefits.

Applications should reach the under signed with As. 2/- stamps and credentials before 31-5-35.

KOWTA VENKATA CHALAPATHIROW, B. A.
Provincial Manager,
B. C. I. BANK Ltd.,
Brodiepet, GUNTUR.

Applications from other districts and Provinces including Native States should be addressed with As. 2/- stamps to:-

D. S. RAJU GUPTA Esq., B. A.
Managing Director.
1(34-2)

FOR THE MARRIED!
Tells how to CONTROL BIRTH and REGAIN VITALITY! Write for your copy TO-DAY!
VENUS-RESEARCH-LABRY.
P.O.Box 587, CALCUTTA.
FREE BOOK

CHEAP BLOCKS
CHEAP BLOCKS — THE CHEAPEST UP-TO-DATE HOUSE FOR HIGH CLASS HALF-TONE, LINE, TRI COLOUR, BLOCKS, DESIGNS, COLOUR PRINTING. ASK FOR PRICE LIST.
CINEMA INSTALLED

శతకమంజరి (భక్తినంపుటము)

ఆంధ్రగంథమాలలో మొదటిపుస్తకము

ప్రకాశకులు: కాశీనాథుని నాగేశ్వరరావుగారు

ఈపుస్తకంలో వృషాధిపశతకము, సర్వేశ్వరశతకము, దేవకీనందన శతకము, ఒంటిమిట్ట రఘువీరశతకము, నారాయణశతకము, కాళహస్తీశ్వర శతకము, దాశరథిశతకము, రంగశాయిశతకము, రామతారకశతకము, రామచంద్రశతకము అనే పదిశతకాలు ఉన్నవి. ఒక్కొకశతకానికి దానిని విమర్శిస్తూ ప్రకాశకులు వ్రాసిన మంచిపీఠిక ఉంది. చాలా వ్రాతప్రతులతో సరిచూచి వాటిల్లోనుంచి తీసిన పాఠాంతరాలున్ను ఎక్కింపబడినవి. డిమ్మీసైజు 208 పుటలు, మంచికాగితాలు, మేలుబైండు వెలరు 0-8-0 అంచెకూలి కొనువారిదే. శతకములు విడిగా దొరకగలవు.

మేనేజరు,

ఆంధ్రగ్రంథమాల, 6-7, తంబుచెట్టివీధి, జార్జిటౌన్, చెన్నపురి.

మూడునెలలకు మాత్రము

దేశనాయకులబ్లాకులు



జింకు బ్లాకు 0-12-0

కాపర్ బ్లాకు 1-0-0

రఫ్ వేపరుకా? ఆర్టువేపరుకా?

ఇతరుల ఫోటోల బ్లాకులు

జింకుబ్లాకు రు. 1-0-0

కాపర్ బ్లాకు రు. 1-4-0

2×3 అంగుళముల మొదలు

½×½ ,, వరకు

పై చార్జి చేయబడును. మంచిఫోటోలను పంపవలెను.

మరా:—ఆర్డరుతోటే పూర్తి అడ్వాన్సు పంపవలయును. అడ్వాన్సు మొత్తము రానిదే, బ్లాకులు చేయబడవు

మ్యానేజరు,

ప్రాసెస్ ఆర్టుడిపార్టుమెంటు,

ఆంధ్రపత్రిక, 7 తంబుచెట్టివీధి, మదరాసు.

ఆంధ్రపత్రిక యువనామ సంవత్సరాది సంచిక

విన్నపము

సంచిక కావలసిన చందాదారులు ముందుగా 1-6-0 (ఒకరూపాయ ఆఱు అణాలు మణిఆర్డరుద్వారా పంపినను లేక పోస్టుకార్డుద్వారా తమచందా నెంబరుతో సహా సంచికను పంపమని వ్రాసినను సంచిక పంపబడును. కొలది ప్రతులే ముద్రించబడియున్నవి. కావలసినవారు వెంటనే వ్రాసి తెప్పించుకొన ప్రార్థితులు. ఇందు 9 త్రివర్ణచిత్రములును, పెక్కులు ఏకవర్ణ, వ్యంగ్య, ప్రకృతి, శిల్పచిత్రములును గలవు. ఇవిగాక ఆంధ్ర, ఆంధ్రేతర ప్రముఖులయు, ప్రజోపయోగసంస్థలయు చిత్రము లెన్నియో కలవు. అనేకములైన వ్యాసములు, పద్యములు, కథలుమొదలగునవిగలవు. వ్యయప్రయాసములకులోనై ప్రచురించిన యీ సంచిక నాంధ్రమహాజను లెల్లరు నాదరించి స్వీకరింప ప్రార్థితులు.

N. B. మా యేజెంట్లు గల స్థలములకు సమీపమునందున్నవారు మా యేజెంట్ల యొద్దనుండి పుచ్చుకొనిన వారికి తపాలాఖర్చు మిగులును. చందాదారులకు ప్రతి 1 కి ర్పు 1—0—0 కు ఇతరులకు ర్పు 2 లకు యిచ్చుటకు గరుయేర్పాటు చేయబడియున్నది.

సంచిక కావలసిన వారు తక్షణమే యీదిగువ ఫారమునందు వివరముగా వ్రాసి, పూర్తివిలాసమును వ్రాసి, సదరు ఫారమును చింపి, మాకు పంప ప్రార్థితులు. కొలది ప్రతులుమాత్రమే యున్నందున తక్షణమే ఆర్డరును పంపి తెప్పించుకొన కోరెదము.

అయ్యా, నేను మీదిన, వార పత్రిక, లేక భారతి చందాదారుడను.

మీ 1935 సం॥రం ఉగాది సంచికను యీజెనువ విలాసమునకు రు 1-6-0 లకు వి. పి. గా తక్షణమే పంపగోరెదను.

పేరు .....

పూర్తి విలాసము.....

ఆర్డరు పంపువారి సంతకము.....

ఆంధ్రరాష్ట్ర రైతు ఋణవిమోచన మహాసభ

బెజవాడలో 12-న తేదిని సమావేశము

రావుసాహెబు కల్లి చిట్టి అబ్బాయిగారధ్యక్షత వహించుట

ఋణవిమోచనమార్గములు

నేమవరపు రామదాసుపంతులుగారి ప్రారంభోపన్యాసము

—(స్వకీయవిలేఖరి)

బెజవాడ, మే 12:—

ఈరోజు ఉదయం 7 గంటలకు శ్రీయుత దేశోద్ధారక విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి శ్రీ దుర్గా విలాసమునందు శ్రీయుత రావుసాహెబు కల్లి చిట్టిఅబ్బాయి నాయుడుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర రైతు ఋణవిము క్తిమహాసభ జరుపబడెను. ప్రారంభోత్సవమును శ్రీయుత నేమవరపు రామదాసుపంతులుగారు జరిపిరి. సభకువచ్చిన సభికులకు శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు వారి దుర్గానిలాయమునందు భోజనవసతుల నేర్పాటుగావించిరి. ఆంధ్రదేశమునందు అన్ని ప్రాంతములనుండియు ప్రతినిధులు విచ్చేసిరి. సభకు హాజరయినవారిలో ముఖ్యులు: (1) దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు (2) టంగుటూరి ప్రకాశంగారు (3) అయ్యదేవర కాళేశ్వరరావుగారు (4) చెలికాని రామారావుగారు (5) వాకిరెడ్డి ఋచ్చిబాయుడుగారు (6) మాగంటి బాపినీడుగారు (7) శనివారపు సుబ్బారావుగారు (8) ప్రొఫెసరు యన్. జి. రంగాగారు (9) అవుటపల్లి నారాయణరావుగారు (10) కాటంగడ్డ మధుసూదనరావుగారు (11) కూతల వీరరాఘవయ్యగారు (12) కల్లూరి సుబ్బారావుగారు (13) వేటూరియజ్ఞనారాయణశాస్త్రిగారు (14) డాక్టరు శర్మగారు (15) డాక్టరు శివలెంక మల్లికార్జునరావుగారు (16) కట్టిజోన్నలహనుమారెడ్డిగారు (17) నరసింహదేవర సత్యనారాయణగారు, (18) చిట్టిపంతులుగారు, (19) అడుసుమిల్లి నాగయ్యగారు, (20) బొడ్డూ శేషు రెడ్డిగారు, (21) కేతవరపు అమ్మిశెట్టిసింహారావుగారు (22) పుంగ్రుసుబ్బారావుగారు, (23) మందేశ్వర శర్మగారు, (24) విశాల పీరభద్రరావుగారు మొదలగు ప్రముఖులు చాలామంది వచ్చిరి.

స్వాగతవచనములు

మొదట ఆహ్వాన సంఘాధ్యక్షులగు కానూరు వెంకటాచలపతియ్యగారు సభికులకు స్వాగతమిచ్చిరి. తరువాత స్వర్గీయ శ్రీయుత బొల్లిని మునిస్వామినాయుడుగారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించిరి. తరువాత సభావిషయమై మాట్లాడుచు తెండీయాలోని రైతులకు తొమ్మిదివందల కోట్ల రూపాయిల ఋణముగలదనియు అందు మద్రాసు రాజధాని రైతులకు 150 కోట్ల రూపాయిలు ఋణము గలదనియు దీనికి సగటున వెలకు నూటికి రెండు రూపాయిలు వడ్డీ అగుననియు గవర్నమెంటువారి లెక్కలవల్ల నీ కనబడుచున్నది. ఇనిగాక వ్యవసాయమునందు యు 1-కి యాభై రూపాయిలు వ్యవసాయమునకు ఖర్చు అగునని ఆర్థికశాస్త్రవేత్తలువారును 24-0-0 మొదలు 30 0-0 తరకు అని గవర్నమెంటువారును అనుచున్నారు. ఈఖర్చుపోను ఇక రైతులకు మిగులునా? ఒకవంక ప్రభుత్వము వారు శిస్తుయిమ్మనియు మరియొకవంక జమీందారులును ఇంటిలో భార్యా సంసారమును గురించియు పిల్లల విద్యాబుద్ధుల విషయములకును ఇంకను ఇతర ఖర్చులకు రైతు నలిగిపోయి తేలలేకుండా యున్నాడు. ఇట్టి స్థితియందు భోగ్యమునకు ధరలుతగ్గిపోయి మొదటికి మోసము వచ్చి అన్నములేక ఆలోలక్ష్మిబాయనుచు చింతించుచు వచ్చినది. ఇందుకు ప్రభుత్వమువారు రైతుకు ముఖ్యముగా సహాయము చేయవలెను. వారు కోఆపరేటీవు బ్యాంకులద్వారా దీర్ఘవాయిదాల మీద స్వల్పవడ్డీతో అప్పులు ఇచ్చి రైతుల ఋణవిముక్తుల చేయవలెను. అట్లు చేయనియెడ ప్రపంచమునకు ఆధారభూతుడగు రైతునాశనమగును. అప్పుడు ప్రపంచమునకు క్షామము కలిగి అందరు చాలా కష్టపడవలసివచ్చును గనుక ప్రభుత్వమువారు ముఖ్యముగా ఇందు శ్రద్ధవహించవలెనని కోరుచున్నానని చెప్పిరి.

రామదాసు పంతులుగారి ప్రారంభోపన్యాసము

అధ్యక్ష సంఘాధ్యక్షా! రైతు సోదరులారా!

రైతు ఋణవిమోచన సమస్య చిరకాలము నుండి రాజకీయ, ఆర్థిక, కర్షక మహాసభలలో చర్చింపబడుచున్నను, రైతు ఋణ విమోచనోపాయములను చర్చించి నిర్ణయించుటకు ప్రత్యేకముగ నిట్టి సభ యింతవరకు సమావేశమయి యుండలేదు. ఇదియే మొదటి ప్రయత్నము. ఈసభలో తీర్మానించవలసిన విషయములు మిక్కిలి క్లిష్టమై అత్యంత వివాదాస్పదములుగా నుండును. ఇట్టి సమస్యలనుకూర్చి తగు సూచనలను గావించుటకు నాకు అనుభవము గాని సామర్థ్యముగాని లేదని భయపడుచున్నాను. అయినను మీ ఆహ్వానసంఘముయొక్క యాజ్ఞ నతిక్రమింపలేక నీయాహ్వానము వంగీకరించితిని. నాకు మీరుచేసిన గౌరవమునకు మందస్మితము లర్పించుచున్నాను.

మహాసభయొక్క యుద్దేశ్యము

ఈ మహాసభయొక్క యుద్దేశ్యములను గురించి కొందరి మనంబులో సందేహములను కలవరమును గలుగకచ్చును. సాంఘిక ధర్మమును, శాస్త్ర సంప్రదాయమును, ఆర్థికనీతిని త్యజించి న్యాయముగతీర్చవలసిన ఋణభారమునుతప్పించుకొనుటను సమకట్టిన ఋణస్థులయొక్కయు వారి ప్రోత్సాహకుల యొక్కయు, పన్నాగమనియు, నాందోళనమనియు, మనయుద్యమమును ఋణప్రదాతలును, వారిమిత్రులును, అనుచరులును, నిరసింపవచ్చును. అంతమాత్రమున మనము భీతిని గాని, నిరుత్సాహమునుగాని జెందిరాదు. మనయథార్థాశయములను, నిజోద్దేశములను నిర్మలబుద్ధితోను, శాంతభావముతోను, ధర్మదీక్షతోను చర్చించి వెల్లడించినచో మనయెడల గల అపోహలన్నియు సూర్యకిరణములచే మంచు విడిపోవునట్లు తొలగగలవని నానమ్మకము. ఋణభారమునుచే క్రుంగి కృశించువారు వ్యక్తులైనను రైతుఋణ సమస్య వ్యక్తిగత సమస్యకాదు. ఋణగ్రస్తులగు కొందరు రైతులకు గలిగినయన్యాయమును కష్టమును నివారించుటకుగాని, అట్టి విపత్తులకు కారకులైన కొందరు ఋణప్రదాతల యనీతి మార్గములను ఖండించుటకుగాని యీ సభ సమావేశపరుపబడలేదు. ప్రస్తుత మనులలో నున్న దేశార్థక హేతువగు గ్రామఋణ విధానము నంతమొందించి దేశక్షేమమున కుపచరించు విధానమును నెలకొల్పుటయే యీసభయొక్క ముఖ్యోద్దేశమని నేను తలంచుచున్నాను. ప్రస్తుత ఋణవిధానము అత్యంత సంతాపహేతువై జాతికి జన్మవుకీయని చెప్పదగిన రైతును పీల్చి పిప్పి చేసి యతనిని దేశసంపన్న పెంపొందించుటకు శక్తిలేనంత నిర్వీర్యునిగా చేయుచున్నది. ఆవిధానమును నూర్చివేయుట ఋణగ్రస్తులయొక్కయు, ఋణప్రదాత యొక్కయు, భాగ్యతమాత్రమే కాక, వారి రువురికిని సంబంధించిన సమస్యమాత్రమే కాదు. రాజ్యాంగమునకును, ప్రజాళికిని సంబంధించిన ప్రబలసమస్య. ఆ సమస్యయొక్క సక్రమపరిష్కారమువీద నీదేశముయొక్క భావిభాగ్యోదయ మాధారపడియున్నది. కాబట్టి ఈమహాసభ మహత్తర జాతీయ సమస్యను చర్చించి కర్షక ప్రజాళియొక్క, తరతరోపాయములను నిర్ణయించుటకు దేశాభిమానులచే సమావేశ పరుపబడినదిగాని స్వప్రయోజనమునకై, స్వార్థపరులచే కూర్చబడలేదు.

మన మవలంబింపవలసిన ధర్మసూత్రములు

ఈగ్రామఋణ సమస్యను చర్చించి విమోచనోపాయములను నిర్ధారణ చేయుటలో మనము కొన్ని ధర్మసూత్రముల నవలంబించవలయును. అప్పుడే మనయుద్యమము సాఫల్యము కాగలదు. అందు ముఖ్యమగు మూడుసూత్రములను పేర్కొనెదను.

మొదటిది:—ఈఋణసమస్యయు, తన్నివారణమార్గములును కేవల మార్థికసమస్యలనుగా మనము గ్రహించి, మనచర్చలతోను, కార్యక్రమములోను, సాంఘిక, కుల, రాజకీయాది ద్వేషములకుగాని, విభేదములకుగాని యించుకైనను తావియ్యకూడదు.

రెండవది:—ఈ సమస్యను పరిష్కరించుటలో ఋణప్రదాత యెడలను, ఋణస్థునియెడలను గూడ నిష్పక్షపాతబుద్ధితోను న్యాయదృష్టితోను ప్రవర్తింపవలయును.

మూడవది:—దేశము సుభిక్షముగానున్న కాలములోగూడ రైతునకు పరపతియు, పెట్టుబడియు నవసరమగునుక నట్టి పరపతికి, సర్వతోతగిలియుండుటకు న్యాయమైన ఋణమును ఒప్పుకొని సరితిని దీర్చుట రైతుయొక్క విధాయకమనియు శక్తికిమించిన యప్పు చేయకుండ మితవ్యయానియమములపాటించి సౌఖ్యమయినంతవరకు ఋణమును తీర్చుటకు రైతు సంసిద్ధుడుగా నుండవలయుననియు; పరపతి కేవలము ఆస్తిమీదనేగాక నీతివర్తనమీద నెక్కుడుగ నాధారపడి యున్నదనియు, రైతులోకము గ్రహించి తదనుగుణము వర్తనవలన వారిసదుద్దేశము లోకమునకు సర్వదాబాటుచుండ వలయును. ఋణవిమోచనోపాయములలోస్వయం సహాయ సంఘస్థానము నాక్రమించవలయును.

రైతుఋణసమస్య - ప్రభుత్వవిచారణ

చెన్నరాజధానిలో రైతుఋణసమస్య పరిశీలించుటకు మనరాష్ట్ర ప్రభుత్వమువారు ఒక ప్రత్యేకాధికారిని నియమించి విచారణ సలుపుచున్నారు. ఆయధికారి 18 ప్రశ్నలను తయారుచేసి ప్రత్యుత్తరములకొరకై కొన్ని సంస్థలకును, కొందరు వ్యక్తులకును పంపియున్నారు. గ్రామఋణసమస్య యుగ్రతీవ్రరూపమును దాల్చి ప్రజలమనములలో నాందోళన కలుగచేయుచు రైతులోకమును కలవరపరచుచు నున్న గ్రామార్థికవిధానమును తారుమారు చేయుచున్న విషయము సర్వాంగీకృతమైయుండ, రైతుఋణ సమస్యయుగ్రరూపమునుదాల్చినదా లేదా యనువిషయమును గూడ నీయధికారి విచారణాంశములలో పేర్కొనియున్నారు. 18 వ ప్రశ్న యిందుకు సంబంధించినది. ఇది సందేహవిషయమనియా వీరి యభిప్రాయము? తక్కిన ప్రశ్నలలో చాలభాగము ఋణకారణములకు, దాని ఫలితములకును సంబంధించినయున్నవి. ఈ ప్రశ్నల నిదివరకే బ్యాంకింగుకమిటీ మొదలగు విచారణసంకములు తరిచించి లభించిన సమజాయిషీనిబట్టి వానికి జవాబుల నిచ్చియున్నారు. క్రొత్తగా నాప్రశ్నల కియ్యదగిన ప్రత్యుత్తరము లేమియు లేవు.

ఋణకారణములు తెలిసికొనగోరుట తన్నివారణోపాయములనరయుకొరకైనచో ప్రయోజనకారియగును. కానిచో కేవల శాస్త్రచర్చవంటిదగును. పద్యోఫలితము నిచ్చునది గానేరదు. ఈ విచారణాధికారి ఋణహేతువులను సూచించుచు "జనసంఖ్య పెరుగుట, భూములు చిన్నచిన్న ఖండములుగా విభాగమగుట, పశుమరణము, అతివృష్టి, అనావృష్టిదోషములు, భీమాసౌకర్యములు కొరబడియుండుట, విద్యావిహీనతకూడిన సాంఘికసాంప్రదాయములు, గ్రామములలో ఋణదాతలుచేరుట" గ్రామవాసుల ఋణమునకు కారణముగా పేర్కొనిరి. ఈకారణగణనానంతరము "ఋణమొత్తములో నీపైన పేర్కొనబడిన నొక్కొక్క కారణముచే నెంత ఋణముచేయబడినది, విపరించి ఋణమును విభజింపుడు" అని మరియొక ప్రశ్న నడిగిరి. వీరిలో నొక్కొక్క కారణముచే ఋణమొత్తములో నొకభాగము చేయబడిన దను సిద్ధాంతమును నేనిదివరకు వినియుండలేదు. ఈప్రశ్నలకు ఆర్థికపండితులుగాని, గణితపండితులుగాని సమాధానము వ్రాయలేరని నాయభిప్రాయము. మరియు ఋణకారణములలో ముఖ్యమైనవానిని నీయధికారిగారు యుపేక్షచేసినారు. ఇదివరకు జరిగిన యనేక ఆర్థికవిచారణలలో రైతులయొక్క దుర్భరదారిద్ర్యము, గవర్నమెంటువారి రివిన్యూవిధానముచే గలిగిన వ్యవసాయవ్యయభారము, చేతిపనులు మొదలగు వృత్తులు నశించిపోవుటచే, వ్యవసాయపని యాదాయము తగ్గిపోవుట, కర్షకునకు వ్యవసాయవృత్తిచే లభించు అత్యంత స్వల్పాదాయము మొదలగునవి ఋణగ్రస్తికి ముఖ్యమైనకారణము లని తెల్పబడియుండెను. రైతు, ఋణముచేయుట కివి కారణములు కావని యీ విచారణాధికారిగారు తలంచుచో వారితో నేకీభవించువా రుండరని నా నమ్మకము.

ఇంతకు నీతరుణమున నింత విపులముగ మూలసిద్ధాంతముల విచారణ మేల యవసరమయ్యెనో నాకు తోచలేదు. ఇల్లుకాలుచుండ నగ్నిని చల్లార్చుటకు ప్రయత్నించుటకుమందు, అగ్నిదేల కలిగెనో, యను విషయమును సావకాశముగ కూర్చుండి విచారించినట్లున్నది. ఈ యధికారిగారు తయారుచేసిన ప్రశ్నావళి, ఋణవిమోచనోపాయములతో సంబంధించినంతవరకు, కేవలము భావశూన్యముగ నున్నది. ఋణసమాధానమును గూర్చి మాత్రము చిట్టచివర నొకటి రెండుప్రశ్నలు గలవు. ఈ ప్రశ్నావళిని జాగ్రత్తగా చదివినచో నీసమస్యను బుట్టదాఖలుచేసి సద్యోఫలితము నీయగల యట్టి కార్యక్రమమును వలంబింపదలచలేదని తోచుచున్నది.

ఋణసమస్యయొక్క మూడు ప్రకరణములు

గ్రామ ఋణవిమోచన సమస్యను పరిష్కరింప బూనుకొనినవారు ఈ సమస్యయందు మూడు ప్రకరణములుగలవని తెలిసికొనుట యవసరము. (1) రైతునకు సర్వదా కావలసిన పరపతిని, పెట్టుబడిని, సప్లయిచేయుటలో సక్రమమయిన మరతులమీదను సరియైన వడ్డీతోను ఋణము లభించుమార్గముల నేర్పరచుట మొదటిది. ఇట్టి ఋణ మనవసరముకాదు. వ్యవసాయమునకు నితరవృత్తులకు వలయు పెట్టుబడికంటిది. ఇది రైతుకు లాభకారి. యపకారి గాదు. ఈవిధముగా నేటేట రమారమీ 70 లేక 80 కోట్ల రూపాయలు అప్పుతీసుకొనబడి తీర్చబడుచున్నది. ఇట్టి పరపతి అధికవడ్డీకి, విషమ మరతులతో లభించినచో నందులో కొంతభాగము తీర్చుట యసాధ్యమగును. అది ప్రాత ఋణముక్రిందచేరి పాపము పెరిగినట్లు పెరుగుచుండును. కాబట్టి రైతుఋణముందు పెరుగకుండ నరికట్టవలెననిన, యేటేట రైతునకు స్వవృత్తికిని, పంటలు వమ్మవరకు జీవనోపాధికిని వలయు పెట్టుబడి సరియైనవడ్డీకి, సులభముగదీర్చుటకు వీలగు మరతులమీదను, లభించుమార్గముల నేర్పరచుట త్యవసరము. (2) రైతు ఋణసమస్యను దేశమునకు క్రొత్తదికాదు. ఇది ప్రాతదే, అది భీభత్స్వరూపమును దాల్చువరకు దాని నుపేక్షచేసిన ఫలితమును మనమిప్పు డనుభవించుచున్నాము. తక్కినపదార్థములకువలెనే ధనమునకును వెలకలదు. ఋణదాత తన మూలధనమున కదనముగా కొంతలాభము నప్పిచ్చినందుకు పొందవలను. అదియు వడ్డీ అయినను యిట్లు లాభము సంపాదించుటలో బాకీదారుని యార్థికజీవనములను నుండి పీల్చి పిప్పి చేయుట దేశారిష్టమునకు హేతువగును. ఇట్టి యనర్థము సరికట్టుటకు వలయు మార్గములను నిర్ణయించుట రాజ్యాంగముయొక్కయును, ప్రజాళియొక్కయు విధి. ఇది రెండవప్రకరణము. (3) ఇప్పుడు గలిగిన దుర్భరార్థిక పరిస్థితులచే ఋణసమస్యలో మరియొక తాత్కాలిక ప్రకరణ మేర్పడినది. భూములకున్న పంటదిగుబడులకును ధరలు విపరీతముగ తగ్గుటచే రైతుయొక్క యాదాయము బొత్తుగా సన్నగిలుటచేతను మారకవిధానములో కలిగిన మార్పులచేతను, కొలదిసంవత్సరములక్రింపట చేసిన ఋణము రెండింతలు, మూడింతలుగా దానంతటనే పెరిగినది. ఈ యార్థికవిప్లవమునకు రైతెంతమాత్రము బాధ్యుడుకాడు. అతనిలోప మేమియు లేదు. అందుచే నిట్లు దాను బాధ్యుడుకాని కారణాంతరముచే పెరిగిపోయిన యప్పును పూర్తిగా చెల్లింపమని రైతును నిర్బంధించుట, యేధర్మము వనుపరించి విముక్తించినను నీతికాదు. అయితేంద్ర క్రిందట నొకయకర మమ్మిన తీరుఋణము నేడు నాలుగెకరము లమ్మినను తీరదు. ఈ విపరీతపరిస్థితులలో కొన్ని యసాధారణ ఋణవిమోచనోపాయముల నంగీకరింపతీరను.

మనము ఋణవిమోచనవిధానము నిర్ధారణ చేయునపు డీమూడు ప్రకరణములను శేరుశేరుగా మనమున నిడుకొని మనప్రణాళికను స్థిరపరచవలయును.

ఋణవిమోచనోపాయములు

రైతులఋణము పెరుగుచుండుటకుగల బలవత్తరకారణములను కాసనములచేగాని, తదితర రాజ్యాంగ క్రియాకలాపముచేగాని తొలగించుటదుస్సాధ్యము. జనసామాన్యముయొక్క దుర్భర దారిద్ర్యము, అతివృష్టిగానావృష్టిగాని శీతోష్ణస్థితి విపర్యయములు చిన్నక్షేత్రములలో సాగింపబడుచున్న లాభరహితమగు జీవ్యవృత్తియొక్క నీరసస్వభావము, వ్యవసాయమున కనుబంధములుగా నుండినగ్రామవృత్తులు నశించుటచే కర్షకుని రాబడి తగ్గిపోవుట, ధరల హెచ్చుతగ్గులవలన గలుగు ఆర్థికపరిణామములు, శుభాశుభములకై యనవసరవ్యయములు చేయుచు శక్తికిమించిన యప్పును చేయు సాంఘికాచారములు మున్నగునవి, ఋణమునకు హేతువులయినమాట సత్యమే. కాని వానిని తొలగించుటకై పాలకులును ప్రజలును నవలంబింపవలసిన రాజ్యాంగవిధానమును, ఆర్థికోపాయవ్యవస్థలును, ఋణవిమోచనోపాయముల క్రింద పరిగణింపబడవు. నూతన జలాధారములను నిర్మించుట, భూమిపన్నులభారమును తగ్గించుట, గ్రామవృత్తుల పునరుద్ధరించుట, వ్యవసాయవృత్తియొక్క లాభము పెంపొందునట్లు కృషిమార్గములను సంస్కరించుట, పంటదినుసులను మార్కెట్టు (సంత)లకు గొనిపోవుటకు రహదారి సౌకర్యములు, లాభకరముగ పమ్ముటకు, విక్రయ సరుపాయములను కలుగచేయుట, క్రెడిట్ బ్యాంకింగువిధానములను దేశలాభమున కనుకూలించునట్లు నడుపుట; మితవ్యయాది సద్భ్యాసములను నలవడ చేయుటను విద్యావ్యాప్తి, సంఘసంస్కరణము మొదలగు కార్యవిధానము ప్రోత్సహించుట, కర్షకుని యార్థిక స్థితిని బలపరచి యతని రాబడిని హెచ్చించుటకు నవసరము. జాతి ఫలితముగ రైతుయొక్క బీదతనము కొంతవరకు తగ్గును. అందుచే నతని యప్పులో కొంత భాగమును దీర్చుటకును, ముందు విశేష మప్పుచేయకుండుటకును నతనికి శక్తియు నలవడును. అంతమాత్రముచే నీ క్రియాకలాపమును ఋణవిమోచనవిధానమున చేర్చుటకు వీలు లేదు. ఇవన్నియు రాజ్యాంగ వ్యవస్థయందు సిద్ధాంతచరణములో నుండవలసిన విషయములు. వీనిని చర్చించుట యీ మహాసభయొక్క ప్రస్తుతకార్యము కాదు. ఈ జట్టి మనము కేవల ఋణవిమోచనోపాయములను మాత్రమే యీ సభయందు చర్చించి తదనుగుణము లగు తీర్మానములను గానించుట కార్యసిద్ధి కనుకూలించును. ఈ ఋణ విమోచనోపాయములను నేను మైన సూచించిన ఋణసమస్యయొక్క మూడు ప్రకరణములను బట్టి విభజించి చర్చించెదను.

పరపతివ్యవస్థలయందు జరుగవలసిన సంస్కరణము

(ఏ) సహకారపరపతి:— రైతునకు పరపతి నొసంగుటకు సహకారసంస్థకు మించిన సంస్థ మరియొకటి లేదని నాయభిప్రాయము. గ్రామసంఘములనుండియు, ఘనమితనభా బ్యాంకులనుండియు, స్వల్ప, మధ్యమ, దీర్ఘకాల ఋణములను రైతులు సలీసు వడ్డీకును న్యాయమైన మరతులతో పొందవచ్చును. ఈ సంస్థలలో నవేకలోపములున్నమాట వాస్తవమే. వానిని సవరించి రైతు పురోభివృద్ధిని కాంక్షించువారందరు, ఈ సంస్థను దెబ్బకవయభిమానమును, పట్టుదలను చూపినచో నిది రైతులపాలికి కామధేనువగునని చెప్పగలను. కొట్లకొలది ధనము సహకారబ్యాంకులలో నిష్ప్రయోజకముగ నిల్వయుండియు, రైతు పరపతిపుట్టక అల్లాడుచున్నాడు. ఈ సహకారసంస్థను తమ లాభమునకై యుపయోగించుకొనలేకపోవుటలో రైతులలోపము కొంతకలదని చెప్పకతీరదు. ఈ సంస్థ రైతుదే. కాన దానిని నిర్వహించు భారము మీదనే రైతుదె.

క్రొత్తగా స్థాపింపబడిన రిజర్వుబ్యాంకులో వ్యవసాయ పరపతిశాఖ నొకదానిని నిర్మింపనున్నారు. దానిని రైతుల కనుకూలించువిధమున నేర్పరచి నచ్చుపురని నమ్ముచున్నాను.

(బి.) పావుకార్ల లెక్కలను, వృత్తిని చట్టపుకట్టుబాట్లలోనికి దెచ్చుట:—రైతులకు వలయు పరపతియు, పెట్టుబడియు, చాలభాగ మింకను పావుకార్లవల్లనే లభించుటచే, నీ పావుకార్లు వ్రాయులెక్కలను, వారవలంభించు వ్యాపారమార్గములను, చట్టబద్ధములు చేయుట యవసరము. బ్యాంకింగు ఎంక్వయిరీ కమిటీవారు ఈ యంశమును తీవ్రముగనిమ్మించి కొన్నిసూచనలను చేసియున్నారు. పంజాబులోను, సంయుక్తరాష్ట్రములందును ఈకమిటీవారి సిఫార్సుల ననుసరించి కొన్నిశాసనములు చేయబడినవి. మద్రాసు ప్రభుత్వముకూడ వారిసలహాను యీ రెండు సిఫార్సులను

కనుకూలించు చట్టములు చేయుట యావశ్యకము. ఇట్టి చట్టములు మోసపుకార్లకు కూడ నమకూలమై, వారి వృత్తికి గౌరవ మేర్పడి వారిని బ్యాంకర్లుగా మార్చును. ప్రజలకు వారియందు విశ్వాస మెక్కువగును. సక్రమ వడ్డీవ్యాపారమునే వారికి పొరుబాకీలు తగ్గి లాభములుకూడ హెచ్చును. వారికిని నష్టజెప్పు టవసరము.

ఋణస్థులను ఋణదాతలహింసనుండి తొలగించువిధానము

ఇది మ్లక్షిప్తరఘట్టను. సేనీవిమయమున చేయుచున్న లక్ష్యంతవిశాదగ్రస్తములనియు వానిని పర్వజనాంగీకృతములగ చేయుట దుష్కరమనియు నాకు తెలియును. అయినను రైతులు తగిన ఆందోళన పలిపి యీ మార్గముల యొక్క యౌన్యత్వ, న్యాయము, ప్రభుత్వమువారియొక్క యు, ఋణదాతల యొక్కయు మనముల నాటుటట్లు, చెల్లడించుచో కొలదికాలములో నవి యంగీకరింపబడునను నమ్మకముతో నానిని వివరించుచున్నాను.

(1) డాండుపట్ సూత్రము:— ఋణదాతలు వారిచ్చు అప్పునకు, జేర్చుబడ్డీయొక్క గరిష్ఠ మొత్తమునకు మేర యుండవలయును. పూర్వపు హైందవ ధర్మశాస్త్రకర్తలు వడ్డీయొక్క మొత్తమంతయు, అసలునకు మించగూడదనియు, ధనద్విగుణముకంటె ఋణదాతబాకీదారునివలనవసూలు చేయకూడదనియు నొక నియమమును నిరూపించిరి. దీనికే డాండుపట్ సూత్రమని పేరు. దీని నేల యభినవ శాసనకర్త లంగీకరింపరాదో తెలియదు. ఇది న్యాయమయిన సూత్రము. వడ్డీయొక్క మొత్తము పేరుగకుండుటకు వర్తమాన కాలమువ నాగరికదేశములలో లేవిధమైన చట్టములు సవరింపబడియున్నవి. ప్రామిసరీ నోటునుబట్టి గాని పత్రమునుబట్టిగాని లెక్కనుబట్టిగాని రావలసిన బాకీకి దావా, వ్యాజ్యకారణ, తేదీ మొదల, ఒకసంవత్సరములో దేవలెను చట్టము కొన్ని దేశములలో నవములలోనున్నది. ఇట్టి చట్టము యొక్క తత్వముకూడ డాండుపట్ తత్వమువంటిదే. వడ్డీని పెరుగనీయ కుండుట.

(బి) వడ్డీరేట్లకు హద్దులేర్పరచుట

వివిధఋణము మీద వసూలు చేయదగు వడ్డీరేట్లకు ఒక హద్దునేర్పరచుట వసరము; తనఖా బాకీలమీద తక్కువగను, చేబదుళ్ల మీద నెక్కువగను వుండుట సహజము. ప్రామిసరీనోట్లు, పత్రములు మొదలగు వానిమీద మధ్యస్థముగ నుండును. ఆయా ఋణస్వభావమును బట్టి యొకని యమితరేటుకంటె వడ్డీ చెల్లించు చట్టము న్యాయసమ్మతముగ నుండును. ఈ పరిమితి అనగా వడ్డీరేటు హద్దును గురించి భిన్న భిన్నమగు సూచనలు చేయుట కవకాశములకలదు. పావుకార్లు తీసికొను వడ్డీ, యాయాప్రాంతీయ సహకార పరిషత్సంఘములు తీసికొను వడ్డీకంటె నధికముగ నుండకూడదని నేను సూచించుచున్నాను. ఇంతకంటెను మంచిసూచన లుండవచ్చును. వాని నీమహాసభవారు నిర్ధారణ చేయవచ్చును. ఏదెట్లున్నను వడ్డీరేట్ల పరిమితి నిట్లు చట్టములమున స్థిరపరుచుట యసాధ్యమను వాదనను నే నంగీకరింపను.

(సి) స్వల్పవేతనములను ఋణదాతలు జప్తు చేయకుండుట

మాసమునకు రు 100: ల కంటె తక్కువ సంపాదించు పాటకపు జనుల వేతనములను ఋణదాతలు డిక్రీల క్రింద జప్తుచేయ కూడదని లేబరు కమీషనువారు సిఫార్సుచేసి యున్నారు. పారిశ్రామిక ఋణస్థులకే గాక యితరులకు కూడ నట్టి పరుపాయ ముండవలెను. వృత్తినిబట్టిగాని, మరియొక సిద్ధాంతమును బట్టిగాని జప్తుచేయరాని వేతన మొత్తమును నిర్ణయించవచ్చును. దీని తత్వ మేమన ఋణస్థుని కుటుంబ భరణమునకు కావలసిన కనీసపుటాదాయము జప్తునుండి మినహాయించుట. సివిల్ ప్రాసీజరు కోడ్లులో రు 40/,లకు లోబడిన వేతనములకె యిట్టిమినహాయింపుగలదు. ఇదిచాలదు. మరియు నీ మినహాయింపు ప్రభుత్వపుటద్యోగులకును, రైల్వే కంపెనీ నౌకర్లకును, స్థానిక సంస్థల యద్యోగులకును, మాత్రమే వర్తించును. దీనిని వ్యాపారాయిక వృత్తిలో వేతనములకు పనిచేయువారికి కూడ వర్తింపచేయవలెను.

(డి) బాకీలకు అరెస్టుచేసి చెఱసాల కంపు చట్టమును మార్చుట

ఋణము తీర్చగల సామర్థ్యము కలిగియుండియు, దుర్బుద్ధితో బాధ్యత తప్పించుకొనజూచు నరయోగ్యులనుగాక యితర ఋణస్థులను బాకీకి అరెస్టుచేసి చెరసాల కంపు విధానమును రద్దు పరచవలయును. సిద్ధనతి, పేదరికము, నేరములు కావు. ఋణములు తీర్చుటకు శక్తిలేకున్నను ఋణదాత యెడల న్యాయబుద్ధితో పంచరించు కష్టకునిబాకీ చెల్లించ నందుకు జైలునకు పంపుట నాగరిక శాసన విధానమునకు కళంకమనుట నిస్సందేహము. మరియు దీనకుటుంబములో జీవనోపాధికి వలయు స్వల్పభృతినైనను సంపాదించు వ్యక్తిని బాకీకి గాను జైలునకు పంపినచో కుటుంబములో నీతనిమీద నాధారపడియున్నవారందరును కడకండ్ల పాలగుదురు. ఇది యన్యాయము.

(ఇ) రూరలు ఇన్సాల్వెన్సీ చట్టము

తనయాస్తినంతయు నష్టకింద ఋణదాతల పరముచేసి ప్రతి ఋణ పిశాచము నుండి విముక్తుడై జీవనమునకై వృత్తి కల్పించుకొన వలెనను కర్షకునకు ప్రస్తుతము విమోచనసాధనము లేదు. విశేష వ్యయ ప్రయాసలతోను కాలహరణముతోను కూడుకొనిన యిన్సాల్వెన్సీ చట్టవిధానము కర్షకున కెంతమాత్రమును ప్రయోజనకారి కాదు. అదివారికి నిష్ప్రయోజన మనియే చెప్పవచును. అందుచే వ్యవసాయ రాయలు కమీషన్ వారు సూచించిన ప్రకారము వెంటనే రూరలు యిన్సాల్వెన్సీ చట్టము నొకదానిని నిర్మించుటట్యావశ్యకము.

(యఫ్) ఋణములకు సంబంధించిన యొడంబడికల కాఠిన్యము తగ్గించు నధికారము

అధిక వడ్డీ కంట్రాక్టులను, పరిరక్షించి వడ్డీని తగ్గించుటకును నిమమమరతులను తొలగించి న్యాయమైన పరిహారములను నిచ్చుటకును, ప్రస్తుతము సివిలుకోర్టులకు గల యధికారములు సంకుచితములుగనున్నవి. యుఆరియస్ లోన్స్ ఆక్టును, కాంట్రాక్టుఆక్టును విపులముగా పరిరక్షించి ఋణస్థునికిని ఋణదాతకును మధ్యన్యాయమును తీర్చుటలో ఋణస్థునికి గలకష్టములను తొలగించుటకు సివిలుకోర్టులకు విశాలమగు అధికారము కలుగచేయుట యావశ్యకము.

వ్యవసాయపుభూముల పరివర్తన నిషేధచట్టము

కొన్నిరాష్ట్రములలో ముఖ్యముగా పంజాబులోను, సంయుక్తరాష్ట్ర భాగములలోను, డక్కనులోను భూములు వ్యవసాయదారుల చేతులనుండి ఋణదాతల చేతులలోనికి బాకీలక్రింద పోకుండ నిరోధించుటకు కొన్నిచట్టములు కావింపబడినవి. అట్టిచట్టము లిరాష్ట్రములకుకూడ నమకూలించునవియు, నవసరముల

ఋణమాఫీతప్ప 25 సం॥ ల తనఖాపత్రములుగ మార్చివేయబడెను. వడ్డీరేటుకూడ తగ్గింపబడెను.

2. రైతుల ఋణములకై పైవిధముగ సంపూర్ణ జాగ్రత్త సహాయపడునిమిత్తము వెంటనే రైతునకు పరపతిదారుడైన హెచ్చింపబూనవలెను. 100 కి 3 రూపాయలకంటె నధిక మగు వడ్డీ చెల్లనేరదని శాసన మొనరించుచో అట్టిశాసనమును బ్యాంకులకు గూడ వర్తింపజేయుచో విరివిగ పరపతి లభించునలదు. భూమిపై వచ్చుఆదాయముకంటె వడ్డీరేటు హెచ్చుగ తీసివేయు రుణదాతలు భూములను కట్టుబొగటుపు వెనుకాడరు. భూముల రాబడికిన్ని వడ్డీకిన్ని సమానస్థాన మొసంగినయెడల భూమిపరపతి హెచ్చుటయేగాక పరిశ్రమాభివృద్ధి సులువుగ పెట్టుబడి లభించును. వడ్డీరేటును తగ్గించుటలో పాటు భారతదేశమునుండి విదేశములకు పెట్టుబడి పెట్టగూడదని కూడ శాసనము చేయవలెను.

3. ఇవటిని ప్రభుత్వమువారుచేయుట కిష్టపడకున్నచో మధ్యవర్తులపరముగ ఋణదాతయు ఋణగ్రస్తుడును రమ అప్పును పరిష్కరించుకొని తీరవలెనను శాసన మొనరింపవలెను. ప్రతి జిల్లాకును యొక మధ్యవర్తి సంఘమును ప్రభుత్వమువారే నియమింపవలెను. మధ్యవర్తుల పరిష్కారముపై నెట్టివత్యిలేనను ఉండకూడదు. ఋణపడిన రైతులకు గల యిండ్లను పశువులను జీవితావసరమునకు బలయు ధాన్యములు మొదలగునవియును యరలం పల్లంగాని, యు 10 లు మెరకగాని రైతునకు గల భూమియు జప్తుచేయగూడదని యును ఋణములకొరకు రైతునుఅరెస్టుచేసి జైలునకంపగూడదనియును శాసనమును మార్చవలెను. ఇంతమాత్రమైన చేయకపోయినచో రైతులు దలెత్తుకొనవారు.

4. ఇందుకు తోడుగ తిరిగి రైతునకు హెచ్చుఋణము కాకుండ నుండుటకును, ఆర్థికాభివృద్ధి యగుటకును, వలయు యితర కార్యక్రమములను కూడ నారంభింపవలెను. ఇందు ముఖ్యముగ గమనింపవలసిన విషయము పన్నులభారము అధికపు పన్నుల భారమునుండి రైతు సంరక్షింపబడినగాని ఆతని కెన్నడును ముక్తిలేదు.

సమస్త వృత్తులలో నికరాదాయములో పగభాగము పన్నుక్రింద వసూలుచేయబడునది ఒక వ్యవసాయవృత్తిపై మరేదియు గానరాదు. వర్తకముమొదలగువానిపై ఇక్కటంటాక్సు మొదలగు పన్నులవిషయములలో రు. 1000- తక్కువ. అనగా రు 939-15-11 లు ఆదాయము వచ్చినప్పటికి, పన్ను విధింపకూడని ఆదాయము (Non-Taxibleincome) గ పరిగణింపబడి, ప్రభుత్వముపకు ప్రజలకు హృదయముమంటి వ్యవసాయవృత్తిమీద అరయకరము పాలము గల పట్టాదారునికి రు 10- లు నికరాదాయము వచ్చునని రు. 5- లు పన్నువిధించుట యేటి న్యాయమో తెలియకున్నది.

వ్యవసాయఖర్చులు యు 1 కి రు 85- లు అగునని ప్రభుత్వము రు 50- లు లగాయతు రు 60- వరకు గవర్నమెంటు ఫారములలోకూడ ఖర్చు అగునని యీ, సెటిల్‌మెంట్ ఆఫీసర్‌వారే అంగీకరించియున్నారు. (Vide Settlement Schem report page 69.) రైతుచేయు సేద్యపద్ధతికి యు 1 కి ఎంత ఖర్చుఅగునని 24-11-31 వ తేదీని నేనడిగిన మీద ట Ref No. 268/31 D. 30-11-31 వ తేదీని రు 52- లు అగునని సామర్లకోట, అగ్రికల్చరల్ ఫారమ్ మేనేజరు గారు తప్పులుగా తెలియపరచినారు. సెటిల్‌మెంటు ఆఫీసర్ యు 1 కి 35 రూపాయలు అగునని వేసినలెక్క సరియైనదియు, న్యాయమునదియు గాదు. అది సరియునదనియే యని యెంచి నప్పటికి యప్పటి భరలనుబట్టి అందుమీద ఫలించు పంట ఖర్చులకైనను సరిపోదు.

నానాటికి భూసారము తగ్గుచుండుటచే పంటలు క్షీణించుచున్నవి. "మదరాస్ రాష్ట్రములో వరి, యు 1 కి 1930-31 లో 1031 పౌనులును, 1931-32 లో 1015 పౌనులున్నూ; చెఱకు యు 1 కి 1930 31 లో 6220 పౌనులను, 1931-32 లో 6107 పౌనులును, దూది యొకరము 1 కి 1930-31 లో 74 పౌనులున్నూ 1931-32 లో 79 పౌనులున్నూ పగటున పండునని చెప్పబడినది." (Indian Financeyear Book) దీనినిబట్టిచూడ ప్రధానమగు వరిపంట యు 1 కి 6 బస్తాల 36 పౌనులు. మన రాజధానిలో పగటు పండు యని నిర్ణయింపబడినది. ఈ సంవత్సరము క్రిస్తీచెల్లించు బయములో ఒక 8½-8¾ ధరలు లెక్కలోనికి తీసికొనినను దాదాపు రూ 24 లు యు 1 కి ఆదాయము వచ్చునట్లు తేలుచున్నది. దరిమిలాధరలు పెరిగినను, అని మీడియేటర్సు (వర్తకులు) నిలువజోసి అమ్మకొనుధరలుగాని, రైతు లమ్మకొను ధరలెంతమాత్రమును గానేరవు. అందుచేదరిమిలాధరలు లెక్కలోనికి తీసికొనుటకు వీలు లేదు. అందుచేత ఈ ఆదాయము వ్యవసాయ ఖర్చులకైనను సరిపోకపోవుటచే అత్యంత జీవితావసరములకును, పన్నులు మొదలగువానికిని, గత్యంతరము లేనందున వ్యవసాయవృత్తి అంటిపెట్టుకొని యుండవలసివచ్చి మూలధనమునుండి అనగా స్థిరాస్తినుండి అప్పులు చేయవలసివచ్చుచున్నది. అందును గురించి దాదాబాయిగారుగూడ సాలుసరి ఆదాయముతో బాటు మూలధనమునుండి ప్రతి సంవత్సరము అప్పు తీసికొనుచు భారతీయులు పొట్టకూడికొనుచుండుట వల్లనే బతికియుండిరేగాని లాలుసరి ఆదాయముపై నాధారపడి జీవింప యుండలేదని చెప్పిరి. ఋణముల తీరుమానము జేయు విధము గానవనునని నేటి కీదుర్భరమైన దుస్థితిసంప్రాప్తమగుటకు ప్రధాన కారణము. నిజానికి పంటలో సగము శిస్తుక్రింద ప్రభుత్వమున కీయవలయునని నిర్ణయమే రైతులకెంత అరిష్టదాయకమగునన్నది. ప్రస్తుతపంట తక్కువ అంచనాడుని బట్టి పినుకటి అంచనాలే లెక్కలోనికి తీసికొనుటయు తరములు నిర్ణయించుటలో గల లోపములును, నికరాదాయము నిర్ణయించుటలో గల లోటులును కలసికూడ రైతులకష్టము లినుమడింపజేయుచున్నవి. పరిశీలిస్తుండ నూటికి రూ 18-12-0 కంటె ఎక్కువగ పన్నులను హెచ్చింపమని ప్రభుత్వము నిర్ణయించినను, పున్న పన్నులనే చెల్లింపజాలని స్థితిలో రైతులు హెచ్చుపన్ను లెట్లు చెల్లింపగలరు? 1924-1925 సంవత్సరమున నియమింపబడిన పన్నులనిచారణ సంఘమువారు భూమిశిస్తును సగమువరకు తగ్గించవలెననిరి. నికరాదాయములో నాల్గవవంతు మాత్రమే వసూలు చేయదగుననిరి. గోదావరి, కృష్ణాజిల్లాల ఆర్థిక విచారణసంఘమువారుకూడ నిట్లే సూచించిరి. కాని వారిసూచనలు నిరాకరింపబడెను. మదరాసు పన్నులవిషయమై డా॥ స్లాటర్ వారు హిందూదేశమునందన్ని రాష్ట్రములకంటె,మదరాసులో పన్ను నాలుగురెట్లధికముగ నున్నదని వ్రాసిరి. రైతులకుగల ఋణములలో చాలభాగము నిలుకడలేక ప్రతి సెటిల్‌మెంటుకు హెచ్చింపుచున్న ప్రభుత్వ పన్నుల విధానమే ప్రధానకారణమనుట నిస్సంశయము, నిర్వివాదమును నైయున్నది. ఇందుకు తార్కాణముగ, బాగ్యత గల బ్రిటిషుప్రముఖు లొసంగిన యభిప్రాయములు కొన్ని యిచట ఉదహరించదమైనది.

డబ్ల్యూ.ఎస్.బ్లంటుగారి రిట్లుచెప్పిరి.—"రైతులకు ఋణ మంతయు, హెచ్చుపన్నుల నిచ్చుకొనవలసి వచ్చుటచేతనే, ప్రారంభ మైనదని నిశ్చయముగ చెప్పగలను."

"దౌర్జన్యములవలన ప్రాణాపాయము లేకుండ రైతులను మనము కాపాడితిమి. కాని ఆకలిబాధచే చచ్చిపోవలసిన అపాయస్థితిని హెచ్చించితిమి" India under ripon pages245-247.

రామ్సేమేక్డానాల్డుగారిట్లు చెప్పిరి:— "అనంతమగు పన్నులభారము, ఆపన్నుల నిచ్చుటలో గల నిర్బంధ విధానమును, ప్రజలను దరిద్రులనుగా జేయుటకు బాల్పడెనంట నిర్వివాదము. (vide J. R. Macdonald's "Governament of India" page 141.)

ఆర్. సి. దత్తుగారిట్లు చెప్పిరి:— "అధికపు పన్ను భారమే రైతు అప్పునకు మూలకారణము. ఆ పన్నులు వసూలు చేయుచుండుటయు, రైతుల అప్పునకు ముఖ్యకారణము."

1901 సం॥ కరవుల కమిషన్‌వారు గూడ నిట్లే నిర్ణయించిరి. కనుక మన ప్రభుత్వమువారు వ్యవసాయదారుల ఆర్థికాభివృద్ధికి అవర్తమను నీపన్నుల భారమును తగినంత తగ్గింపవలెనయెడల రైతులు రూపుమాసిపోవుటయే గాక, దేశములో గొప్ప అలజడి (Grave alarm) కలుగునేమోనని యూహింప నవకాశ మేర్పడుచున్నది.

హెచ్చువడ్డీ

5. తక్కువవడ్డీలకు, ఎక్కువ వాయిదాల మీద సొమ్ము దొరకు సదుపాయములు లేకపోవుటచే కాంపౌండు వడ్డీలకు ప్రయివేటు పెట్టుబడిదార్ల వద్ద హెచ్చు వడ్డీలతో అప్పులు చేయుట వలన ఋణములు పర్వతాకారములను దాల్చుట కొకకారణముగనున్నది. మదరాసు రాష్ట్రములో నూటికి రూ. 24 రూ॥ ల వరకు వడ్డీలు గలవు. (Vide. Banking Enquiry Committee, 101) కృష్ణా, గోదావరిజిల్లాల సెటిల్‌మెంటు ఆఫీసర్‌వారి సీక్రటుపోర్టులో 100 కి రూ. 50 మొదలు రూ. 150 వరకు వడ్డీకి జట్టీల మీదను, నాములమీదను తెచ్చుచున్నారనియు, 100 కి రూ. 33 మారువడ్డీలకు వడ్డీ లిచ్చుచున్నారని రూ॥ శెటిలుమెంటు ఆఫీసరువారే వ్రాసియున్నారు. యెక్కువ నాయిదాలమీద తక్కువ వడ్డీలతో వ్యవసాయకులకు కావలసిన సొమ్మంతయు దొరకునట్లు పెక్కువిధముల ప్రభుత్వ మేర్పాటుచేయవలసిన విధియై యున్నది.

దిగుమతుల నిషేధము

6. పన్నులను తగ్గించుటతోపాటు విదేశముల నుండి దిగుమతి యగు ఆహారపదార్థముల నైనను దేశమునకు దిగుమతికాకుండ వెంటనే నిషేధింపవలెను. ముఖ్యముగ మన రాష్ట్రము కు సయాం, ఇండోచైనాలనుండి దిగుమతి యగుచున్న బియ్యమును, నూకలను మన రాష్ట్రమునకు దిగుమతి కాకుండ నిషేధించు టత్యవసరము. 1934 వ సంవత్సరములో షుమారు 2 లక్షల టన్నుల బియ్యము మన దేశమునకు దిగుమతి యయ్యెను. మన దేశమందు గల వరిపంటనే మనము విడుదల చేసికొనవలసున్నపుడు విదేశములనుండి గూడ దిగుమతి కాసిచ్చుట మన దురదృష్టము. ప్రజల మొరలకును శాసనసభ్యుల వాదనలకును ప్రతిఫలము. ఇటీవలగమణుగు 1 కి రూ 0-12-0 చొ॥ మాత్రము సరాసరి నూకలమీద డ్యూటీ విధించ ఇండియా ప్రభుత్వము సిద్ధపడినట్లు తెలియుచున్నది. ఇందువలన లాభమే మాత్రమును గలుగదు. ఈ స్వల్ప డ్యూటీ వలన వారి దిగుమతులు తగ్గవని గాని,మన బియ్యమునకు ధరలు హెచ్చునని గాని యెంతమాత్రము ఆశించ వీలులేదు. కనుక ఆ దేశములనుండి యిచటకు దిగుమతి కాకుండ సరకులు పూర్తిగ నిషేధించుటయొ, అట్లుచేయ వీలులేని యెడల నూకల మీదనే గాక ధాన్యముమీదను, బియ్యముమీదను గూడ మణుగు 1 కి అధమము రెండు రూపాయలైనను దిగుమతి సుంకమును విధించుటయో తప్పక జరుగవలెను. ఇందువిషయమై పరిపంటను, బియ్యపు, పప్పు వర్తకమును పరిశీలించుటకు ప్రభుత్వమువారిచే 17-2-34 తేదీని నియమింపబడిన ఎ. ఆర్. శ్రీనివాసన్ గారు కూడ ప్రభుత్వమువారికి వ్రాసిన తమరిపోర్టులో, సయాం ఇండోచైనా సరకులను పూర్తిగ నిషేధించుటగాని, లేనియెడల యెక్కువ దిగుమతి సుంకమును విధించుట గాని, ధరలను నిర్ణయించుటగాని చేయవలసి యున్నదని వ్రాసిరి. ఆ సలహాను తక్షణమే ఆచరణలో పెట్టుట ప్రభుత్వ ధర్మమై యున్నది.

ధరలు కంట్రోలుచేయుట

7. ఆహారపదార్థముల ధరలు పెరిగి యితర దేశములకు యెక్కువ యెగుమతి యగుచుండగ దేశములో కరవు వచ్చునను భయముచే 1921 సం॥ రం ఆప్రాంతమున ఇండియానుంచి సరకులయెగుమతి కాకుండ నిషేధించుటయే గాక, ధరలుకూడ కంట్రోలు చేయబడినవి. ఇవు డితర దేశముల నుండి హెచ్చుగ సరకులు దిగుమతి యగుటచే ఇచట సరకులకు ధర లమితముగ పడిపోయినవి. అట్లు పడిపోకుండ యింత వెలకు తక్కువ అమ్మగూడదని ప్రభుత్వమువారు ధరలను కంట్రోలు చేయుట అత్యంతావశ్యకమును న్యాయమునునై యున్నది.

రైల్వే రేట్లు

8. విదేశపు దిగుమతులను నిషేధించుటతోపాటు, మనదేశమందు అంతరవ్యాపారము విరివిగ జరుగుటకు వీలుగ రైలురేట్లను వెంటనే తగ్గించవలసియున్నది. "జయపురమునుండి మదరాసుకుపచ్చు పొలరాతికి కావలసినస్టోరైలుచార్జీలు,ఇటలీనుండి ఇండియాకుపచ్చు పొలరాతికి కావలసిన చార్జీకంటె చాలహెచ్చు. తిరువూరునుండి లాంకాషైరుకు పంపబడే ప్రత్తికి రైలుసరకును, ఓడలకును అగు చార్జీల మొత్తము కంటె తిరువూరునుండి ఫిల్లీకి పంపుటకగు చార్జి అధికముగ నుండెను." (డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి 1930 ఆంధ్రపత్రిక ఉగాది సంచికలోని వ్యాసమునుండి) రైల్వేరేట్లు 100 కి 50 మొదలు 80 వరకు పెరిగినవి. ఇప్పటి రవాణా ఖర్చులకును, ధరకును పోల్చినయెడల ధరలో 100 కి 64 వరకు పరిస్థితులలో రైలురేట్లను తగ్గించుట ముఖ్యావసరము. ఆస్ట్రేలియా ఇటలీదేశములలో రైతుల సహాయార్థము నష్టముమీద పనిచేయుచున్నను, రైలురేట్లు విరివిగ తగ్గింపబడినవి. వ్యవసాయవిచారణ సంఘమువారు కూడ, పంటల యెగుమతిదినుసులపై రైలురేట్లను తగ్గించవలెనని సూచించిరి.

కొద్దిభూమి యితరులకు సంక్రమింపజేయబడకుండుట

9. మదరాసు రాజధానియందు 1925, 1926 సంవత్సరములలో గల పట్టాలసంఖ్యయును, శిస్తులను దెలుపు పట్టిక Royal Commission on Agriculture in india వారు వాల్యూము 3 లో చూపినది యిందు పొందుపరచ బడినది.

స్టేట్‌మెంటు లేపు ప్రచురింపబడును.

మరియు కృష్ణా కూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో భూమి యెటుల విభండములయినది Economic Inquiry Committe Report appendix VII, volume 3 లో వ్రాయబడిన యీ పైపట్టికవలన తెలియగలదు.

పై రెండుపట్టికలవలన ఒకరూపాయి అంతకు లోపు పన్నుచెల్లించు పట్టాలను ఒక యెకరము అంతకు తక్కువ గల పట్టాలను ఎంతబాహుళ్యముగ నున్నదియు తెలియగలదు. ప్రస్తుతార్థిక దుస్థితివలన పదరు చిన్నపట్టాదారుల భూమిఋణములక్రింద సాహుకార్లకు సంక్రమించుచున్నది. అందుచే స్వయముగ కృషిచేయు చట్టబద్ధులైన వ్యవసాయదారులు తుడిచిపెట్టుకొని పోబడుచున్నారు. ఇదివరలో నూటికి 80 మందికి లాంచెముగనో, గొప్పగనో స్థిరాస్తి యుండుటవలననే దేశములో అలజడికలుగుట కవకాశము లేకపోయెను. చిన్నపట్టాదారు లనగా యరలపల్లపు భూమిగాని యు 10 ల మెరకభూమిగాని గల రైతులభూములు ఇతరులకు యేవిధమునను సంక్రమింప జేయుటకుగాని చేసికొనుటకుగాని వీలు లేకుండ చట్ట మొకదానినిచేసి అటుల పోవుట అనగా సాహుకార్లకు పోవుట ఆరికట్టబడని యెడల తీవ్రమైన అలజడి (Grave alaram) కలుగవచ్చును.

"...ప్రపంచమునందు సంభవించిన అల్లరులు అరాజకములు బస్తీలకుంటలి జనుల ఆహారము కొరకు మాత్రమే సంభవింపలేదు. వ్యవసాయదారులు అసహాయస్థితికి తరుమబడినపుడే యిట్టి విప్లవములు సంభవించుచున్నవి." Vide Central Banking Committee minority Report page 16

భీమాకంపెనీలు

10. ఇతరదేశములో నసేకవిధముల భీమా వ్యాపారము అభివృద్ధిగనున్నను మనదేశమున నామమాత్రముగ నున్నది. ఇతరదేశముల కంపెనీలు నటులు మొదలగువారు ముఖములకు, ముక్కులకు, కాళ్లకు, వ్రేళ్లకుకూడ భీమాచేయించుచున్నారు. భీమా వ్యాపార మెంత అభివృద్ధి నొందిన దేశమున కంత లాభకరమనుట నిర్వివాదము. భీమాకంపెనీలును, ప్రజలును పరస్పరాధారముగ మెలంగగలిగినచాడే భీమావ్యాపార మభివృద్ధికాగలదు. భీమావ్యాపారము భారతీయార్థికపునర్నిర్మాణ విధానమునం దొక ప్రాముఖ్యస్థానము వహింపగలదు.

మన రైతులలో ముఖ్యముగ పంటలకు, పశువులకు, భీమాచేయించుట యెంతయో లాభప్రదము. అతివృష్టి అనావృష్టి దోషములచే ముంపురకు బాధలవలన ఒక్కొక్కప్పుడు పైరులు పూర్తిగ నాశనమయిపోవుటయు, అంటువ్యాధులచే అనేకపశువులు హఠాత్తుగనసనిపోవుట సంభవించి రైతుల నేక కష్టనష్టములకు లోనగుచున్నారుకనుక ఆకాలమృత్యువువలె దాపరించు నీ ఆపదల నెదుర్కొనుటకు పంటలను, పశువులను ప్రభుత్వజవాబుదారీ గల భీమా కంపెనీలయందు మనుష్యులవలె భీమా చేయించు టెంతయు శ్రేయస్కరమనుటకు సందేహము లేదు. మఱియు ముఖ్యముగ కార్మికులకు మేజరయిన వారికి వెలకు రూ 2 లు చొ॥ విధిగా భీమా చేయించి కొనవలసినదని వారల కుటుంబలాభముకొరకు నిర్బంధ భీమాశాసనము చేయుటకూడ అత్యావశ్యకము.

బ్యాంకులు

11. నూతనముగా స్థాపింపబడిన రిజర్వు బ్యాంకు, సహకార సంఘములకును, స్వదేశీ బ్యాంకులను విరివిగ పరపతిని కల్గింపవలెను. దీర్ఘకాలపు వాయిదా అప్పులతో పాటు, పంటలపైన, స్వల్పవాయిదా అప్పులను లభించుటకు సావకాశములు హెచ్చుగ కల్పింపవలెను.

మార్కెట్టింగు బోర్డులు

12 ఎప్పటికప్పుడు ఆయా మార్కెట్టుల లోగల ఆయా పంటలయొక్క ధరకరలనుగురించి రైతులకు తెలుపుటకు గాను ప్రభుత్వము వారు మార్కెటింగు బోర్డులను నియమించి వాటి ద్వారా పలువిధములగు సహాయములను రైతులకు కలుగునట్లు చేయవలెను.

రహస్యపు అప్పులనిషేధము

13. ఏరైతుగాని ఎవరుగాని యే విధమగు రహస్యపు టప్పులను చేయుటగాని, పెట్టుబడిదారు రహస్యముగ నప్పును పెట్టుటగాని చెల్లగూడదని శాసింపవలెను. ప్రభుత్వమువారి వలన అంగీకరించబడినవారు మాత్రమే పెట్టుబడి పెట్టుటకు అర్హులై యుండవలెను.

ఇట్లు వ్యవసాయాభివృద్ధికరమగు పనులెన్నియో చేయుచు, వ్యవసాయాభివృద్ధికి అనర్థములగు అటంకములను తొలగించుచు రైతులకు ఋణ మే విధముగను పెరగకుండ కంటికి రెప్పవలె ప్రభుత్వము సంరక్షింప వలసియున్నది. 100 కి 76 వ్యావసాయికులుగల భారతదేశమున, వ్యవసాయమే ముఖ్యవృత్తిగాగల భారతదేశమున, వ్యావసాయికులు ఈ ప్రమాద స్థితినుండి సంరక్షింప బడకున్నచో, వ్యవసాయమే వ్యావసాయికులపై యాధారపడియున్న పాలక, పాలితులకు పెక్కువిక్కట్లు గలుగునట. నిక్కచ్చము. ప్రభుత్వయంత్రమునగల దుర్భర వ్యయభారమును తగ్గించి అవసరమయిన సిబ్బంది ఖర్చులు కుంచించి అయిన రైతును సంరక్షింపవలసిన తరుణమిదియే

నా దీర్ఘోపన్యాసమువలన నిప్పటికే తమ కేల్లరకును విసుగు కలిగించినందుకు మన్నించ గోరెదను. ఇది ప్రత్యేక ఋణభారసమస్య కేర్పడిన దశయయినను తీగెలాగిన డొంక కదలునట్లు పెక్కువిషయము లిందు పేర్కొన బడినవి. ఏ విషయము లెట్లున్నను ఈ దుర్భర ఋణభారమునుండి రైతుల విముక్తి కొరకు సక్రమముగ మనము సర్వప్రయత్నములను చేయవలసియున్నవి. సర్వేశ్వరుడు మన ప్రయత్నములన్నిటిని జయప్రదమగునట్లు ఆశీర్వదింపవలెనని కోరుచు ముందు జరుగవలసిన కార్యభారమును తమయందే యుంచి నాయుపన్యాసమును యింతటితో విరమించు చున్నాను.

తీర్మానము

ఈదినం సాయంత్రం 8 గంటలకు తిరిగి సమావేశం అయింది. ఆంధ్రరాష్ట్ర రైతుఋణవిముక్తి సభ, ఋణవిముక్తి ఏలాచేయాలా, ఇందుకు ప్రభుత్వంవారు చేయవలసిన శాసనాత్మ, బ్యాంకులు నిర్వర్తించవలసిన విశ్వాసక్తధర్మాన్ని తదితర విముక్తి మార్గాల మాచిస్తూ కొన్ని తీర్మానాలుగానింపబడినటు లంధ్రలో పరపతి సంఘాల గురించిన తీర్మానమువలె మాత్రంచర్చ కొంచెం తీవ్రముగా జరిగింది కాని రంగాగారి తీర్మానం, రామదాసు పంతులుగారి వ్యతిరేకపు ఓటులేకుండే ఏకగ్రీవముగానే ఆమోదింప బడిందని చెప్పవచ్చు.

ఆంధ్రకేసరి సూచనలు

తీర్మానాలు ఉపపాదింపబడుటకు పూర్వము ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు రైతుఋణమునకటి ఋణాల ఏలా తీర్చాలా, ఇంకముందు అప్పులవాత బడకుండ ఏలాగా రక్షించాల్సింది అని ముఖ్యమైనసూచనలు కొన్ని గావించారు.

ఉపన్యాస వివరం

"మనం ఆలోచించాల్సిన విషయాలు ముఖ్యంగా రెండున్నాయి. మొదటిది ఉన్నఅప్పులను ఏలాగా తీర్చేది. రెండవది ఇంకముందు ఈ బాధపడకుండునట్లు చేయుటకు ఏమార్గములున్నాయి. ప్రథమానశిస్తు ఉపకుష్టంనుండి బయటపడేదానికి సభ్యరాష్ట్రంలోని శాసనమా, లేక రామదాసుపంతులుగారు తమ ప్రారంభోపన్యాసంలో సూచించినమార్గాలా?

ప్రస్తుతం మీప్రయత్నం ప్రసంచానికంతకు సంబంధించిన బ్రహ్మాండమైన ఆర్థికస్థితికి సంబంధించియుంది. మనప్రభుత్వవిధానాన్నిబట్టిచూస్తే ఈ కరెన్సీపద్ధతి ప్రభుత్వ ఇష్టంప్రకారం నడవటంవల్లనే ఈ ప్రస్తుతస్థితి సంభవించింది. బ్యాంకీలో కోట్లకొలదినోట్లున్నా నిరుపయోగం అయినయి. దీన్ని ఋణవిముక్తి ఉపయోగించటాని కధికారం లేదు. ఈ బ్యాంకులకి, ఇంగ్లండు బంగారం అంతా అమెరికాకు చెల్లించియుంటచే, ఉన్నకరెన్సీ కాగితాలు చలామణిలోకి రావటానికి అవకాశంలేకుండ ఉంది. అందుచేతనే గోల్డు స్టాండర్డు తీసేస్తాం అన్నారు. కనుక ఉన్నఅప్పుల్నుంచి బయటపడేందుకు ప్రభుత్వసాయపడాలి. ఇంకముందు ఈ స్థితిరాకుండుటకు మనకు బార్టరుపద్ధతియే గత్యంతరం ప్రభుత్వం ఇతరదేశాల్లో మాదిరి క్లియరింగు హౌసొకటి స్థాపించి నిస్తూ మన్నమనవి ధాన్యరూపకంగా వసూలుచెయ్యాలి. తిరిగి ధనచెలామణిలోకి వచ్చేదాకా ఈపద్ధతేఉండాలి. ఉన్నవాట్ని తీర్చుకునేందుకు కన్సీలియేషను బోర్డు, దీనికి కారణం అయిన ప్రభుత్వం సాయపడాలి.

తీర్మానాలు

ప్రథమంలో దివంగతులైన మునిసామి నాయుడుగారి అకాలమరణానికి విచారంతెల్పుకు వారికుటుంబానికి తమ సానుభూతి తెల్పుతు ప్రథమతీర్మానం కానింపబడి ఏకగ్రీవంగా ఆమోదింపబడెను.

రెండోతీర్మానం రామలింగం చెట్టిగారి ఋణవిముక్తికై ప్రవేశపెట్టబడిన బిల్లును అవసరం అనవసరణలుచేసి వెంటనే ప్రభుత్వం అమలుపరుచవలెనని తీర్మానించారు.

"పాతరుణములమీద పెరిగిన వడ్డీని పూర్తిగా రద్దుచేయవలెను. అసలు చెల్లించుటకై ఋణస్థుల ఆస్తులకు 1929 ధరలకు సాహుకార్లకి ఇయ్యవలెను.

సాహుకారు చివ్వరికై నా అట్లు అంగీకరించుచో, 1928 ఇస్తుతివరకు కలిగిన ధరలమార్పును గమనించి అసలును తగ్గించి ఆమొత్తానికి 100-కి సం॥ 3 రూ॥ వడ్డీమీద ప్రభుత్వం 40 సమానవాయిదాలమీద Debenturs ఇచ్చి ఆ ధనాన్ని అట్టి వాయిదాలమీదనే రైతులనుంచి ప్రభుత్వం వసూలుచేయాలి.

అవసరంఅయిన ప్రభుత్వం సాహుకార్లకు చెల్లించి అప్పుతీర్చాలి.

అప్పులను ఋణదాతలనుంచే వసూలుచేయాలిగాని వారికి సహాయం చేసినవారినుంచి రాబట్టరాదు. ఏ ఋణదాస్తుడైనా కార్మికునిగాని కర్షకునిగాని జైలుకు పంపరాదు.

ప్రాథమిక సహకారపరపతి సంఘాలపరిమితి లేనిపూచీని తాత్కాలికంగా ఆయినా రద్దుపరచి వానికి రైతుఇవ్వాల్సిలకి ఋణాలకు కూడా దీర్ఘవాయిదాల నియ్యవలెను.

భూములకొని బాగుపడతామను భ్రమచే భూములకొని రసీదులుత్రాసిఇచ్చి పూర్తిధనం చెల్లించకపూర్వమే ఆర్థిక మందం వచ్చుటచే రైతుల పైబడిన ఋణభారం పూర్తిగా రద్దు పర్చాలి."

ఈతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. తరువాత ఛాయాపట తీయబడినది.

ఇతరతీర్మానాలు అనంతరం కాశేశ్వరరావుగారు "రైతు ఋణాలనుండి, రైతాంగమును తప్పించుటకై వెంటనే తనశాసనమును చేయవలెననియా, ఆశాసనమందు ఈదిగువ విషయాలు, ఈక్రింది హంశాలు ప్రత్యేకంగా చేర్చవలెనని తీర్మానించారు.

"పాతరుణములమీద పెరిగిన వడ్డీని పూర్తిగా రద్దుచేయవలెను. అసలు చెల్లించుటకై ఋణస్థుల ఆస్తులకు 1929 ధరలకు సాహుకార్లకి ఇయ్యవలెను.

సాహుకారు చివ్వరికై నా అట్లు అంగీకరించుచో, 1928 ఇస్తుతివరకు కలిగిన ధరలమార్పును గమనించి అసలును తగ్గించి ఆమొత్తానికి 100-కి సం॥ 3 రూ॥ వడ్డీమీద ప్రభుత్వం 40 సమానవాయిదాలమీద Debenturs ఇచ్చి ఆ ధనాన్ని అట్టి వాయిదాలమీదనే రైతులనుంచి ప్రభుత్వం వసూలుచేయాలి.

అవసరంఅయిన ప్రభుత్వం సాహుకార్లకు చెల్లించి అప్పుతీర్చాలి.

అప్పులను ఋణదాతలనుంచే వసూలుచేయాలిగాని వారికి సహాయం చేసినవారినుంచి రాబట్టరాదు. ఏ ఋణదాస్తుడైనా కార్మికునిగాని కర్షకునిగాని జైలుకు పంపరాదు.

ప్రాథమిక సహకారపరపతి సంఘాలపరిమితి లేనిపూచీని తాత్కాలికంగా ఆయినా రద్దుపరచి వానికి రైతుఇవ్వాల్సిలకి ఋణాలకు కూడా దీర్ఘవాయిదాల నియ్యవలెను.

భూములకొని బాగుపడతామను భ్రమచే భూములకొని రసీదులుత్రాసిఇచ్చి పూర్తిధనం చెల్లించకపూర్వమే ఆర్థిక మందం వచ్చుటచే రైతుల పైబడిన ఋణభారం పూర్తిగా రద్దు పర్చాలి."

ఈతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. తరువాత ఛాయాపట తీయబడినది.



గనేరియామిక్చర్
యింజక్షనులు, పిచికారీలు లేవు
మూడేదినములలో చురుకు
మంటపోవును. సీసా 1 కి రు. 3-00
దీర్ఘవ్యాధి 2 సీసాలకు రు. 3-00
ప్రత్యేక
(రిజిష్టర్డు)
ప్రత్యేకరక్షకు సుమవ్యాధు
లకు, ఋతుబాధలకు, దివ్యౌషధము
సీసా 1 కి రు. 1-8-0
మెడికల్ హాల్,
గాంధీనగరం, విజయవాడ.

స్టాక్టు:—
ఆప్పా అండు కో.
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు, మదరాసు.

రాయలసీమ

ఈపత్రిక తెలుగుభాషయందు ప్రతి ఆదివారము తిరుపతిలో ప్రచురమవుచున్నది. ఆంధ్రమహాజనులెల్లరు చందాదార్లుగాచేరి యీపత్రికను పెంపొందింతురని ప్రార్థన:—

మేనేజరు : రాయలసీమ, తిరుపతి.



సయింటిఫిక్ బంగారు ఆభరణములు,

హైకోర్టు జడ్జీలు, ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెసు ప్రసిడెంట్లు, శాసనసభ్యులు మొదలగు గొప్పవారిచే ప్రశంశించబడి, ఈ కంపెనీ గవర్నమెంటులో రిజిస్టరు చేయబడినది.

పూర్తి కోటలాగు ఉచితము.

S.O.B.Q.

ది సైంటిఫిక్ గోల్డుబాంగిల్సు కంపెనీ, లిమిటెడ్.

బ్రాంచి:—104 చైనాబజారురోడ్డు. హెడ్డాఫీసు 43, బైరాగిమఠం వీధి. మద్రాసు.

యీ క్రిందివారివద్ద దొరకును.

పాండురంగమెటలు జుయలరీమార్టు శివాలయంవీధి, బెజవాడ

శ్రీ శివరాం అండుకో. గుడివాడ.

(187 35)

బెజవాడ మునిసిపల్ చైన్‌మెన్ ఎన్నికలు

శ్రీయుత అయ్యదేవర కాళేశ్వర రావు పంతులుగారి స్టేటుమెంటు

ప్రత్యేకలేఖ

బెజవాడ, మే 1:—

కౌన్సిలర్ల ఎన్నికలు 12 ఏప్రియల్ తేదీన ప్రకటించబడెను. జమీందార్ల పార్టివారుకాంగ్రెసుకు వ్యతిరేకముగా నిలచిన అభ్యర్థులలో చాలామందికి విశేషముగా ధనసహాయ్యము చేయుట వల్లను అప్పుడు స్పెషలాఫీసరుగా నున్న భాగవతుల ఆదిశేషయ్య గారు జమీందార్ల పార్టిపక్షమున అత్యంతమైన శ్రద్ధవహించుట వల్లను, కాంగ్రెసు పక్షమున నిల్పబడిన అభ్యర్థులలో ప్రముఖులగు డాక్టరు శర్మ, డాక్టరు పట్టాభార్జునరావు, గులాం మొహిద్దీన్ సాహేబు బాకిబ్బరు తుర్లపాటి వెంకటేశ్వరరావు కావలి శంకరరావు ప్రసాదరావు, మాదేటి ఆదిశేషుగార్లు మొదలగువార్లు వోడిపోయిరి. కాంగ్రెసు అభ్యర్థులను ఎదిరించుటలో తాను గెలిచినప్పటికి కాంగ్రెసు పార్టీలోనే చేరెదనని వోటర్లకు బహిరంగముగా ప్రకటించిన శ్రీయుతులు వాకాలపల్లి శేషయ్య, డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తి శాస్త్రులు గార్ల పారేపల్లి శేషయ్యగారు ఏ ప్రియల్ 14 వ తేదీనచే కాంగ్రెసు పార్టిలో చేరిపోయిరి. దక్షిణామూర్తి శాస్త్రులుగారు కాంగ్రెసు పార్టీలో చేరకపోగా తనకు కాంగ్రెసు పార్టివారు సరఁడరు అయి తనచే చైర్‌మెన్‌గా ఎన్నికొనేటట్టయితే తానుకాంగ్రెసు పార్టిలో చేరగలనని కాంగ్రెసు వారికి కబురు చేశినారు. కాంగ్రెసు పార్టివారు సమావేశమయి తమపార్టి తరపున శ్రీయుత చుండూరు వెంకటరెడ్డి బి ఎ. గారిని చైరుమన్ క్యాండిడేటుగా నిలువబెట్టుటకు తీర్మానించిరి. చైర్‌మన్ ఎన్నిక గవర్నమెంటు వారి ఉత్తర్వు ప్రకారం 25 ఏప్రియల్ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు నిర్ణయించి స్పెషలాఫీసరు ఆదిశేషయ్యగారు తగిన కాలవ్యవధితో కౌన్సిలర్ల అందరికి నోటీసు ఇచ్చుటయు ఆదినమున కాంగ్రెసు పార్టివారి యొక్కయు వారితో చేరిన వారియొక్కయు సంఖ్య 21 మంది అగుటయు అందువల్ల ఆలిచేసగారి నిష్పాక్షపాతనతపైన అక్రమముగాను ఆశాస్త్రీయముగాను గవర్నమెంటు ఆర్డరుకు వ్యతిరేకముగాను భాగవతుల ఆదిశేషయ్య గారు చైర్‌మన్ ఎన్నికనాయిదావేళి లేచిపోవుటయు జరిగిన సంగతి ఇదివరకే తెలిపి యుంటిని. ఆదిశేషయ్యగారు మరియొక దినమువరకు స్పెషలాఫీసరుగా వున్నప్పటికిమరల చైర్‌మన్ ఎన్నిక జరుపుటకు నోటీసు తీసివ్వకూండా నే 25 4-35 తేది మధ్యాహ్నము స్పెషలాఫీసరు వుద్యోగమును వదలి కొత్తగా వచ్చిన తెత్తరపు ప్యామి పిల్లేగారికి కమీషనరు చార్జిని అప్పగించి వేశారు. అప్పటినుండి కలవుమీద రేపల్లె తాలూకా తహశీల్దారు ఉద్యోగములో చేరకుండా ఆదిశేషయ్యగారు బెజవాడలోనే యున్నారు. మునిసిపల్ ఎన్నికల వ్యవహారములో చాలా శ్రద్ధ తీసుకొనుచునే యున్నారు ఒకరోజురాత్రి మైలవరం నాటకశాలలో పర్కుబాయి నాటక సందర్భమున ఆదిశేషయ్యగారు తేది మునిసిపల్ వ్యవహారములను గూర్చి ముచ్చటించ ప్రారంభించగా ప్రజలు కేకలువేసి అల్లరిచేసి జయనను మాట్లాడ నివ్వకుండున ఉపన్యాసమును సాగించకుండా కూర్చొనిరి. శీఘ్రము తదనంతరము మరల కమీషనరుగా బెజవాడకే రావలెనని పీరు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

11 మంది కౌన్సిలర్లు సబుకలెక్టరుమీనన్‌గారి వద్దకు వెళ్లి చైరుమన్ ఏలక్షను మరల పెట్టించవలసినదని కోరగా వారు ఈ నెల 10 వ తేదికి ఏలక్షను పెట్టించుట జరిగినది. గత 25 తేది వాయిదావాడు జస్టిసుపార్టివారికి ఎవరిని చేరుమెన్ క్యాండిడేటుగా పెట్టవలెనని తెల్పుట చాలాక్లిష్ట సమస్య అయ్యెను. తుదకు మీర్జాపురం చల్లపల్లి రాజాగార్లును కుప్పుస్వామిగారును కలసి కాతా సుబ్బారావుగారిని క్యాండిడేటుగా నిర్ణయించిరి. ఆలిచేస పాషాబుగారు తనను పెట్టవలసిన దని తుదివరకును పోరాడి తుదకు సుబ్బారావుగారి అభ్యర్థిత్వమునకు వొప్పుకొనెను. గాని డాక్టరు గోవిందరాజుల నాయుడు గారు తిరగబాటు చేసిరి, ఒగ్గుసరయ్య నాయుడుగారి ఇంట్లోవచ్చి కూర్చొనేను ఎన్నికలందినను పాలేదు తుదకు 25 తేది 10 గంటలకు గోవిందరాజుల నాయుడుగారినే చేర్మెనుగా పెట్టెదనని చెప్పి తీసుకొనిపోయిరి గాని 25 తేదినుంచి వాయిదాపడెను. అప్పటినుంచి గోవిందరాజులుగారు తనను చైర్‌మెనుగా పెట్టనిచో తాను బహిరంగముగా లేచివచ్చి తనతోకూడా ఉన్న సలుగురిచేతను కాంగ్రెసు అభ్యర్థికే ఓటు ఇప్పించెదనని బహిరంగముగా వాటుచూపచ్చెను. ఈ సంగతి కాంగ్రెసు నాయకులతోకూడా చెప్పెను. గావున గోవిందరాజులుగారినే పెట్టుటకు సన్నాహము జరిగెను. కాంగ్రెసు పార్టీలోకి వచ్చియుండిన ఎనివవార్డు కౌన్సిలర్లగు కార్మికుడగు రాజగిరి అచ్చయ్యగారిని హరిజనుడగు నాగయ్యగారిని ఆలపాటి కుటుంబరావు ఉపయిరు అప్పల స్వామిగారల ద్వారా గోవిందరాజులుగారు చేకిక్కిరి. చుకొని తనవద్దనే వుంచుకొనెను గాని కాతా సుబ్బారావుగారిని పెట్టనిచో జస్టిసు పార్టీవారికి అపజయము నిశ్చయమని జమీందారులు తెలుసుకొనిరి. కాతా సుబ్బారావుగారిని పెట్టనిచో ఓటాల దక్షిణామూర్తి శాస్త్రిగారి వోటున్నూ గొల్లపూడి నరసింహారావుగారి ద్వారా పాట్టి స్వామిగారు వోటు వచ్చునయి లేనిచో రాబడినియు తలచబడెను. 10-వ తేది మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నిక జరుగుట అగత్యమగుటచే 12 గంటల వరకు జస్టిసుపార్టివారు అభ్యర్థి ఎవరో నిర్ణయించుకొనుటకు వారికి అవ్యవధి జమీందారులు కొంతమంది పురోహితులు ఎటులనో గోవిందరాజులుగారికి వోట్లిచ్చి ఆయన పక్షాలలో తన్న ఏకవార్డు ఇద్దరు లేబరు కౌన్సిలర్లను సుబ్బారావుగారికి వప్పించజేసి సుబ్బారావుగారినే జస్టిసు పక్షపు అభ్యర్థిగా నిర్ణయము చేసిరి

పదవతేది; నాల్గుగంటలకు అబ్దుల్ సత్తారు కౌన్సిలరు తప్ప తక్కిన 31 మంది హాజరయిరి. అంతకు పూర్వం నాల్గు అయిదు రోజులు పూర్వమే పబుకలెక్టరు మీనవగారు బదిలీ అయిపోయి అదివరకు చల్లపల్లి రాజాగారి వద్ద దివానుగా పనిచేసిన జంపాల వెంకటేశం చౌదరి డిప్యూటీ కలెక్టరుగారు చార్జి పుచ్చుకొనిరి. గాని ఏకారణముచేతనో 10-వ తేదిని నాల్గు గంటలకు ఆ డిప్యూటి కలెక్టరుగారు చైర్‌మెన్ ఎన్నిక జరుపుటకు మునిసిపల్ ఆఫీసుకు రాక 4-20 నిముషములకు ఆఫీసుకు వచ్చిరి. ఆయన చైర్‌మెన్‌గా ప్రమాణము తీసుకొని రూల్సు చదివి క్యాండిడేట్సు ప్రపోజలు జరుగుచుండగా జస్టిసు పార్టీవారు కాతలో ఎక్కించుకొని కౌన్సిలరు అబ్దుల్ సత్తారు సాహెబుగారిని తీసుకొని వచ్చిరి అప్పుడు కాంగ్రెసు పార్టీ తరపున చుండూరి వెంకటరెడ్డిగారిని చైర్‌మెన్ క్యాండిడేటుగా వుండవలెనని ప్రపోజుచేసుగా జస్టిసుపార్టివారు కాతా సుబ్బారావుగారిని ప్రపోజు చేసిరి. కాంగ్రెసుపార్టి అభ్యర్థికి 1 జొన్నవిత్తుల కుటుంబ సుబ్బారావుగారిని 2 గేరా లక్ష్మయ్య (హరిజన్) 3 కొత్తికి శ్రీరాములు పోతిరి జోగులిరావు 5 అప్పన రాధాకృష్ణమూర్తి 6 పాలేపల్లి వెంకటశేషయ్య 7 పాదర్తి సుందరమ్మ 8 శాకరశక్తి భావనారాయణ 9 మనికొండ వెంకటపతిరావు 10 పొదాకర్ అబ్దుల్ హక్ పాషాబాబు 11 బుద్ధరు మరియొక మహమ్మదీయ శ్రమఖుడు 12 దంటు శ్రీనివాసశర్మ 13 తుర్లపాటి రాజాశేఖరశర్మ 14 కాట్రగడ్డ పిచ్చయ్యగార్లు ఓట్లు కొనిరి. మిగిలిన పదహారుగురు కాతా సుబ్బారావుగారికే వోటుచేసిరి. కాతా సుబ్బారావుగారు చైరుమెనుగా ఎన్నుకొనబడిరి. వారిచేత జస్టిసు పార్టీ టిక్కెట్టుమీద సంతకము చేయించుకొనిన పిమ్మటనే వారిని చైరుమెన్‌గా పెట్టినట్టు రూఢిగా తెలియుచున్నది. వారు బ్రాహ్మణులు. ఇప్పుడు కాంగ్రెసుపార్టి 15 మందగాను, జస్టిసుపార్టీపక్షమున చెరినవారు 17మంది గాను ఏర్పడినవారు జస్టిసుపక్షములోనే బ్రాహ్మణులకు జంజాల దక్షిణామూర్తి శాస్త్రులు విన్నకోట వీరరాఘవయ్యగారు, కాతా సుబ్బరావుగారితోపాటు చేరినారు. ధనబలమే జస్టిసుపార్టి యొక్క విజయమునకు కారణమని అందరు తలచుచున్నారు.

పండితసన్మానసభ

మహామహోపాధ్యాయ విద్వత్కాగ్రేసర ఉపన్యాసక పండితాగ్రేసర ఆర్యమతోద్ధారక బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రులవారికి ౬ 21-21 మియు 1935 సం॥రం తేదీలను కాకినాడ తాలూకా కరపగ్రామమున "ఆంధ్ర వాఙ్మయ్యశాస్త్రాలయము"న పండితపూజ జరుపబడును.

సభకు ఆర్యపటమా వాస్తవ్యులగు పండిత ప్రకాండులగు బ్రహ్మశ్రీ "కాలవాగభట్ట నారాయణశాస్త్రులవారు" అధ్యక్షులుగానుండురు.

ఆంధ్రవిద్యావాచస్పతి,
కొత్త శ్యామలకామశాస్త్రి,
ఆహ్వానసంఘాధ్యక్షులు.

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

దానము

నెల్లూరు మే 13:—

నెల్లూరునకు పడమరవైపున్నదూరమునయున్న మైపాడుగ్రామవాసియయిన శ్రీయుత కాకుటూరు. లింగారెడ్డిగారు జార్జిచక్రవర్తి పరిపాలనారజతోత్సవ సందర్భమున మైపాడుగ్రామములోని ఆయుర్వేదవైద్యశాలకు సుమారురెండువేల (2000) రూపాయలు విలువగలిగిన గృహదానము చేసిరి.

ఫిర్కారైతు మహాసభలు

నెల్లూరుజిల్లాలోని కొవ్వూరు తాలూకాలోని విడవలూరు ఫిర్కారైతుసభ ఈనెల 19 ది పార్లపల్లి గ్రామములోను, కొవూరు ఫిర్కారైతుసభ ఈనెల 28 తేది రాజుపాళెం గ్రామములోను, బుచ్చిరెడ్డిపాళెం ఫిర్కారైతుసభ ఈనెల తే 29 ది యల్లాయిపాళెం గ్రామములోను, దువ్వూరు ఫిర్కారైతుసభ 6-35 సంగం గ్రామములోను జరుగును.

లిటరరీ అసోసియేషన్ వార్షికోత్సవము

నెల్లూరు జిల్లాలోని కందుకూరు హైస్కూలు లిటరరీ అసోసియేషను వార్షికోత్సవము కందుకూరు గ్రామములో జరిగినది. శ్రీయుత టి. వి. కోటరామయ్య బి.ఎ.బి.ఎల్. గారు సభాధ్యక్షత వహించిరి. వోడుగంటి. వెంకటకృష్ణయ్య బి. ఎ. బి. యల్. గారు మహాభారతములోని కొన్ని అంశములను ఆంధ్రములో పద్యసంచిరి.

501

గుడ్డల సబ్బులో ఉతికినయెడల గుడ్డలు చాలకాలము నిలచును.



తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్.

టాంకో షేల్సు డిపార్టుమెంటు

19 వాణీపురవీధి, జి. టి. మద్రాసు

(56-25)

బంగారము ఎగుమతి

రు 227 కోట్లకుపైగా

బొంబాయి, మే 11:—

నేటివో అంతకును వారమునకు బొంబాయి నుండి యూరపు అమెరికాలకు రు 87,430విలువగల బంగారము ఎగుమతియైనది, ఇంగ్లాండు బంగారు ప్రమాణమును విడవాడి నప్పటినుండిఇంతవరకు రు 2,376,243,020 విలువగల బంగారము ఎగుమతియైనది. (ఆ. ప్రె. స్వే.)

ఉరలగడ్డ పంట

మార్కెటింగు ఆఫీసరు సన్నాహము

బొబ్బిలి, మే 12:—

రాష్ట్రీయ మార్కెటింగు ఆఫీసరు కె. గోపాలకృష్ణరావుగారు స్ప్రింగుగ్లెన్‌లో మకాముచేసి అక్కడ ఉరగడ్డ నిల్వచేయుటకు తగు సన్నాహము చేయుచున్నారు. మద్రాసు, బొంబాయి, సింహళములో ఇది ఖర్చవుటలు వీరు ప్రయత్నము చేయుచున్నారు. నీలగిరి పండ్లకు గూడ మార్కెటు సంపాదించుటకు వీరు కృషి సల్పుచున్నారు. ఉదకమండలములో నున్న కోఆపరేటివు సొసైటీల రిజిస్ట్రారు టి ఆన్సికాగారికి 16 తేది కృష్ణారావుగారు తమ రిపోర్టును నివేదించెదరు. (ఆ. ప్రె.)

దక్షిణ కెనరా కలెక్టరు

ఉదకమండలము, మే 13:—

దక్షిణ కెనరా కలెక్టరు ఇ యం గాల్ ఐ. సి. ఎస్. గారికి మే 18 తేదినుండి 21 దినములు సెలవు మంజూరుచేసిరి వీరిస్థానమున మలబారు హెడ్ క్వార్టర్సు సబుకలెక్టరు ఎ. ఎ. వెంకటరామయ్యగారిని తాత్కాలికముగా నియమించెదరు. (స్వ. వి)

స్టీమరులో దొంగతనము

రంగూన్, మే 12:—

యస్కైన్జు సూపరింటెండెంటు డానబు నుండి అబ్ రూవరకు టపా స్టీమరులో ప్రయాణము చేయుచు గతి తలుపులోపలచేసికొని, కిటికీలనుమాత్రము తెరుచుకొని నిద్రించెను. లేచి చూచునరికి వీని పెట్టెను అపహరింపబడినది. దానిలో 5 వాళముల రిన్యాసు, తోలాలు, 200 విలువగల గుడ్డలుగలవు, పోలీసు విచారణ జరుగుచున్నది. (ఆ. ప్రె. స్వే.)

వెలువడినవి! హచ్చిన్సు వెలువడినవి!!

ధృవ - విజయము

4 రికార్డుల సెట్టులో అప్రతిమానమైన విడుదల

నాటకరంగమందును సినిమాయందును మిక్కిలి కీర్తిగొనిన 8 మంది నటీనటకుల మధుర మధురమయిన గానమును విని యానందింపుడు

మిస్. శ్రీరంజని - మాసర్. రాజేశ్వరరావు

యింకను సుప్రసిద్ధులయిన యితర గాయకులనేకమందిగలరు.

గ్రామోఫోను డీలరు లందరివద్దను దొరకును.

హచ్చిన్సు అండ్ కో రికార్డింగు శాఖ

(182 3) మౌంటు రోడు మదరాసు.

శ్రీ దుర్గా కళామందిరము,

బెజవాడ.

సాయంత్రం 6-45 ప్రతిదినము రెండు ప్రదర్శనములు రాత్రి 9-45

1935 సం॥ మేనెల 10 వ తేదీ శుక్రవారం మొదలు

(న్యూథియేటర్సు లిమిటెడ్ వారి అద్భుతమైన టాకీఫిల్ము)

మీరా బాయి

మిస్టర్ పృథ్వీరాజ్, బి. యే., మిస్టర్ సిద్దిక్, బి, యే.,

మిస్ దుర్గాబాయి ఖోటే, రత్నాబాయి, నళిన, ఇందుబాలా నటింతురు.

త్వరలో రాబోవుచున్నది.

భారతి లక్ష్మీ ఫిల్ముల్వారి గొప్ప తెలుగు టాకీ

సతీ - సక్కుబాయి

తేదికై నిరీక్షింపుడు

ఆంధ్ర వాఙ్మయ సూచిక

(ముద్రితాముద్రితగ్రంథముల పట్టికలు)

ఈ పుస్తకమున ౧౯౩౭-వ సంవత్సరము చివరవరకు అచ్చయిన తెలుగుపుస్తకముల పట్టిక ఒకటి, ఆ పుస్తకములను వ్రాసినవారి పట్టిక ఒకటి, విషయమునుబట్టి విభాగించి ఆ యా విభాగములక్రింద వచ్చిన పుస్తకముల పట్టికలు, ఇంకా కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు లైబ్రరిలోను, తంజావూరు సరస్వతీ లైబ్రరిలోను, చెన్నపురమున ఓరియంటల్ లైబ్రరిలోను ఉండే వ్రాతపుస్తకములలో ఇప్పటికి అచ్చుకాకుండ ఉన్న తెలుగుపుస్తకముల పట్టికలును, ప్రత్యేకము అకారాదిగా ఉన్నవి. ఆంధ్రవాఙ్మయచిరస్మరణీయరూపమయిన ప్రకాశపురపత్రిక ౧౦౦ పుటల పరిమితి గలది యీపుస్తకమున ఉన్నది.

తెలుగుభాషలో పుట్టిన పుస్తకములను, వానిలో, ఈపుస్తకము ముగియునప్పటికి అచ్చయినవానిని, కానివానిని తెలిసికొనుటకు ఈ సూచిక చాల ఉపయోగకరము.

భారతిసైజు పుస్తకము, పుటలు ౬౨౦, మంచికాగితములు. వెల రు. ౧-౦-౦ మాత్రమే.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, నెం. 7, తంబుసెట్టివీధి, మద్రాసు.

వార్తావళి

దేశీయవార్తలు

రాజగోపాలాచారి, డా॥ అన్సారిగార్లు విరమించుటగూర్చి కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన 9

బెజవాడలో రైతుఋణవిమోచనసభ 2

విదేశవార్తలు

పోలెండు విదేశాంగమంత్రి పిల్సుడిస్కీగారు మరణించిరి. 7

ఆస్ట్రేలియా అసెంబ్లీ ఎన్నికల ఫలితములు 7

సుభాషచంద్రబోసుగారు యింకా కొంతకాలము ఆస్పత్రిలో నుండవలెను. 7

ఇటలీ-అబిసీనియా తగవు మధ్యవర్తిసంఘము ద్వారా పరిష్కరింప నెంచుట 7

స్థానికవార్తలు 8

వ్యాయామక్రీడలు 9



ఆంధ్రపత్రిక

1935 వ సం॥ మేనెల 13 వ తేది

సోమవారము

రైతుఋణవిమోచనము

ఋణము చేసినదియు తీర్చవలసినదియు ప్రత్యేకవ్యక్తులైనను తద్విమోచన సమస్య యిపుడు జాతీయ ప్రాముఖ్యమును వహించినది. కారణము దేశమున ప్రధానమగు కర్షకజాతి ఈ ఋణభారముచే క్రుంగిపోయినది. దేశమా ముప్పాతికవంతు పైభాగము వ్యవసాయ పరిశ్రమమీద నాధారపడియున్నది. ఆ పరిశ్రమకు మూలమగు రైతు. దానివలన నెట్టిలాభములను గడింపక పోగా నిదివరలో జేసిన ఋణమును దీర్చలేక పోవుటయు పండినపంటను ఋణదాత దీసికొని పోవుటయు సంభవించుచున్నది. రైతు అట్టి పరిస్థితులలో జేయునదేమి? పండించుట కేమి యుత్సాహముండును? పంటలకాధరలు లేకపోయెను. అందువలననే ఋణములు దీర్చలేక పోయెను. అట్టితరి ఈ సమస్య జాతీయ ప్రాముఖ్యమును బడయుటలో నాశ్చర్యములేదు.

ఒకటి రెండు కుటుంబములు గాక కర్షకజాతి యంతయును కూలిపోవుచున్నది. ఇప్పటికే కౌపలసీన నష్టము గల్గినది. ఆస్తులెన్నో జప్తులై వేలములై కర్షకేతరుల స్వాధీనమైనవి. ఎందరో అరెస్టుల పాలగుచుండిరి. అప్పటికిని ఋణవిముక్తు లగుటలేదు. ఋణదాత ఆస్తిని వేలం వేయించినను వచ్చిన మొత్తమును బాకీక్రింద చెల్లు వేసికొనునేగాని పూర్తిపరిష్కారముగ వచ్చినడబ్బును దీసికొని పోవుటలేదు. మిగిలిన దానికి మరల నెపుడైన ఋణస్థుడు తలయెత్తినయెడలపై బడుటకు సిద్ధముగ నుండును. అరెస్టు జేసి ఋణస్థుని అవమానపరచి కారాగారమునందు బాకియున్నడబ్బు కింకను గొంత జేర్చుటకు ప్రయత్నించుటవల్లను ఋణము వసూలగుటలేదు. ఈ విధానములు ఋణము దీర్చుటకు శక్తియుండియు తీర్చనొల్లని వారియెడల వర్తింపజేయుచుండినయెడల సివిలు ప్రాసీజరుకోడ్డు నిబంధనలు సరిగానే వర్తించుచున్నటుల దలంపనచ్చును. కానిన్యాయాధికారి డిక్రీ-హోల్డరు ప్రమాణముమీద జెప్పు సంశయములపై నాధారపడి యుండును. సెక్షనులందు దెల్పినటుల నుండినయెడల విచక్షణనుపయోగించి జప్తులకును అరెస్టులకును త్తరువుల నిచ్చుచుండును. ఈ పద్ధతులలో మార్పులు రావలెననుటకు సందియములేదు.

శ్రీయుత వేమవరపు రామదాసుపంతులుగారు నిన్న బెజవాడలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర రైతు ఋణవిమోచన సభను ప్రారంభముజేయుచు విమోచనోపాయముల జర్చించుచు ఋణదాతవలన ఋణస్థునకు గల్గు నొత్తిడి సందర్భమున నీ విషయములనుగూడ వివరించియుండిరి. నూరు రూపాయలకు తక్కువ వేతనమును సంపాదించువారి జీతములను జప్తు జేయరాదను నంశమున అసెంబ్లీలో సివిలు ప్రాసీజరు కోడ్డు సవరణబిల్లు ఒకటి ప్రవేశపెట్టబడియే యున్నది. ఈ మినహాయింపు పారిశ్రామిక ఋణస్థులకే గాక వ్యావసాయిక వృత్తిలో వేతనములకు బని జేయువారికిగూడ వర్తింపజేయవలెననని రామదాసుపంతులుగారు గావించిన సూచన గమనింపదగియున్నది. అట్టి వేతనములనుండి జప్తు జేయుటయందును, పంటలను మరికొన్ని వస్తువులను జప్తు జేయుటలోను కుటుంబపోషణమునకును అవసరములకును వలయు వస్తుసామగ్రి నెటుల జప్తుజేయరాదో అట్లే కుటుంబములను పోషించుటకు గాను సంపాదించువానిని అరెస్టు జేసి నిర్బంధమున నుంచు పద్ధతిని గూడ దీసివేయుట యుక్తమును న్యాయమునని చెప్పవలసియున్నది. ఇందులకు దగినటుల సివిలు ప్రాసీజరుకోడ్డు సవరణ గావలసియున్నది. ఇంతియగాక వ్యవసాయపు రాయలు కమిషనువారు సూచించినప్రకారము రూరలు ఇన్సాల్వెన్సీ చట్టమును నిర్మించి ఆస్తిని ఋణదాతల కొప్పగించి యెక్కువ వ్యయ ప్రయాసలు లేకుండ ఋణవిముక్తుడగుట కవకాశమునుండవలసియున్నది. న్యాయస్థానములందైనను ఋణస్థు డింతవడ్డీ నిచ్చుట కొప్పుకొనెను గాన ఆ యంగీకారము ప్రకారము మీయవలసినదే యను నంశమును దప్పనిసరిగ నాచరణలో జెట్టకుండ హెచ్చు వడ్డీలను విషమ షరతులను పోగొట్టి న్యాయముగ నెంత చెల్లించదగునో యంత నిర్ణయించు విశాలాధికారములను సివిలుకోర్టుల కీయవలసి యుండునని రామదాసు పంతులుగారు దెల్పిన విషయము నాచరణయందు మంచిఫలితము లీయగలదు. యుజూరియసులోన్సు చట్టముక్రింద వడ్డీ యెక్కువని తలంచి త్రోసివేయుటకైనను ఋణస్థుడు అప్పటి కున్న యవసరమును బట్టి రోజుకు రూపాయికి ఆణా రెండణాలో వడ్డీ నిచ్చునటుల వ్రాసియుండుటవలన నొక కంట్రాక్టు అగుచున్నది. అట్టి కంట్రాక్టులు చెల్లవని కొన్ని షరతుల విధించుచు నా చట్టమును మార్చుటయు నవసరమనుటకు సందియము లేదు.

భూమి అన్యాక్రాంతమును నిషేధించుచు చట్టమును గావింపవలెనని ఈ రాష్ట్రమున గూడ గావించు ప్రయత్నములకు రామదాసు పంతులుగారు విముఖత్వమును దెల్పుచున్నారు. ఈ సమస్య యిదమిత్థమని యొక్కసారి పరిష్కరింప వీలైనది కాదు. అయినను అందలి సిద్ధాంతము కొంతవరకు ప్రశంసనీయముగ నున్నదని ఒప్పుకొని తీరవలెను. కాని యిట్టి చట్టమును గావించి యిదివరలో జేసిన ఋణముల క్రింద నన్యాక్రాంతము జేయకుండ నిషేధించుచు భూమి తనఖాబ్యాంకుల నుండి దీర్ఘకాలపు ఋణములను దీసికొనుట కవకాశములేకుండ జేయునెడల ఋణదాతలు నష్టపడగలరు. ఇంతవరకున్న ఋణములకు ప్రత్యేక మేర్పాటుల జేయునెడల, రైతులకు మున్ముందు పరపతియే యవసరము లేదనునెడల యిట్టి చట్టముజేసినను యిబ్బంది యుండదు. అప్పుయిచ్చువాడు పుచ్చుకొనువాని ఆస్తిని జూచియే ముఖ్యముగ యిచ్చుటకు సిద్ధపడును. అవసరమైన ఆస్తిమీద వసూలుజేసికొన గోరును. ఇట్టి చట్టమువల్లన రామదాసుపంతులుగారు చెప్పినటుల భూములధరలు తగ్గుటయు, రైతుపరపతి తగ్గుటయు సంభవింపవచ్చును. కాని రైతులు ఇందువలన భూమిసాగునే యభివృద్ధిజేసికొని యాఫలముల ననుభవించుట కవకాశములు గలుగగలవనుటకు సందియము లేదు. అప్పిచ్చువా డుండడని తెలిసినపు డున్నదానితోనే సంతృప్తిజెందుట కాలోచించుకొనును. కాని భూములను మార్పు జేయుటకు వీలులేని వస్తువుగ జేయుట యుక్తమగునా యనువిషయమై యోచింపదగును. ఆర్థిక సిద్ధాంతముల నవగాహనచేయనపుడు ఇట్టిచట్టమార్థికముగ దృఢమైనదేనా యనియు నిర్ణయింప వలసియున్నది. ఎట్లైనను యియ్యది సులభముగ పరిష్కరింపదగిన యంశమని చెప్పుటకు వీలులేదు. ఈ మార్గములన్నియును ఋణస్థుడు ఋణదాత పట్టుయిబ్బందుల నుండి తప్పించుకొనుటకుపయోగింప వచ్చును. ఇపుడు నిలువలో నున్న ఋణములను దీసివేయు విషయమునను రామదాసు పంతులుగారు గావించిన సూచనలను ప్రజలును, ప్రభుత్వమువారును గమనింపదగియున్నవి. అయ్యవి యెంత సత్వరముగ నాచరణలోనికి వచ్చిన నంత మంచిది.

మారటోరియం పద్ధతి

ఆహ్వాన సంఘాధ్యక్షులును, అధ్యక్షులును, ప్రారంభకులును దమదమ ప్రసంగములయందు ప్రస్తుతమున్న ఋణభారమును సమగ్రముగ వివరించిరి. ముందెన్నడో ప్రభుత్వమువారు ఋణముల పరిష్కారమునకుగాను చట్టము గావింపవచ్చును. అంతేవరకును వడ్డీలు పెరుగుచు కోర్టుద్వారా అమల్లు జరుగుచుండవలసినదేనా యను విషయం చాల ముఖ్యమైన దనుటకు సందియములేదు. వీటి నరికట్టుట కుపాయ ముండవలెనను విషయమున భేదాభిప్రాయ ముండరాదు. రామదాసుపంతులుగారు చెప్పినటుల యిత్యుగలరైతు లుండవచ్చును. గాని వారిసంఖ్య యెక్కువగాదు. ఇవ్వగలవారి నాటంకపరచువా రెవరు నుండరు. వారు పంటల నమ్ముకొని వచ్చిన దానిలోనో లేక మరి యే విధముగ డబ్బువచ్చిననో ఋణములు దీసివేసికొనుచుండవచ్చును. కాని యివ్వలేనివారికిని కుటుంబరక్షణమునకు లేకుండ ఆస్తి అమ్ముడుపోవువారికిని సాయము జేయవలెనన్న ప్రభుత్వమువారు ప్రస్తుతము వడ్డీలు పెరుగకుండ జప్తులు అరెస్టులు జరుగకుండ వేలములు జరుగకుండ ఆపుదల జేయుటకన్న ముఖ్యమగు నవసరకార్య మున్నుండబోదు. ఇందులకు రంగాగారు రూపొందించిన తీర్మానమును సభవారు రంగీకరించుట యుక్తముగనున్నది. కాని యియ్యది ఆచరణలోనికి వచ్చునటుల ప్రభుత్వమువారిపై శాసనసభ్యులు ఒత్తిడి దేవలెను. ప్రభుత్వమువారును ఈ విషయముల నొక ప్రత్యేకోద్యోగిని నియోగించి విచారించుచున్నను వెంటనే యిట్టి క్రియను ఆచరణలో బెట్టకున్నయెడల ప్రయోజన ముండజాలదు. ఈ యవసరమును ప్రభుత్వమువారు ఆలోచించెద రనియే నమ్మెదము.

హిందూమహాసభ – సనాతనత్వము

హిందూమహాసభ కీసంవత్సర మధ్యక్షులుగ నున్న రెవరెండు ఉత్తమగారు దమ సంచారమున దెల్పుచున్న సంస్కరణమార్గములు సనాతనులకు వెగటుగ నున్నవి. వారీమధ్య లాహోరు సభలో నుపన్యసించుచు అస్పృశ్యతబోసలెననియు, హిందూ సంఘమున నందరును సమాన మను భావ మేర్పడవలెననియు, ఘోషాపద్ధతి యనర్థమనియు, బాల్యవివాహములు కూడవనియు మున్నగు సంస్కరణములను ప్రోత్సహించియుండిరి. అచట సనాతనులు వారివాదముల తీవ్రముగ ప్రతిఘటించుచు వారు హిందూమహాసభాధ్యక్షపదవికి తగరనికూడ తీర్మానించియుండిరి. భాయి పరమానందుగారు అపుడు దమ యభిప్రాయమును దెల్పుచు ఉత్తమగారటుల జెప్పినయెడల హిందూ మహాసభోద్దేశములను జవదాటిరనియు ఆయన బౌద్ధమతస్థు డగుటచే హిందూమతపు చిక్కులు వారికి దెలియవనియు జెప్పియుండిరి. పండిత మాళవ్యాగారుకు హరిజనోద్ధరణమునకు ప్రతికూలముగ లేరు. పజ్జిభోజనములును వర్ణాంతర వివాహములును గావలెనని యెవరును గోరుటలేదు. అమృతసరములో మొన్న జరిగిన సభకు భాయి పరమానందుగారధ్యక్షతవహించిరి. ఉత్తమగారు రూపవ్యసించుచు స్త్రీలును, హరిజనులును గూడ సాంఘికముగ బానిసలుగ నున్నందులకు వగచుచు సంస్కరణము గావలెనని కోరిరి. భాయి పరమానందుగారు ప్రత్యుత్తరమిచ్చుచు గుండాలవల్ల భయమున్నంతవరకును సోదరులు వారల నెదర్కొని స్త్రీలమానమును గాపాడుటకు శక్తిని సంపాదించ గలవరకును స్త్రీలు బైటికి రాకుండ ఘోషాలోనే యుండి చదువు లేకుండుట యుచితమని చెప్పియుండిరి. స్థానికావసరముల బట్టి పీ రటుల జెప్పియుండవచ్చును. కాని సనాతనత్వమునకును యిట్టిసంస్కరణములకు నెట్టి వైరుధ్య ముండదనియే నమ్మెదము.

శ్రీమాన్ రాజగోపాలాచార్యులవారు

తమిళనాడు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులును, కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులును పార్లమెంటరీ బోర్డు సభ్యులును దేశీయ మహాసభా కార్యక్రమావళి నత్యంతదీక్షతో జయప్రదముగ కొనసాగించుచుండిన శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు రాజకీయము లనుండివిరమించుట నిశ్చయమగుటయు, వాస్థానశ్రీమాన్ సత్యమూర్తిగారిని తమిళనాడు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షులుగ నెన్నుకొనుటయు తటస్థించినవి. రాజగోపాలాచార్యుల వారి స్థానమును మరొక రెవ్వడును పూరింపజాలరన్న నతిశయోక్తి గాదు. వారు కేవలము ఆరోగ్యకారణముల చేతనే విరమించిరి. ఆ విషయము నేల కాదన వలయును? జాతి రాజేంద్రప్రసాదుగారు వారితో నీ విషయమును ప్రస్తావించిరి. ఆరోగ్యము సరిగా లేదను కారణమే తేలినది. వారు ఉదకమండలమునకు బోయి ఆరోగ్యమును బడయుటకోరుచున్నారు. వేసంగి యైనపిదప శాంతముగ నొక గ్రామమున కాలక్షేపము జేసెదరు. ఎచట నుండెదరో అచట విశుద్ధనిర్మాణవాతావరణ మేర్పడునటకు సందియములేదు. వారు శీఘ్రముగనే చక్కని యారోగ్యమును బడసి మరల రాజకీయములందు ప్రవేశించి రానున్న యెన్నికలను జయప్రదముగ నడిపెదరనియే యాశించెదము. కడచిన అసెంబ్లీ ఎన్నికలయందును, ఉపనియోజనములందును వారు గావించిన కాంగ్రెసుప్రచార మప్రతిమాన మైనది. కాంగ్రెసు శాసనసభల నాక్రమింపనిశ్చయించినను వారా కార్యక్రమమునకు ప్రచారమునకు నూత్న శోభ నొసంగిరి. త్వరలో వారి కారోగ్యము చేకూరునటుల భగవంతుని ప్రార్థించెదము.

విద్యార్థి ఆత్మహత్య

పరీక్షలో తప్పినందులకు

అమృతసర్, మే 11:—

మెట్రిక్యులేషన్ పరీక్షాఫలితములు తెలుపడిన కొంతసేపటికి సబు ఇన్‌స్పెక్టరు కొడుకు 19 సం॥ యువకుడు పరీక్షయం దుత్తీర్ణులయిన వారి పేర్లలో (1400) వసతేరు లేనందున రివాల్వరుతో కాల్చుకొని ప్రాణములను విడిచెను. రివాల్వరు మాతవిని యువకుని సోదరుడు స్పృహతప్పి పడియుండెను. సంగతి తెలిసినవెంటనే 26 పైళ్లమూరమునం దున్న తండ్రికి వర్తమానము పంపిరి. (ఆం. ప్రె.)

ప్రివీకౌన్సిలు అపీలు

హైకోర్టు నిరాకరించినప్పుడు ఎవరైనా వ్యక్తిపరముగా అపీలుచేయుటకు వీలున్నదా?

బొంబాయి, మే 11:—

పత్యాగమన ఉద్యమమున పాల్గొనిన బారిస్టర్లు కుపనో, పి. ఆర్. జరూచ, డాక్టరు కె. బి. బరూచగార్లపై బార్ కౌన్సిలు చట్టమును సవరించి చర్య గైకొనవలెనని యర్సు అడ్వకేటు జనరలు సర్ జంషెడ్ కంగగారు హైకోర్టులో కేసు దాఖలుచేసిరి. బారిస్టర్లు నిర్దోషులని న్యాయమూర్తులు తీర్పుచెప్పిరి. సర్ కంగగారు అడ్వకేటు-జనరలుగా నున్నప్పుడు ప్రివీకౌన్సిలు అపీలునకు హైకోర్టు అనుమతి కోరియుండిరి. ప్రస్తుతము వీరి ఉద్యోగకాలపరిమితి పూర్తియైనది. అందుచే వీరు వ్యక్తిపరముగా అపీలుచేశారు. హైకోర్టువారి తీర్పుపై వ్యక్తిపరముగా ఎవరైనా ప్రివీకౌన్సిలు అపీలుచేయవచ్చునా అనునదియే ప్రశ్న. సర్ కంగగారి అపీలునకు ఆక్షేపణలేమీ లేవని మన్గురు బారిస్టర్లు తమతరపున వాదించు లండన్ న్యాయవాదులను కోరిరి.

(ఆ. ప్రె. స్పె.)

భారతదేశములో రజతోత్సవములు

సార్వభౌమునకు అమితసంతోషము కలుగుట

సిమ్లా, మే 12:—

అనేకు హిమాచలపర్యంతము భారతదేశములో రజతోత్సవములు జరిగినవని తెలిసి జార్జి చక్రవర్తి చాల సంతోషించెను. వ్యక్తులును, సంస్థలును రజతోత్సవ శుభసమయమున నిచ్చిన అసంఖ్యాకములగు సందేశములు వారికి సంతృప్తి చేకూర్చినవి.

బెంగాల్ గవర్నరు తంతి సార్వభౌముని ప్రత్యుత్తరము

రజతోత్సవ శుభసమయమున బెంగాల్ గవర్నరు సార్వభౌమునికి ఈ క్రిందిసందేశమునందజేసెను:— మీ రజతోత్సవము ఈ రాష్ట్రమునందంతట నత్యంతవైభవముగా జరుగుచున్న ఈ శుభసమయమున మీకును, మీ దేవికిని మా ప్రేమపూర్వకములును, భక్తిపూర్వకములును, అనురాగపూర్వకములునైన ఆశీస్సులనంపుచున్నాము. దీనికి ప్రత్యుత్తరముగా సార్వభౌమునివద్దనుండి ఈక్రిందిసందేశము బెంగాల్ గవర్నరుకు వచ్చినది.

నా రజతోత్సవసమయమున మీరుపంపిన ఆశీస్సులును, అభినందనములును చేరినవి. వానికి నేనత్యంతము కృతజ్ఞుడను. (అ. ప్రె.)

గవర్నరుజనరలు ఎజెంటుగారివిందు రజతోత్సవ పతకముల బహూకరణము

క్వెట్టా, మే 11:—

బెలుచిస్థానవందలి గవర్నరు జనరలు ఏజంటు నేడు మధ్యాహ్నము క్వెట్టా రెసిడెన్సీలో సార్వభౌముని రజతోత్సవ గౌరవార్థమై విందుచేసిరి. 800 మంది ఆహ్వానింపబడిరి. వీరిలో సివిల్, మిలిటరీ ఉద్యోగీయులును, వారి భార్యలును, క్వెట్టా పౌరప్రముఖులును విచ్చేసిరి. గవర్నరు జనరల్ ఏజంటుగారు రజతోత్సవ పతకములను బహూకరించిరి. (అ. ప్రెస్.)

కీ॥ శే॥ సర్ కెఁడల్‌గారు

ప్రభుత్వమువారి సానుభూతి

సైనిటాల్, మే 11:—

మోటారు ప్రమాదమువలన పరమపదము పొందిన సర్ చార్లెస్ కెఁడల్‌గారి కుటుంబమునకు ప్రభుత్వమువారు సానుభూతిని దెల్లడించుచు అసాధారణ గజెటు ప్రకటన గావించిరి. రాష్ట్రమున సమర్థుడగు ఉద్యోగి అకాలమరణమువాత జడినందున ప్రభుత్వమువారు సంతాపమును దెల్లడించిరి.

ప్రమాద వివరములను కనుగొనుటకు పోలీసు సూపరింటెండెంటు చార్లెస్‌గారు నేడు ప్రమాదము తటస్థించిన ప్రాంతమునకు వెళ్లిరి. మూలతిరుగుడులో మోటారు కాపుకు ఎదురుగా లారీ వచ్చినది. ప్రమాదము ఎందులకు తటస్థించినది పోలీసువారు కనిపెట్టలేదు. బాగుగ మోటారులో ప్రయాణము చేయుచున్న ముగ్గురిలో ఇద్దరు మరణించిరి. మూడోవాడు ప్రాణాపాయస్థితియందున్నాడు. అందుచే నిజస్థితి బైటపడుటకు వీలులేకున్నది. పోలీసు విచారణ జరుగుచున్నది.

హైకోర్టువారి సానుభూతి

అలహాబాదు, మే 11:—

నేటి ఉదయము హైకోర్టులో ప్రధానన్యాయమూర్తి, న్యాయవాదులు సమావేశమై సర్ చార్లెస్ కెఁడల్‌గారి దుర్మరణమునకు సంతాపమును దెల్లడించిరి. వీరిభార్యకు, కుటుంబమునకు యోచార్పు సందేశమును పంపిరి. వీరి గౌరవార్థము కోర్టులన్నియు మూయబడినవి. (అ. ప్రె.)

ఏజన్సీ ఉత్కళ సమావేశము

ధారకోట రాజాసాహెబ్‌గారి అధ్యక్షత

విశాఖపట్టణము, మే 11:—

ఏజన్సీ ఉత్కళ మూడవ సమావేశము నేటి ఉదయము ధారకోట రాజాసాహెబ్ గారి అధ్యక్షతను జరిగినది. ఒరిస్సాలోని వివిధప్రాంతములనుండియు, ఏజన్సీ ప్రాంతములనుండియు పలువురు ప్రతినిధులు విచ్చేసిరి. ఉత్కళసమాజ అధ్యక్షు డగు విద్యాధరసింగు, న్యూ ఒరిస్సా సంపాదకుడు యస్. బి. రాధ, విశ్వనాథదాసు, హరిహరమిశ్రా, బలిభద్ర సమంతరాయి, సమాజ సంపాదకుడు పండిత లింగరాజమిశ్ర, ఆచార్య హరిహరదాస, యం. యస్. పనికర్ గార్లు సభకు హాజరైరి. ఆహ్వానసంఘాధ్యక్షుడగు బాబా కృష్ణ పాత్రోగారు ప్రోత్సహమున సంతోషమును వెల్లడించుచు, పరిహద్దు విషయమై ఆంధ్రులు చేయుచున్న ఆందోళన కూడదని స్పష్టపరచిరి. ఒరిస్సాకు చెందిన కొన్ని ప్రాంతములను మద్రాసు రాష్ట్రములోను, మిద్నాపూరులోను చేర్చబడియుండుట వీరికి నచ్చలేదు. ఒరిస్సాకు సంబంధించిన సమస్యల నన్నిటిని పరిష్కారము చేయుటకు వివిధ పక్షములవారు కలసి మెలసి కృషి సలుపవలెనని కోరుచు వీరు ప్రతినిధులను ఆహ్వానించిరి. (అ. ప్రె.)

జర్మనుశిల్పకారుని అరెస్టు

డచ్చి జర్మనుప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరములు

హేగు, మే 11:—

హాలండులో శరణుజొచ్చిన జర్మనుశిల్పకారుడు గటిజేటు అనువాతనిని హెంజీలోదగ్గర డచ్చి రూఢవారితో ఎత్తుకోబడెననియు, అపిదమ ఆతడు అరెస్టుచేయబడెననియు, తెలియవస్తున్నయది. ఈవిషయమై డచ్చిప్రభుత్వమువారు తెలింపగా ఆతనిని విడుదలజేసి హాలండునకు పోనిచ్చెదమని జర్మనుప్రభుత్వమువారు ప్రత్యుత్తరం బిడిరి. (రూటరు)

జకోస్లావికా ఆక్రమణ

(:o:)

జర్మనీ కందజేయుట

బెర్లిన్, మే 11:—

జెక్ రాష్ట్రములో ఎత్తుకోబోబడిన జర్మను వ్యక్తిని గూర్చి జకోస్లావికా ప్రభుత్వమువారు తమ ఆక్షేపణను జర్మనుప్రభుత్వమునకందజేసిరి. ఈవిషయమును మధ్యవర్తిపరిష్కారము గావలెననిరి. (రూటరు)

గ్రీకు విప్లవకారులు

మరణదండన విధింపబడుట

ఏథెన్సు, మే 11:—

ఇటీవల గ్రీకువిప్లవములో పాల్గొన్న విప్లవకారులకు తాకాదళాధికారులకు మొదట మరణదండనను విధించిరి. ఇంకొక 81 మంది విదేశములకు పారి అయిరి. వారికికూడ మరణదండనను విధించిరి. (రూటరు)

ఇద్దరి మరణదండన యావజ్జీవశిక్షగ మార్చబడుట

ఏథెన్సు, మే 11:—

గ్రీకువిప్లవమున పాల్గొన్న విప్లవకారులలో ఇద్దరు నావికాదళాధికారులకు మొదట మరణదండన విధించబడెను. వీరిద్దరును విచారణసమయమున హాజరగుటచే వారిమరణదండనను యావజ్జీవశిక్షగ మార్చిరి. (రూటరు)

అంతర్జాతీయ మోటారుబండ్ల సంఘసభ

హిట్లరు 20 రాజ్యముల ప్రతినిధులను ఆహ్వానించుట

బెర్లిన్, మే 12:—

ఈసంవత్సరము అంతర్జాతీయ మోటారుబండ్ల సంఘసభకు 20 రాజ్యములనుండి ప్రతినిధులు వచ్చిరి. హిట్లరువారి నాహ్వానించెను. బ్రిటను నుండికూడ ప్రతినిధివచ్చెను. ఈపరిణతకాలములో మోటారుబండ్లు కూడ తెగల విశేషముల నంతరింప చేయుటకు ఉపకరించుననియు మానవకోటికవి వరప్రసాద మనియు హిట్లరుగారనిరి. (రూటరు)

న్యూజిలాండుకు జాతీయ ప్రభుత్వము

వెల్లింగ్టను, మే 12—

న్యూజిల్యాండులో బలాఢ్యమగు రాజకీయపక్షములవారు ఏకమై జాతీయప్రభుత్వము నేర్పరచెదరని సూచింపబడెను. రాబోవు ఎన్నికలలో నీర్రాత్త పక్షమువారు జాతీయపక్ష అభ్యర్థులుగ పోటీపడెదరు. (రూటరు)

సార్వభౌముని రజతోత్సవములు

లండనులో అపూర్వ అద్భుతదృశ్యములు

లండను వెస్టెండు ప్రాంతమున 70 వేల విద్యార్థులు మూగుట

సార్వభౌమునికి బెంగాల్‌గవర్నరు తంతి-సార్వభౌముని ప్రత్యుత్తరము

లండన్, మే 11:—

సార్వభౌమ దంపతులు అధికారరీత్యా లండను మహానగరమునందలి ఉత్తరభాగమున నూరేళ్లు చుండగా కన్నులారగాంచి యానందించుటకు నేడు మధ్యాహ్నము 70 వేల విద్యార్థులు వెస్టెండు ప్రాంతమునకు మూగిరి. నేడు లండనులో జరిగినంత వైభవముగా ఈ వారమురోజులలో నెన్నడును ఉత్సవములు జరిగియుండలేదనిన నతిశయోక్తి కాదేరడు. శ్రీవారి కోర్కెను శిరసావహించి మాల్ ప్రక్కనున్న కాలిబాటలను విక్రాంతిస్థానములను, కాన్‌స్టిట్యూషనల్ హిల్లున్ను, గ్రీన్‌పార్కున్ను సెంట్ జేమ్స్ పార్కున్ను బడిపిల్లల యుపయోగమునకై ప్రత్యేకింపబడియుండెను. రాజభవనమును బ్రిటిషోం ప్యాలెస్ చేరుటకు ఈ బడిపిల్లల నందరిని జాగ్రత్తగా పిలుచుకొని పోవుటకు నాలుగు వేలమంది ఉపాధ్యాయులు సెలవులో జైనము వచ్చియుండిరి. రాజశకటము దృష్టిగోచరమైనంతనే యిరుకలాలకుండ చేరియున్న జనసమూహము ఆనందపారవశ్యమున కేకలువేసిరి. ఈ యుత్సాహమునుచే రాజదంపతులకు మితిలేని సంతోషము కలిగినట్లు వారి ముఖలక్షణములవలన గానవచ్చెను. రాజశకటము హైడ్‌పార్కులో నాగెను. అచ్చట జెలీలో ప్రభువు ప్రతి ఉద్యోగస్థుల ప్రతినిధులను, యువజన, మహిళా జనసంస్థల ప్రతినిధులను రాజదంపతుల కెరుకపరిచెను. ఉత్తరలండను పేటలయందలి 8 మంది మేయర్లు మార్లిబోన్ పురమందిరములో సార్వభౌమ దంపతులకు వినతిపత్రములు సమర్పించిరి. ఈ ఉత్సవములలో వేల్సు, స్కాట్లాండు, ఉత్తర ఐర్లాండుకూడ చేరెను. యువరాజు కార్డిఫ్‌నగరము నెళ్లినప్పుడును, యార్కు ప్రభు దంపతులు ఎడింబరోనగరము వెళ్లినప్పుడు గ్లస్టర్ ప్రభువు సిల్ఫాస్టునగరము వెళ్లినప్పుడును రాజుగారు స్వయముగా వచ్చినట్లే ప్రజలు సంతోషించి, ఆహ్వానించి, సత్కరించిరి. రజతోత్సవముకై లండను రాజమార్గములలో నేడు చేరినంతమంది యిదివర కెన్నడును చేరియుండలేదు. బకింహాం ప్యాలెస్ వెలుపల 2,50,000 ప్రజలు సమావేశమైనట్లు అంచనా వేయబడెను; రాజభవనమునకు మైళ్లపర్యంతము నేలయీనినట్లుండెను. ప్రజల ఆనందవారవశ్యమున కేకలువేయగా రాత్రి 9-30 గంటలకు రాజదంపతులు వసారాలోనికి వచ్చి రాజదర్శన కాంక్షులైన యసంఖ్యాక ప్రజలకు తమ ముఖపంక్తిజములను జూపిరి. వారు వసారాలో నిలుచుచుండి 7 నిమిషములపాటు తమచేతులు విసరుచుండిరి. రాజదంపతులు వసారాలో కనబడగా ప్రజలుమందునకు నెట్టుకొనగా చాలమందినలిగి మూర్ఛిల్లిరి. బకింహాం ప్యాలెసుపై విద్యుద్దీపకాంతులకిమీద బరపబడవనియు, ముందెప్పుడును రాజదంపతులు వసారాలోనికి వచ్చి దర్శనమొసంగరనియు ప్రకటింపబడుటచే యింతమంది ప్రజలు నేడు చేరిరి.

అంగ్ల దేశమునందంతటను దేవళములలో ప్రార్థనలు జరిగెను. బకింహాం ప్యాలెసునందలి దేవళములో రాజదంపతులు ప్రార్థనలుచేసిరి. హైడ్‌పార్కులో జరిగిన ప్రార్థనలకు లక్షమంది ప్రజలు వచ్చిరి. ఈసమయమున కెనడా, న్యూజిలెండు, ఆస్ట్రేలియా, ఇండియా, దక్షిణ ఆఫ్రికా దేశము ప్రతినిధులు వచ్చియుండిరి.

500 మంది మూర్ఛిల్లుట

జనసమ్మర్దముచే 500 మందికి పైగా ప్రజలు మూర్ఛిల్లిరి. క్వీన్ విక్టోరియా మెమోరియల్ ఎమర్జెన్సీ ఆంబులెన్సు స్టేషనులో వారికి చికిత్స చేయబడెను. 12 మంది ఆసుపత్రిలో నుంచబడిరి. ఒక స్త్రీకి ప్రక్క ఎముకలు నలిగిపోయెను. రాజదంపతులు వసారాలోనికి వచ్చినప్పుడు ప్రజలు మందుకు నెట్టుకొనినప్పుడు ఈ స్త్రీకి దెబ్బలు తగిలెను. భరనములపై దీపకాంతులు బరపబడినట్లయి జెల్ల ప్రజలు విపరీతముగా నుమిగూడియుండిరి. సెంట్ జేమ్సుపార్కులో విద్యుద్దీపకాంతులతలవ వృక్షముల తాగుల్మములు, విచిత్రశోభ గలిగి యుండెను. పిక్కడిల్లీలో దృశ్యముచూడ వేడుకయై యుండెను అర్ధరాత్రి సమయమున ట్రఫాల్‌గరుచౌక్కు నందలి దృశ్యముమనోహరమైయొప్పెను. నృత్తగీత వినోదములతో నొప్పియున్న తత్సంబంధము రంభా మేనకా తిలోత్తమల నాట్యసంగీతములచే నొప్పునింద్రసభను బురుడించుచుండెను. ఇట్లు ప్రజలు అర్ధరాత్రము మించువరకు నుండి క్రమక్రమముగా వెళ్లిపోయిరి. (రూటరు)

అమూల్యమగు పట్టము దొంగిలించబడుట

తిరుగ దొరుకుట

సెంటు, మే 11:—

నిరుడు సెంటులో అమూల్యమగుచిత్రపు చట్టములో అమర్చబడిన పటమును ఏప్రిల్‌లో ఎవరు దొంగిలించిరి. సెంటుబ్యాథన్ దేవళములో ఇయ్యది అమర్చబడెనా అయ్యది మరల నెమ్మదిగ దేవళములోనే ఉంచబడెను. సెంటుజాన్ చిత్తరువొకటియు న్యాయమూర్తులపట మొకటియు అచట్టములో అమర్చబడియుండెను. న్యాయమూర్తులపటము కన్పించలేదు. సెంటు జానుపటమే యున్నది. ఈదొంగతనము చేసినవ్యక్తి చనిపోయెను. ఆతడు బెల్జియము వ్యక్తిగ నిర్ణయించబడెను. ఇంకను న్యాయమూర్తిపటము బెల్జియములోనే ఉన్నదని బెల్జియము అధికారులు నమ్ముచున్నారు. దానినిట్టి ఇచ్చినవారికి బహుమతి నిచ్చెదమనిరి. (రూటరు)

మాల్టా గవర్నరు

పొత్తికడుపు శస్త్రచికిత్స

మాల్టా, మే 12:—

మాల్టాగవర్నరు సర్ జేమిడ్ క్యాంబెలుగారికి పొత్తికడుపు బాధగానుండుటచే వారిని ఆస్పత్రికి గొంపోయిరి. నేడాతనికి శస్త్రచికిత్సను గావించెదరు. (రూటరు)

పాటియాలా మహారాజుగారు

స్వమాతృవివాహము తప్పిపోయినది

పారిసు, మే 12:—

తనకూతురువివాహము బాల్యారుమహారాజా రాణిగారి కుమారునికిచ్చి చేయదలచినది తప్పిపోయినదని పాటియాలా మహారాజాగారు రూటరువిలేఖరికి జెలిసిరి. కారణము లడుగగ వేరొక ప్రకటన గావింతు మని ప్రధానమంత్రి జెలిపెను. (రూటరు)

న్యూ సవుత్వేల్సు ఎన్నికలు

ప్రభుత్వవిజయము

సిడ్నీ, మే 11:—

న్యూసవుత్వేల్సు ఎన్నికలలో ప్రభుత్వమే గెల్చెను. కాని మునుపటివలె అంత ఎక్కువ బలము లేదు. కార్మికపక్షము తరఫున ప్రాతఃప్రధానామాత్యుడు ల్యాంగుగారు నాయకత్వమును వహించిరి. కార్మికపక్షము ఆసంస్థానములను గెల్చెను.

	(స్థానములు)
యునైటెడ్ ఆస్ట్రేలియాపక్షము	35
కంట్రీపక్షము	22
స్టేటు కార్మికపక్షము	30
సందేహము	3

న్యూమాన్, హాకిన్సు శవములు దొరకుట

తలవనితలంపుగ కొందరు అరబ్బీ ఆశ్వికులు న్యూమాన్ హాకిన్సుగార్ల శవములను ప్రాతఃకాలమే తెచ్చి రైలుస్టేషనులో అందరకును కన్పించు స్థలములో నుంచిరట. అరబ్బులసాంప్రదాయమున నపరింది ఈఅశ్వికులు గాలిలో తుపాకులను త్రేల్చి పడిపోయిరి. ఆ పిదప ఈశవములను బ్రిటిషుసైనికస్థేమాభయంబు పూర్చిరి. నిండు సైనికమర్యాదలుజరిగెను. (రూటరు)

పోలెండువీరుని మరణము

యుద్ధమంత్రి పిల్సుడాస్కీగారు

పోలెండు స్వాతంత్ర్యోద్యమ నాయకుడు

వార్సా, మే 12:—

పిల్సుడాస్కీగారు నిన్నరాత్రి 9-30 గంటలకు చనిపోయిరి.

పోలెండుదేశ ప్రభుత్వమునకు నడపుచు పేరునకు యుద్ధశాఖామంత్రియే యైనను డిక్టేటరువలె పనిచేయుచుండిన 67 సం॥ వృద్ధుడగు యీతడు యుద్ధమునందును పోలెండు స్వాతంత్ర్యమునకై పాటుబడిన నాయకశ్రేష్ఠులలో నొకడు. 1426 సం॥ వీరిచర్య చరిత్రాత్మకమైనది. అపుడు వీరు సాధించిన కార్యమునుయొక్క వార్షికోత్సవము నేడు జరుగుచున్నది.

వీరు జబ్బుగనున్నట్లు కొంతకాలమునుండి ప్రకటింపబడుచుండెను. కాని ఈడెనుగారు బ్రిటిషు ప్రభుత్వకార్యదర్శి వచ్చినపుడు వారితో మాటాడగల్గిరి. ఫ్రెంచి మంత్రి లావెలుగారు 8వ తేదీన వచ్చినపుడు లేవలేకుండిరి. అందువే మాట్లాడలేదు. వీరు మూత్రకోశపు జబ్బుచే బాధపడుచుండిరి.

ప్రభుత్వమునకు చిక్కులేదు

పిల్సుడిస్కీగారి మరణవార్త తెలియగనే మంత్రివర్గము సమావేశమయి, పిల్సుడిస్కీగారి అంతరంగిక మిత్రులలో నొకరగు జనరలు రైదు జిసుమిగ్లిగారిని, పిల్సుడిస్కీగారిస్థానే సేనల ఇన స్పెక్టరు జనరలుగ నియమించిరి. ఇప్పటికి ప్రభుత్వనిర్ణయము లేవియు పిల్సుడిస్కీగారి ఆలోచనలేనిది జరుగకుండెను, యిపుడు వారు లేకపోవుటవలన ప్రభుత్వమునకు చిక్కులేమియు నుండవనియే తలంపవచ్చును. వారు నియమించిన మిత్రులు మరికొందరే నూతన రాజ్యాంగమునకు అధ్యక్షుడుగనున్నాడు. అధ్యక్షునకు చాల అధికారము లొసంగబడెను. పిల్సుడిస్కీగారు కడుపులో గాయమయి రక్తస్రావము వలన చనిపోయిరి.

పిల్సుడిస్కీగారు అన్ని పక్షములవారు చేరియున్న మంత్రివర్గము నేర్పాటుచేసి స్థాపించిన ప్రభుత్వ వర్గమునకు అధికారము శాశ్వతముగ నుండునట్లు ఏర్పాటులు చేయబడినవి. ఇతర దేశములు సంబంధము విషయమునగూడ పోలెండు సురక్షితముగనున్నది. జర్మనుతో పదేండ్లవరకు సంధిచేసుకొనెను. రష్యాతో సంధిచేసుకొనెను ఫ్రాంసు-పోలెండు ఒడంబడిక యింకను అమలు నందున్నది.

బెర్లిను, మే 13:—

పిల్సుడిస్కీగారిచావు యిచట రాజకీయ రంగములందు ఆశ్చర్యము కలిగించెను. కాని పోలండు-జర్మను పక్షత్రయ దీనివలన యేమియు భంగము కలుగక, పదేండ్ల ఒడంబడిక దేశపరిస్థితులను పరిశీలించి యున్నదిగాని ప్రత్యేక వ్యక్తుల ననుసరించి కాదనియు అనుకొనుచున్నారు. (రూటరు)

వార్సా, మే 13:—

తన కాయకష్టమువలన దేశదార్ఢ్యమును పెంపొందించి, తన తెలివితేటలవల్లను, మహాగాంభీర్యములను పోలీసు జాతినుద్ధరించిన యీ మహాత్ముని వంటివాడు మనదేశ చరిత్రలో వేరొకడు లేడు. ఆతడు విడచిన కార్యములను జయప్రదముగ నెరవేర్తుముగాక" అని పోలెండు అధ్యక్షుడగు మోస్కీగారు నేడు దేశమందంతటను బ్రాడుకాస్టు సందేశము ప్రకటించెను.

పిల్సుడిస్కీగారు చనిపోయినపుడు ఆఖరు సమయమున మంత్రులందరు వారిచెంతనుండిరి. ఆస్థేబాధిపడలేదు. యుద్ధమంత్రిపదవి తాత్కాలికముగ జనరలుకాజి జ్యోకిగారు స్వీకరించిరి. వినోదప్రదర్శనశాల లన్నియు మూసివేయవలెననియు, రేడియోకార్యక్రమము నిలిపివేయవలెననియు ప్రభుత్వమువారు శాసనజేశిరి.

హిట్లరు సందేశము

బెర్లిను 13:—పోలెండు మంత్రుని గోల్పోయెను, నూతన జర్మనీని బాగుగ యెరిగిన మిత్రుని జర్మనీ గోల్పోయెనని, జర్మను ప్రభుత్వమువారు తగచదువున్నారు. హిట్లరుగారు సాక్సీకారికి పరామర్శవార్త తంతిమూలమున బంపిరి. (రూటరు)

సుబాశ్చంద్రబోసు గారు

స్వస్థతగాంచుట

వియన్నా, మే 12:—

మొదట అనుకొన్నంత సాంఘికముగ గాకపొంచెము నెమ్మదిగ సుబాశ్చంద్రబోసుగారు స్వస్థత గాంచుచున్నారు. శస్త్రచికిత్సాంతర అపాయము ఇంకను పోలేదు. ఇంకను కొంతకాలము ఆస్పత్రిలో ఉండవలసి యున్నది. (రూటరు)

క్వీన్సుల్యాండు ఎన్నికలు

బ్రిస్బేను, మే 11:—

క్వీన్సుల్యాండు ఎన్నికలలో కార్మికపక్షము వారికి ఎక్కువ బలము లభించెను. బార్డకొన్సర్వేటిగారు ఈ పక్షమునకు నాయకత్వమును వహించిరి. కార్మికపక్షమునకు 45 వ జాతీయపక్షమునకు 17 స్థానములు నూతన శాసనసభలో లభించెను. (రూటరు.)

ఆస్ట్రియా ఇటలీ సంభాషణలు

డా॥ షూష్నిగు, ముసోలినిగార్ల సమావేశము

తిరిగి రాజుగారి అధికారము

ఫ్లారెన్సు, మే 11:—

ముస్సోలోని (ఇటలీని యంత) డా॥ షూష్నిగు (ఆస్ట్రియా ఛాన్సలరు) గార్ల సమావేశము రెండు గంటలు జరిగెను. తరువాత చెలువడిన ప్రకటన ప్రకారము ఇరువురు పూర్తిగ ఏకీభవించినట్లు తెలియుచున్నది.

డా॥ షూష్నిగుగారు
ఆస్ట్రియా ఛాన్సలరు

ఆస్ట్రియా ప్రభుత్వాధికారమును స్థిరమొనర్పుట, నాజి ప్రచారము వలనగల ముప్పును గూర్చి చర్చించిరనియు, రోములో జరుగునుడాన్యూబియను సభయందు ఆస్ట్రియా స్వాతంత్ర్యముతో జోక్యము కలిగించుకొనకుండ జూచుట ఆస్ట్రియా, హంగరీ, బల్గేరియా రాజ్యముల ఆయుధములు పెంచుటను గూర్చి యనును చర్చించిరని తెలియుచున్నది.

లావెలు-షెక్కు సంభాషణలు ముగిసిన పిమ్మట ప్రకటింపబడిన ప్రకటనవలన మున్ముందు ఫ్రాంకో-పోలీసు సంబంధమెట్లుండునో తెలియుటలేదు. ఉభయులు తమ అభిప్రాయములకు స్పష్టముగ తెలుపుకొనిరనియు, శాంతి స్థాపనకై ఉభయులకలిసి పనిచేయుట అవసరమనియు, యూరోపుదేశములన్నియు సఖ్యతగ నుండుట మంచిదని గుర్తింపబడినదనియు తెలుపబడెను. ఫ్రాంసు-పోలెండు సఖ్యత సమసరించి యూరోపులో సఖ్యత పెంపొందుటకు తాము తమచేతనైన సేవచేయ సిద్ధముగనున్నట్లు మంత్రులిరువురు తెలియజేసిరి.

పోలండు నిరుత్సాహము

లావెలుగారు నేడు పోలెండు ప్రభుత్వముతో జరిపిన సంభాషణలు మిత్రభావముతోనే జరిగినవి కాని, పోలెండు అంత ఉత్సాహ మనుపరుచలేదు. లావెలుగారు ప్రధానమంత్రి స్లావెకుగారిని, అధ్యక్షుడు మాస్కియోకిగార్లను వేరు వేరుగ చూచిరి.

విదేశశాఖమంత్రి షెక్కుగారితో నేడుదయము సంభాషణలు ప్రారంభించిరి, మధ్యాహ్నమంతయు జరిగెను. సంభాషణలు ఎంతవరకు జరిగినవో ప్రకటింపబడలేదు. ఫ్రాంసు-రష్యా సంధిని గూర్చి బోధపరుచుట లావెలుగారికి కొంచెము కష్టమయినదని తెలియుచున్నది. సంభాషణలు మిత్రత్వముతోనే సూచించుచున్నను పోలెండు మాత్రము మధ్య యూరోపాదేశముల ఒడంబడికలో అంతమొందనట్లే ఎంచుచున్నదని పెద్దలనుకొనుచున్నారు.

లావెలుగారిని చంపు యత్నములు జరుగుచున్నవని ఫ్రెంచి రహస్యపు పోలీసువారు తెలిపినందున పోలీసువారు అమితముగ శ్రద్ధవహించిరి. (రూటరు)

బాల్కను రాజ్యముల సభ

యుగాస్లావియాను సంతృప్తిపరచు యత్నము

బుకారెస్టు, మే 12:—

బాల్కను రాజ్యముల ఒడంబడికనుగూర్చిన సభ నిన్నరాత్రి ముగిసినది. ప్రకటన ఏమియు వెలువడలేదు. ఆస్ట్రియా, హంగేరియా, బల్గేరియా దేశములు ఆయుధముల పెంచుటనుగూర్చి అనుమానము తొలగించుటకుచాల పాటుపడినట్లు తెలియుచున్నది. బ్రిటన: ఫ్రాంసు, ఇటలీదేశముల సమస్టివర్గమునకు యుగోస్లావియా కన్న యితర దేశములు దొక్కుడు సంసిద్ధముగ నున్నవి.

యుగోస్లావియా ప్రధాని యనితిచిగారు త్వరలో మాస్కోలోనిగారిని చూడబోవుదురు. లిలిలు ఎటాంటి ఒడంబడిక కాపాడుకొన్న దేశములతో ఇటలీకి యెక్కువసంబంధ మేర్పడవలసియున్నారు. (రూటరు)

బాల్కన్‌మిత్రమండలిసభ

హాప్సుబర్గులు రాజ్యమునకు వచ్చువిషయము

బుకారెస్టు, మే 12:—

హాప్సుబర్గులు మరల రాజ్యమునకు వచ్చువిషయమై బాల్కన్‌మిత్రమండలిసభలో రుమేనియా, యుగోస్లావియా గ్రీసు, తర్కీ ప్రతినిధులు ఒకే విధానమును అవలంబించుటకు నిశ్చయించిరని తెలియుచున్నది. (రూటరు)

ఫ్రాంసు-పోలెండు సంభాషణలు

రష్యాతో సంధి పోలెండునకు నష్టముకాదు

పోలెండు ఎక్కువ ఉత్సాహము జూపలేదు

వార్సా, మే 11.—

ఫ్రాంసు-పోలెండు సంభాషణలు ముగిసినవి ఫ్రెంచి మంత్రి లావెలుగారు నేడు మాస్కోకు వెడలిరి. అచట మూడు రోజులుండురు.

బెకుగారు
పోలెండు విదేశాంగమంత్రి

మతప్రచారకుని హత్య

వివరములు

బారిసాల్, మే 12:—

మతప్రచారకుడు హ్యూలెట్‌గారు రజతోత్సవమును చూచివచ్చి 7 తేది రాత్రి తనగదిలో పరుండెను. గదిలో ఇనుపపెట్టెగలదు. 8 తేది ఉదయము వీని సేవకుడు వచ్చి చూచుసరికి యజమానునిమెడ కుడిచెవినుండి ఎడమచెవివరకు కోసివేయబడి యుండెను. దోమతెర చిరిగిపోయినది. ఇనుపపెట్టె తాళము చెవి వీనాటిరాత్రి హ్యూలెట్‌గారివద్ద లేదు. డబ్బేమిపోలేదు. శవముప్రక్క ఆయుధ మేమిలేదు. హత్యజరిగియుండునని తలంచుచున్నారు. ఇంతవరకు 6 గురిని అరెస్టుచేసిరి. (అ. ప్రెస్సు.)

హేగు అంతర్జాతీయ న్యాయస్థానము: ఒక సవరణ

మే 10 తేది కీర్లనుండి పంపినవార్తలో సర్ యస్. యస్. సర్కారు, సర్ హెరాల్డుపర్షియను, సర్ తేజబహదూరు సప్రూ, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగార్లు హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో కొలువునం దుండువారిని ఎన్నుకొనుటకుగాను భారతదేశ జాతీయపక్షము నుండి నియమింపబడిరని తెలియజేయబడెను. అది పొరబాటు. హేగ్‌లోని అంతర్జాతీయ కోర్టులో కొలువునం దుండువారిని ఎన్నుకొనుటగాను భారతదేశ జాతీయ పక్షము నేర్పాటు చేయుటకు వీరు నియమింపబడిరని యుండవలెను. (అ. ప్రె.)

దక్షిణ తిరువాన్కూరులో మలేరియా

తిరువనంతపురము, మే 10:—

దక్షిణ తిరువాన్కూరులో మలేరియాచేత బాధపడుచు ప్రభుత్వమువారు నెలకొల్పిన చికిత్సాలయములలో చికిత్సచేసికొనుచున్న బీదలకు మోదనలను ఇచ్చుటకై తిరువాన్కూరి ప్రభుత్వమువారు రూ. 2,000 లను మంజూరుచేసిరి. స్థానికాధికారులను గ్రామ పెద్దలను సెంట్రల్ రిలీఫ్ కమిటీవారును యీకార్యములను కొనసాగించుచున్నారు.

మలేరియా తలఱాపిన నాటినుండి మే నెల 4 వతేదివరకు 12400 మందికి యీవ్యాధిసంభవించినది. ఈ వ్యాధి యింత అధికముగ వ్యాపించుటచేత అప్రాంతమున అనేక చికిత్సాలయములు స్థాపింపబడినవి. ఒక మైలునకు ఒక చికిత్సాస్థలము కూడ నెయ్యాటింకరా తాలూకాలో ఏర్పరచబడినది.

ఈ వ్యాధిని అరికట్టుటకై ఆరోగ్యశాఖాంగ పుడైరెక్టరుగారే చర్యతీసుకొనుచున్నారు. నెయ్యాటింకరావద్దనుండు మెడికల్ ఆఫీసరుగారు జరుగుచున్న పనులను తనిఖీ చేయుచున్నారు. పదునాల్గురు పనివారి సహాయముతో యిరువురు సబ్ అసిస్టాంటు వర్జనులను, ఒక రిచర్డు అసిస్టాంటుగారును యీ పనికై ప్రత్యేకముగ నియమింపబడియున్నారు. వీరిప్రయత్నములకు ఫలితముగ వ్యాధి తగ్గుదలజూపినది అని ఆరోగ్యశాఖాంగము వారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె.)

పార్టీ కలహము

16 మంది గాయపడుట

కరాచీ, మే 11:—

కరాచీకి 10 మైళ్ల దూరమునందున్న మలీర్ అను గ్రామమున మహమ్మదీయులలో రెండు పార్టీలవారికి చాలకాలము నుండి సంస్పర్ధలు గలవు. వీరు కలహించిరి. లాఠీలను ప్రయోగించిరి. 16 మంది గాయపడిరి. వీరిలో నలుగురు ప్రాణాపాయ స్థితియందున్నారు. వీరిని ఆసుపత్రి చేర్చిరి. అక్కడికి పోలీసువారు వెళ్లిరి. (అ. ప్రె.)

కలకత్తాలో ఎండ వేడిమి

110 డిగ్రీలు

కలకత్తా, మే 11:—

ఇంతవరకు ఎప్పుడులేని ఎండవేడిమి కొలది దినములనుండి కలకత్తాలో గలదు. నేడు ఆలిపూరులో 108, బాబజారులో 110 డిగ్రీలు ఎండ వేడిమి గలదు. ఆలిపూరులో ఈసం॥ ఇదే ఎక్కువ వేడిమి. బాబజారులో 5 సం॥నుండి ఇంతవరకు ఇంతవేడిమి లేదు. నగరమున చాలమందికి వడదెబ్బ తగిలినది. చుట్టుప్రక్కల గ్రామములలో పంటలు నాశనమైనవని తెలియుచున్నది. (అ. ప్రె. స్పె)

5000 మంది నిరుద్యోగులు

మిల్లును మూనివేసినందున

కలకత్తా, మే 13:—

శరోరాం మిల్లు అధికారులు తమ పనివాండ్రకు "వార్ బోనస్" యిచ్చుచుండిరి. ఈమధ్యనే కొందరు నిరుద్యోగులు "వార్ బోనసు" అవసరము లేక పనిచేసెదమనిరాగా 500 మందిని అధికారులు చేర్చుకొనిరి. అప్పటినుండి అందరికి "వార్ బోనస్" లేకుండచేసిరి. ఇందులకు సమ్మెరంపని పనివాండ్రు సమ్మెకట్టిరి. ఆ మిల్లు అధికారులు మిల్లులను మూనివేసిరి. 5000 మంది పనివాండ్రు నిరుద్యోగులైరి. శాంతముగా నున్నారు. (అ. ప్రె. స్పె)

మద్రాసు విశ్వవిద్యాలయము

ఇటీవలు జరిగిన యీ క్రింది పరీక్షలలో దిగువ పేర్కొనబడిన రిజిస్టరు సంఖ్యలవారు ఉత్తీర్ణులైరి.

బి. ఏ. (ఆనర్సు) డిగ్రీ కడపటిపరీక్ష

బ్రాంచి 1 గణితశాస్త్రము.

1 వ తరగతి : 1 3 to 7 10 to 12 19 28 33 37 43 135 161 186 189 192.

2 వ తరగతి : 2 17 35 36 158 159 162 164 to 166 168 169 191.

3 వ తరగతి : 8 9 13 16 23 25 26 27 31 38 41 42 44 45 160 167 170 187 189 190 193 194.

బి. ఏ. డిగ్రీకి సిఫార్సుచేయబడినవారు : 18 24 29 30 39 156.

బ్రాంచి 2 తత్వశాస్త్రము

2 వ తరగతి : 48.

3 వ తరగతి : 49

బ్రాంచి 3 చరిత్ర, ఆర్థికరాజకీయశాస్త్రములు.

1 వ తరగతి : 200.

2 వ తరగతి : 55 59 60 62 63 53 154 171 173 175 176 195 197 198 199.

3 వ తరగతి : 50 to 54 57 61 65 67 68 159 172 174 177.

బి. ఏ. డిగ్రీకి సిఫార్సుచేయబడినవారు : 55 58 64.

బ్రాంచి 4 ఆర్థికశాస్త్రము, చరిత్ర లేక రాజకీయశాస్త్రము.

1 వ తరగతి : 80 65 102.

2 వ తరగతి : 78 to 79 82 83 84 85 98 99 103 to 106 181 184 185.

3 వ తరగతి : 70 71 72 81 80 to 92 94 to 98 100 101 178 179 180 182 183

బి. ఏ. డిగ్రీకి సిఫార్సుచేయబడినవారు : 93.

బ్రాంచి ఇంగ్లీషుభాష సారస్వతము

1 వ తరగతి : 202

2 వ తరగతి : 108 109 110 112 114 117 118 121 123 201

3 వ తరగతి : 107 111 113 115 119 120 122 124 203 204 205

బి. ఏ. డిగ్రీకి సిఫార్సు చేయబడినవారు

బ్రాంచి 7 సంస్కృతభాష సారస్వతము

1 వ తరగతి : 126 127

2 వ తరగతి : 125 128 129

ఎం. ఏ. డిగ్రీపరీక్ష

బ్రాంచి గణితశాస్త్రము

1 వ తరగతి : 6 9 13 25

2 వ తరగతి : 1 16 26 238 244 253

3 వ తరగతి ; 2 3 7 11 12 14 31 222 223 249 252 255

బ్రాంచి 2 తత్వశాస్త్రము (ప్రాత నిబంధనలు)

3 వ తరగతి 35 39 256

బ్రాంచి 2 తత్వశాస్త్రము (నూతన నిబంధనలు)

1 వ తరగతి : 41

3 వ తరగతి : 44 45

బ్రాంచి 3 (ఏ) చరిత్ర ఆర్థికరాజకీయ శాస్త్రములు

2 వ తరగతి : 52 64 69 72 228 262

3 వ తరగతి : 49 50 54 56 57 61 63 66 73 75 76 78 81 83 230

బ్రాంచి 3 (బి) ప్రాతనిబంధనలు

చరిత్ర ఆర్థిక రాజకీయ శాస్త్రములు

2 వ తరగతి : 97

3 వ తరగతి : 86 88 91 94 95 103 211

బ్రాంచి 3 (బి) నూతన నిబంధనలు

చరిత్ర ఆర్థిక రాజకీయశాస్త్రములు

1-వ తరగతి : 238.

2-వ తరగతి : 116, 139, 235.

3-వ తరగతి : 105 107 to 111 113 114 121 123 125 129 131 132 134 135 136 138 142 144 145 146 213 215 236 237 242.

బ్రాంచి 5 ఇంగ్లీషుభాష సారస్వతము

2-వ తరగతి : 173 246

3-వ తరగతి : 161 162 169 172 174 176 186 193 194 275.

బ్రాంచి 6 సంస్కృతభాష సారస్వతము

1-వ తరగతి : 201.

2-వ తరగతి : 198 199.

3-వ తరగతి : 283 285 286.

నేటి ప్రత్తిధర

బొంబాయి, మే 13:—

నేడు బ్రోచి ప్రత్తిధర జల, ఆగ రూ. 241-8-0 తో ప్రారంభమయి చివరకు తగ్గినది. చివర ధరలు:—

బ్రోచ్	మే	రు 249-12-0
డిటో	జూలై-ఆగస్టు	240-12-0
డిటో	ఏప్రి-మే (36)	226-8-0
ఉప్రూ	మే	221-0-0
డిటో	జూలై	219-0-0
డిటో	డి-జన	204-8-0
బెంగాల్	మే	144-8-0
డిటో	జూలై	144-0-0
డిటో	డి-జన	142-0-0

(అ. ప్రె. స్వే.)

రైల్వే రాకపోకలు

(1935 ఏప్రిలు 1 వ తేది నుండి)

మద్రాసు సెంట్రలు స్టేషనునందు

ఇండ్లపేరు	బయలు దేరు వేళ		రాకు వేళ	
కలకత్తా మెయిలు	రా. 8 30		ఉ. 7 54	
వాల్టేరు ప్యాసింజరు	—		ఉ. 10 20	
వాల్టేరుఫాస్టుప్యాసింజరు	రా. 7 30		—	
వాల్టేరు ప్యాసింజరు	ఉ. 9 5		సా. 6 10	
బొంబాయి మెయిలు	రా. 8 40		ఉ. 5 [illegible]	
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 30		సా. 6 0	
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 30		సా. 3 [illegible]	
మచిలీపట్నం పోకల్	మ. 3 15		ఉ. 1 [illegible]	
రేణిగు ప్యాసింజరు	—		రా. 9 23	
బెంగ్లూరు మెయిలు	రా. 9 30		ఉ. 6 15	
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 1 0		మ. 2 [illegible]	
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40		ఉ. 6 50	
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 5 15		రా. 7 40	
బోడాయి ప్యాసింజరు	మ. 12 45		ఉ. 2 0	
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 5		మ. 7 [illegible]	
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 15		ఉ. 6 [illegible]	
గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్	ఉ. 8 55		సా. 6 20	
కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	*	ఉ 9 40	*
తిరుకోయిలూరు ప్యాసింజరు	సా. 6 30		—	

* కాట్పాడి, రేణిగుంటనుండి

మదరాసు ఎగ్మూరు స్టేషనునందు

ఇండో సిలోను ఎక్స్‌ప్రెస్	రా. 9 0		ఉ. 6 30	
ధనుష్కోటి ఫా. ప్యా.	ఉ. 11 30		మ. 3 45	
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 0		ఉ. 7 [illegible]	
మెయిల్ ప్యాసింజరు	ఉ. 7 30		రా. 7 30	
తిరువేంద్రం ఫాస్ట్ ప్యాసింజరు	రా. 9 30		ఉ. 5 55	
కడలూరు ప్యాసింజరు	సా. 4 [illegible]		ఉ. 11 30	
కడమండలపట్టి పోర్టులు	రా. 10 30		ఉ. 6 [illegible]	

వాతావరణస్థితి

1935 సం॥ మేనెల 13 వ తేది సోమవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అత్యల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	ఏప్రిల్ 1-వ తేదినుండి వర్షము	మూసూలు కన్న ఎక్కువ, లేక వర్షము
గోపాలపూర్	93	80	0	1.0	—0.6
విశాఖపట్టణము	98	83	0	0.1	—1.1
కాకినాడ	104	81	0	1.1	—0.1
మచిలీపట్టణము	98	83	0	1.9	+0.9
కర్నూలు	109	80	0	0.9	—0.1
బళ్లారి	104	81	0	0.4	—1.0
కడప	106	81	0.1	0.8	—0.4
నెల్లూరు	101	81	0	0	—0.6
కడలూరు	98	79	0	0.5	—0.3
వెల్లూరు	0	78	0	0.6	—1.4
సేలము	103	80	0	2.1	—1.6
కోయంబుత్తూరు	99	75	0	2.5	+0.1
తిరుచునాపల్లి	102	81	0	9.9	+2.1
నాగపట్టణము	91	82	0	4.5	+3.4
మధుర	102	83	0	2.4	—0.9
పాంబన్	93	81	0	6.1	+4.5
పాలంకోట	0	0	0	4.8	+1.4
తిరువేండ్రము	89	81	0	8.1	+1.5
కొచ్చిన్	90	79	0.2	2.5	—4.9
మంగళూరు	91	76	0	0.8	—1.3
మెర్కారా	81	68	0	4.4	+0.3
మద్రాసు	96	81	0	0	—0.7
బెంగుళూరు	92	70	0.1	2.5	—0.3
కూనూరు	78	58	0	12.9	—0
కొడైకెనాల్	71	54	0	10.4	+3.7
కాలికట్టు	93	77	—	1.1	—4.9
కొలంబో	83	75	0.3	9.4	—4.7
బొంబాయి	91	77	0	0	+0
కలకత్తా	107	83	0	2.4	—1.8
కాన్పూరు	105	74	0	1.5	+1.2
ఢిల్లీ	100	75	0	0.5	—0.1
కరాచి	87	78	0	1.2	+1.0
లాహోరు	101	72	0	3.3	+2.4
లాహోర్	117	76	0	0.9	+0.3
పెషావర్	92	70	0.2	6.3	+1.7
రంగూన్	107	77	0	1.4	+0.7
సిమ్లా	99	59	0	4.7	+2.4
అనంతపూర్	99	80	0	6.9	+1.7
	67	55	—	2.3	—0.5
	0	0	0	1.3	—0

పూనా, మే 13:—

అస్సాం, తూర్పు మధ్య ఇండియా, పంజాబు, యునైటెడ్ కింగ్డంలు, మద్రాసు, డక్కన్, మైసూరు, మలబారులలో వర్షములు కురిసెను. పశ్చిమతీరమునుండి వర్షపుగాడ్పులు సరిహద్దుదాటి చేరుచున్నవి.

గౌహాతి, చెరపుంజిలో ½ అంగుళము, లెబ్బారు ¾, ముక్తేశ్వర్, మసోయా ¼, మైసూరు ¼ అంగుళము వర్షము కురిసెను.

చెంగల్పట్టు రాజకీయసభ :—సి. రాజగోపాలాచారి, డా॥ రాజను, ముత్తురంగముదల్యారు మున్నగువారు వరుసగ నిలిచియున్నారు. (P. P. B.)

కాంగ్రెసు సభ్యులుగా చేరి కాంగ్రెసును బలపరుచుడు

ప్రజలకు నాయకుల విన్నపము

మద్రాసు, మే 12:—

నిన్నరాత్రి పురుసువాక్కంలో శ్రీ రఘురాజ భారతిగారి అధ్యక్షతను జరిగిన కాంగ్రెసు బహిరంగ సభలో అనేకమంది కాంగ్రెసువాయకులు ఉపన్యసించిరి.

శ్రీ అవినాశిలింగంచెట్టి యం. యల్. గారు ఉపన్యసించుచూ యిటుల పలికిరి. ఆంగ్లేయులు భారతీయులకంటె శ్రేష్ఠులు కారు. అయినను వారిలో ఐకమత్యము కలిగి ఒక్క నాయకుని యాజ్ఞను నేర్పు కలిగినచో, తమ యభీష్టమగు స్వరాజ్యము సాధింపవచ్చును. అసెంబ్లీలో కాంగ్రెసుపార్టి వారు కట్టుదిట్టములతో నైతమ ప్రభుత్వమువారికి తమబలమును చాటించిరి. వారు ప్రభుత్వమునొక్క ప్రతిష్టను నాశపరచిరి. అసెంబ్లీలో కాంగ్రెసువారు లుంపబట్టి ప్రభుత్వమునకు పలుమారు పరాజయమును కలిగెను. దేశీయులకు మేలునగు సమకూర్చగలుగునటుల కాంగ్రెసువారు నీలాటి వాగ్దానములు గావించలేదు. కాని ప్రజలకు హానికరమగు తీర్మానములను మాత్రమువారు త్రోసివేసిరి. ఉష్ణపన్ను తగ్గించవలెననియు, తపాలాలేట్లు తగ్గించవలెననియు అసెంబ్లీలో తీర్మానము అమోదింపబడినను ప్రయోజనము లేకపోయెను. అసెంబ్లీ నిరాకరించిన పన్నులన్నిటిని వైస్రాగారు స్థిరపరచిరి. ఇట్టిపరిస్థితులు మార్పు చేయుటకు ప్రజలు తోడ్పడవలెను. ప్రజల క్షేమమునకై పాటుపడుచున్న కాంగ్రెసు సంస్థపై ప్రజలకు అభిమానము విశ్వాసము కలదు. ప్రజలు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు ప్రోద్బలమొసగుట మాత్రమే చాలదు. వారలు అధిక సంఖ్యాకులగ కాంగ్రెసు సభ్యులుగాచేరి, కాంగ్రెసు సంస్థను బలపరుచవలెను.

శ్రీ వేపరత్నం పిళ్లగారు మాట్లాడుచూ, కాంగ్రెసుసభ్యుల సంఖ్య ఎక్కువకావలయను ఆవశ్యకతను గూర్చి యు, ఖాదీ అభివృద్ధి కుటీర పరిశ్రమల అభివృద్ధికిదోడ్పడవలయు అవసరమునుబట్టి ఉపన్యసించిరి. శ్రీ యల్. కృష్ణస్వామి భారతిగారు మాట్లాడుచూ బొబ్బిలిరాజాగారు తన బంధువులకు ఉద్యోగములిచ్చిన విషయమును వార్తాపత్రికనుండి చదివిరి. బొబ్బిలిరాజా, ఏ. రామస్వామి మొదల్యారు వంటివారే విదేశీయ ప్రభుత్వమునకు జలుమనొసగుచున్నారు. ఇట్టివారలకు మంత్రివర్గమునందుగాని, శాసనసభయందుగాని స్థానము లేకచేయుట ప్రజల ముఖ్య ధర్మము.

శ్రీ సత్యమూర్తిగారు ప్రసంగించుచూ జేమ్సు గారు ఉదకమండలములో గావించిన ప్రసంగము గూర్చివిమర్శనము చేరోకపర్యాయము గావించునటులతెలిపి ఆంగ్లేయులు భారతదేశముతో వర్తకమొనసాగింపవలెనను ఆశకలిగియుండునెడల స్వరాజ్యమునొసగై భారతీయులు సాగించుచున్న పోరాటమునందు యూరోపియనులు జోక్యము కలుగజేసికొనక్షోభపడదని పలహానోసగిరి. మరి కొందరు ఉపన్యసించిన తరువాత అధ్యక్షునకు వందనములతో సభ ముగింపబడెను.

సూచన:—అస్సాం, బెంగాల్, చోటానాగపూరు, బీహారు, జేనేసెంట్రలలో వర్షము కురియును.

భూకంపము:—బొంబాయికి 1291 దూరమున మే 12 తేది ఉదయము 10.55 గంటలకు భూమి కంపించినటుల బొంబాయిలోనిభూగర్భ శాస్త్రయంత్రములో రికార్డుచేయబడెను.



శ్రీశారదా సంగీతవిద్యాబోధనాలయము—కర్నూలు.

ఆంధ్ర ఆయుర్వేద విద్యాపీఠ పరీక్షా

ఫలితములు

1935 సం॥ ఏప్రియల్ 23 24 25 26 27 28 తేదీలు యందు జరిగినవి.

ఈ దిగువ నంబర్లవారు కృతార్థులైరి:—

1235 1237 1238 1239 1240 1241 1242 1243 1244 1245 1246 1247 1248 1249 1250 1251 1252 1253 1254 1257 1258 1259 1260 1261 1262 1263 1264 1265 1266 1267 1268 1269 1270 1271 1274 1275 1276 1277 1278 1279 1280 1281 1282 1283 1284 1285 1286 1287 1288 1289.

ప్ర॥ భా॥ కృష్ణమాచార్య,
కార్యదర్శి.

యం, యస్. యం. రైల్వే పనివాండ్ర సంఘము

మద్రాసు, మే 13:—

యం. యస్. యం. రైల్వే వారిపై రైల్వే పనివాండ్ర సంఘమువారు చెసుక జరిగిన సమ్మె సమాధానముగూర్చి తెచ్చిన కేసును ఉపసంహరించు కొన్నందులకు తమ అసమ్మతి దెలుపుటకై సంఘసభ్యులు కొందరు గత శుక్రవారము ఒక యూనియనుఆవరణలో జరుపునటులు ప్రకటించి ఆరోజు వారక్కడసమావేశమైనపుడు యూనియను కార్యవర్గమువారు యూనియను భవనము తలుపులు మూసివేసిరి. అక్కడ సుమారు 500 మంది పనివాండ్రు పెరంబూరు రైల్వేస్టేషను ఎదుట సభచేసి, కేసును ఉపసంహరించు కొనుటలో కార్యవర్గమువారి చర్యను ఖండించుచు యూనియనును మరల మంచిస్థితిలో దెచ్చుటకు నూతన సభ్యులను చేర్చవలెనని తీర్మానము గావింపబడెను. యూనియనును పునరుద్ధరించుటకు 9 మంది గల ఒక నూతన కమిటీ నియమింపబడెను.

ఇంటిపైకప్పు కూలుట

లోపలనున్నవానికి ప్రమాదము తప్పుట

లూడీగూడ, మే 10:—

ఒక హిందూకుటుంబము ప్రాతఃకాల భోజనము చేయుచున్న సమయమున ఆకస్మాత్తుగా పెద్దధ్వని కనబడినది. అదేమైయుండునో చూచుటకు ఇంటిలోని వారందరు ఒక్కసారిగా బయటికివచ్చిరి. వీరు వెలువడు వచ్చిన మరుక్షణము ఇంటిపైకప్పు విపరీతమైన ధ్వనితో నేలకూలినది. శబ్దమువిని సమీపమునందున్న పోలీసువారు పరుత్తుకొని వచ్చిరి. (అ. ప్రె.)

కలపను పదిలపరచుట

తిరువాన్కూరి ప్రభుత్వము చేయుచున్న పనులు

తిరువనంతపురము, మే 10:—

తిరువాన్కూరి సంస్థానమునందు కలపను పదిలపరచువిధానమును ప్రత్యక్షపెట్టుటకై ప్రభుత్వమువారు చర్య దీసుకొనుచున్నారు. డెప్రోడూన్ ఫారెస్టు పరిశోధనా కార్యాలయమునందు కలపను సంరక్షించుటకై యున్న నిపుణులకు కామేశంగారివద్ద రెండు మాసములు తరిఫీదై వచ్చుటకు ఒక ఉద్యోగి నియమింపబడినవాడు.

తిరువాన్కూరి అరణ్యములనుండి లాభము ఎంతవరకు పొందవీలుండునో కనుగొనుటకై తిరువాన్కూరి ప్రభుత్వము కొద్దికాలమునకు ముందు కామేశంగారి సేవను బడసియుండిరి. తిరువాన్కూరి పరిస్థితులను గమనించి కామేశంగారు ఒక నూతనమార్గమును జూపిరి. అందుమూలమున తిరువాన్కూరి అడవులలోని కలప దృఢతరమై యుండును, వంతెనలకును, భవననిర్మాణములకును, ఎలెక్ట్రిక్ టెలిఫోను స్థంభములకును యీ కలపపనికిరాగలదు. ఈ విధముగ తయారు చేయబడిన కలపను పల్లివసాల్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీముకు ఉపయోగించు కొనవచ్చును. పల్లివసాల్ విద్యుద్విధానము నందు విద్యుచ్ఛక్తి 294 మైళ్ల దూరము కొనిపోవలసి యుండును. 222 మైళ్ల దూరమువరకు యీ కలపనే ఉపయోగించవచ్చును. అందుచేత రూ॥ 5½ లక్షలు మిగులగలదు. ప్రత్యేకముగా పెంచబడిన కలప ఉపయోగింపతగినదో కాదో కనుగొనుటకై ఇపుడు నిర్మింపబడనున్న 11 వ కే. వి. లైనులో వాడుటకు ఎలెక్ట్రికల్ ఇంజనీరుగారు సమ్మతించిరి. దీనివల్ల ఇక మూడు సం॥ లలో ఒకటిన్నర లక్షలరూపాయలు లాభము రాగలదని ఎంచుచున్నది డెప్రోడూన్ కార్యాలయమునలో తరిఫీదై వచ్చిన వెంటనే ఆ ఉద్యోగి నూతన కలపను పెంచుటకు పూనును.

తిరువాన్కూరిలో అరణ్యసంపత్తి అధికము 2400 చదరపుమైళ్ల రిజర్వుడు అరణ్యము గలదు. వక్కని విధానములమీద ఆర్థికపద్ధతితో 1000 చ. మైళ్లుగల అడవులలో లాభకరమైన పనులు జరుగుచున్నవి. 12329 ఎకరములలో శేగు మానులు పెంచబడుచున్నవి. ఇంతటి విస్తీర్ణముగల అరణ్యములో కలపను కాపాడుపద్ధతి జయప్రదముగ నుండగలదు. (అ. ప్రె.)

పరీక్ష పోయినందున ఆత్మహత్య

కలకత్తా, మే 11:—

కలకత్తా విద్యార్థి దయాబతుమూర రాయి చౌదరి విషముమింగి ఆసుపత్రికి చేర్చబడిన కొంచెము సేపటికి మరణించెను. ఐ. సి. యస్. పరీక్షయందు తీర్ణులయినవారి పేర్లలో వీని పేరు లేనందున ఈతడే పనిచేసెను. (అ. ప్రె. స్వే.)

స్థానికవార్తలు

చెన్నపురియందు;

దీపములు వెలిగించువేళ

రేపు 14 వ తేదీ సాయం. 6-57 గం.

మద్రాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 14 తేదీ సాయం. 5-30 గం. శ్రీ అంబూరు వెంకటరమణ భాగవతులవారు - దక్షిణ దేశపు సంగీతము (గాత్రము).

15 వ తేదీ సాయం 5-30 గం. తురాబ్ అలీగారు - హిందూస్థానీ సంగీతము (గాత్రము).

శ్రీ జార్జిచక్రవర్తిగారి పాలనా రజతోత్సవములు

చినగంజాము, వేటపాలెం, బాపట్ల, చిలకలూరిపేట, సురజ, దుగ్గిరాల, సత్తెనపల్లి, నరసరావుపేట గ్రామములలో నవి విభవముగ జరుపబడినవి.

హిందూయువకుల సంఘము

పై సంఘమునకు మహావ్యక్తుల రేపు 14 వ తేదీ సాయంకాలము 6-30 గం. పడమటాలవర్తకుల వీధి యందలి రామానుజులుచెట్టిగారి పాఠశాలలో శ్రీ టి. కే. జగన్నాథాచార్యులుగారు యువక సంస్థలు స్థాపింపవలయను ఆవశ్యకతనుగూర్చి ఉపన్యసింతురు శ్రీ ఏ. అనం. బి. ఆచారుగారు అధ్యక్షత వహించెదరు.

దొంగతనమునకై శిక్ష

మద్రాసు, మే 10:—

కృష్ణపడయాచి అనువతనివద్దకొంగలింపబడిన వని సందేహింపబడిన రెండుపైకెలు దీపములుండెనని ఆనేరమునకై ఆతనికి యస్. కోయిల పిళ్లగారు రాష్ట్ర రెండవమేజిస్ట్రేటును మూడునెలల కఠినశిక్ష విధించిరి. ఇతడు రటాసు బజారులో కొంగసొత్తుతో గత 1-5-35 తేదీని అరెస్టుచేయబడెను.

ఎ. రంగస్వామిఅయ్యంగారు వేసవిహిందీపాఠశాల

పై పాఠశాల ప్రారంభోత్సవము రేపు 14వ తేది సాయం 5.45 గం॥ తిరువల్లిక్కేణి యందలి కాలేజు హాలులో జరుపబడును జనాబ్ అబ్దుల్ హకీముసాహెబ్‌గారు అధ్యక్షత వహించెదరు మద్రాసు హిందీసంఘమువారి సందర్భమున హిందీనాటకములను కొన్ని రంగములను ప్రదర్శింతురు.

కార్పొరేషను ఆరోగ్యప్రచారము

ఈక్రింది కార్యక్రమము ననుసరించి మాతరులందరు సహకారముతో ఆరోగ్యవిషయిక ఉపన్యాసము లొసగబడును.

ఉత్తరరేంజి:— రేపు 14 వ తేదీ సాయం. 6-30 గం. "స్ఫోటకము" నెం. 67 ఆర్మీనియను వీధి జార్జిటవున. "లరా" పెరంబూరు వైశ్యశాలలో.

దక్షిణరేంజి:— "స్ఫోటకము" నెం 6 గంగాధరేశ్వరరావు కోయిలవీధి కీల్పాకు, "స్ఫోటకము" 89/92 కచ్చేరిరోడు మైలాపూరు.

ఒక అల్పానావిందు

మద్రాసు, మే 13:—

ఢిల్లీ, సిమ్లాలందు అసోసియేటెడు ప్రెస్సు సంపాదకులకు శ్రీ. ఎ. శేషాద్రి అయ్యంగారు నిన్న మధ్యాహ్నము మూ॥ తులోడులోని ఫెలెల్సు లిమిటెడు భవనములో ఒకఅల్పాహార విందునొసగిరి అనేకమంది ప్రముఖులు విందుకువచ్చియుండిరి. వారిలో ముఖ్యులు సర్. పి. యస్, శివస్వామి అయ్యరు, సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు, కే. గోపాలన్. జి, ఎ, జాన్ పక్‌డా. పి, సుబ్బరాయన్, యస్. సత్యమూర్తి, రా, బ, బి, ఏ, వలేశన్, పి ఆర్, శ్రీనివాసు టి, కె, రా, గోపాలన్. రా, జి, యం, పి, రాజాడా, యం, కృష్ణరావు, డా॥ పి. వరదరాజులునాయుడు మొదలగువారు. (అ. ప్రె)

రాకపోకలు

మద్రాసు, మే 13:—

శ్రీ కే. జాగేశ్వరరావుపంతులు యం. ఎల్. ఏ. శ్రీ వి. రామదాసుపంతులు గార్లు మొన్న రాత్రి బెజవాడకు వెళ్లిరి.

సర్. యస్. రాధాకృష్ణన్‌గారు వాల్తేరు నుండి నేడుదయమున చెన్నపురికి వచ్చిరి.

శ్రీ పి. జనకహిరామన్‌గారు వాల్లాజాబోర్టు చీఫ్‌జడ్జి మొన్నరాత్రి పాలఘాటుకు వెళ్లిరి

ఆర్. డి. కే. మెయినార్డుగారు నిన్నరాత్రి బెంగ్లూరుకు వెళ్లిరి.

శ్రీ బి. వి. మెహతాగారు భావనగరు సంస్థానపు ప్రధానన్యాయమూర్తి తిరుచినాపల్లినుండి నేడుదయమున చెన్నపురికివచ్చి వెంటనే కోనేగుంటకు వెళ్లిరి.

శ్రీ ఏ. వి భాస్కరరావుగారు గతశనివారము రాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి.

ఇండియాప్రభుత్వమున విద్యాశాఖ కమిషనరుగ నియమింపబడిన ఆర్. యం. స్టాన్సుగారు తిరువనంతపురమునుండి నేడుదయము చెన్నపురికివచ్చిరి. వీరు రేపు బొంబాయిమీదుగా డిల్లీకి నూతనోద్యోగము స్వీకరించుటకు వెళ్లెదరు.



ఆ పొడిదగ్గు

పెప్సు బిళ్లలచే త్వరగా తగ్గిపోవును

వేధించుచున్న ఆ పొడిదగ్గు తగ్గిపోవుటయేగాక, ఇంక నితరమైన టాన్సిలైటిస్తుల వ్యాధులు నిమ్మళించుటయేగాక పెప్సు బిళ్లలు అమోఘముగ పని చేయును. పెప్సు బిళ్లల ఘాటు వాసన ఉసిరి తిత్తులలో ప్రవేశించి, వ్యాధిని కుదుర్చును. అన్నివిధములయిన దగ్గులకు, జలుబు, పడిశము, శీతలము, గొంతు రాచుకొని పోవుట మొదలగు రోగములకుగూడ పెప్సు బిళ్లలు బాగుగా పనిచేయును. దేశవైద్య విక్రేతలందరు పెప్సు బిళ్లల సీసా ఒకరూపాయకు అమ్ముదురు.

ఓషధీకృతమైన ఆఘ్రాణనళికలు

గత 20 సంవత్సరముల నుండి అనేకవేలమంది వాడబడి అమోఘముగా పనిచేయుచున్నది.

స్కందాశ్రమము,

పో. బా. 759 ఎగ్మూరు, మద్రాసు.

(70-85)

దేవార్సు కాలేజి

ఆఫ్ కామర్సు

DAVAR'S COLLEGE OF COMMERCE

(Established 35 Years)

INDIA'S FUTURE DEPENDS ON EXPERT SALES-MANAGEMENT, BANKING, INSURANCE, COMMERCE AND JOINT STOCK COMPANY EXPANSION.

ASPIRING STUDENTS OF COMMERCE SHOULD therefore give all attention to the study of SPECIALISED COURSES such as SALESMANAGERSHIP (A.I.S.M.A.); BANK OFFICERS (C.A.I.B.); INSURANCE MANAGERS (A.C.I.I.); COMPANY SECRETARIES (F.I.S.A.); & GENERAL COMMERCE COURSE (L.C.C.D.COM., I.M.C.) for which there is an unlimited FIELD and SPECIALISED ACCOUNTANCY (R.A., A.I.A.C.) may wherever desirable be tacked in as additional Course, as that profession is overcrowded.

TUITION THROUGH POST A SPECIAL FEATURE.

Consult PRINCIPAL DAVAR or apply for Prospectus giving details.

80, Esplanade Road, BOMBAY.

(S-41)

మీ కాలేయమందలి పసరును కెరలించుము

రసభస్మమును వాడకుడు

ఇట్లుచేసినచో లేవలేని స్థితియందున్న వారికిగూడ మోటారుబస్సును త్రోయగలశక్తి కల్గును నిరుత్సాహముగాను బాధగాను, దేనినిచూచినను అయిష్టముగను నుండినచో లవణములను, తీయని లఘువిరేచన ఔషధములనుతినుటవలన మరల మీకు ఆరోగ్యము ఉత్సాహముకలుగునని యెన్నడును తలపకుడు.

వీనిని వాడుటవలన విరేచనమునుసే కానిమరెట్టి పేటుకలుగదు. మీ అస్వస్థతకంతకును మూలకారణము కాలేయము. దానిలోనుండి రోజు 2 పింటుల పసరు ప్రేగులకు ప్రవహించుచుండవలెను.

అటుల ప్రవహించనిచో అపారము జీర్ణము కాదు. అది ప్రేగులలో ప్రక్కలను, అందుచే విషవాయువు పైకిలేచి కడుపులోనిండిపోవును. మరియును నాలుక దళసరియెక్కి నోటిలో అరుచి కలుగును. నోరు గుర్వాసనగానుండును. తల వెప్పికలిగి దేహతత్వము చెడిపోవును.

కార్టర్స్ లిటిల్ లివర్ పిల్స్ అను విఖ్యాతములను మాత్రలను తినినచో తత్వక్షణమునకనపడును. కాలేయములోనుండి 2 పింటుల పసరు ప్రేగులకు ప్రవహించును. శరీరమునందు చురుకుదనము కల్గును. నిరపాయకరమైనందున అద్భుతమైన గుణములనిచ్చును. ప్యాకెటిమీద కార్టర్స్ పేరును గమనించికొనుడు.

(31-35)

న్యాయమూర్తులు

డేవిస్‌కప్ టెన్నిసు పందెములు

ఆస్ట్రేలియా న్యూజిలాండును పై చేయిగ నుండుట

లండన్, మే 11:—

డేవిస్‌కప్ టెన్నిసు పందెముల మొదటి రౌండులో ఈస్టుబోర్నునందు జాక్ క్రాఫర్డుగారు (ఆస్ట్రేలియా) ఆంధ్రూసుగారిని (న్యూజీలాండు) ఓడించిరి. 6-4, 6-4 7-5. మరియు నూక్ గ్రాత్‌గారు (ఆస్ట్రేలియా) సెడ్‌మాన్‌గారిని (న్యూజీలాండు) ఓడించిరి. 6-3, 6 2, 8. 6.

(రూటరు)

* * *

లాలీ ఇన్‌స్టిట్యూటు టెన్నిసుపందెములు

కొన్నిఫలితములు

ఉదకమండలము, మే 13:—

గత గురువారము యిక్కడ ప్రారంభింపబడిన లాలీ ఇన్‌స్టిట్యూటు టెన్నిసు పందెముల పోటీలు చాలగసాగుచున్నవి. అఖిలభారతమందు ప్రఖ్యాతిగల సోహనులాలు (పంజాబు), ఇ. వి. జాబ్ (బొంబాయి) గార్లు గాక మద్రాసు ఆటకాండ్రు, ఉదకమండలము కూనూరు ఆటకాండ్రు అనేకమంది యీపందెములలో పోటీ జేయుచున్నారు. పోటీలు జూచుటకు ప్రేక్షకులు ఎక్కువగ వచ్చుచున్నారు. నిన్నటిరోజున యీ క్రింది పోటీలఫలితములు చేకూరెను.

పురుషులడబుల్సు:—యస్. కృష్ణస్వామి రామ్నాడు రాజాగార్లు, వై. ప్రసాదు, ఠాండారిగార్ల నోడించిరి. 6-0, 6-0 యస్. కృష్ణస్వామి రామ్నాడురాజాగారు యస్. యం. నవుజా, వలయానందంగార్ల నోడించిరి. 6-1, 6-0 వై. ఆర్. పపూర్, కే. ఆర్. ప్రసాద్ గార్లు హిల్టన్, మరియు హార్‌స్లీగార్ల నోడించిరి. 6-1, 6-2 యం. రామచంద్రరావు, శ్రీయ్యూరుకుమార రాజాగార్లు యేట్సు, మరియు సాట్టుగార్ల నోడించిరి. 6-0, 6-1.

పురుషులసింగిల్సు:—ఇ. వి. జాబ్ గారి (డబ్ల్యూ. ఓ.) డి. వి. రామస్వామి, ప్రసాద్ గారు సి. యస్. రామచంద్రన్ గారిని ఓడించిరి. 6-2, 6-1 పపూర్‌గారు సీతారామరావు గారిని ఓడించిరి. 4-6, 6-3, 6-1. ఇబ్రాహీము సేటుగారు అరుణాచలంగారిని ఓడించిరి. 6_0, 6-1.

(స్వ. వి.)

* * *

చెన్నరాష్ట్రీయ లాన్ టెన్నిసుసంఘము

పిఠాపురం మహారాజు 1000 రూ. విరాళ మొసగుట

చెన్నరాష్ట్రమున టెన్నిసు అభివృద్ధికై విరాళములు కోరుచూ పై సంఘమువారు ప్రకటించిన విన్నపమునుపరించి యీక్రిందివారు విరాళములొసగియున్నారు. మద్రాసు గవర్నరు ఎస్కిన్ ప్రభువు 200 రూ. పిఠాపురం మహారాజు గారు 1000 రూ. పిఠాపురం యువరాజాగారు 500రూ. గొల్లపల్లి జమీందారుగారు 100రూ. సర్ సి. పి రామస్వామి అయ్యరుగారు 50 రూ. "సప్తదాత" 50రూ. మొత్తము 1900-0-0రూ.

* * *

విమానయానము

లండను, మే 12:—

ఇంగ్లాండునుండి జపానుకు విమానములో వెళ్లుట తక్కువ ఆపత్కరమైన మార్గమును కనిపెట్టు నుద్దేశ్యముతో జపాను వైమానికుడు కాట్సుటారో ఆసో అనువతడు కాక బ్రిటిషువిమానములో నే డుదయమున 8-21 గం. హౌస్లనునుండి టోకియోకు బ్రసెల్సు, వియన్నా, బల్గ్రేడు, ఇస్తాంబుల్, బాగ్దాదు, కరాచీ, కలకత్తా, రంగూను, బాంగుకాక్, పాంగైమీదుగా వెళ్లుటకు బయలుదేరెను.

విమానము బొద్దిగా చెడిపోవుటచే కాట్సుటారో ఆసోగారు ఉదయము 10-42 గం. బ్రుసెల్సులో దిగిరి. ఇతడు బహుశః సోమవారము గాదు మరల ప్రయాణము సాగించును (రూటరు)

* * *

దక్షిణాఫ్రికా జట్టుకును సర్రేజట్టుకును పోటీ

లండన్, మే 11:—

దక్షిణాఫ్రికా క్రికెటుజట్టువారు ఓవాలునందు సర్రేజట్టుతో నేడు మూడురోజుల క్రికెటు పోటీ ప్రారంభించిరి. దక్షిణాఫ్రికాజట్టువారు మొదట ఆడి 367 పరుగులు గాంచిపగల్చిరి. దానిలో కౌర్సుగారు 147 పరుగులు కామిరాన్ గారు 58 పరుగులుగావించిరి. సాయంకాలము ఆటముగిసుటకాలమునకు సర్రేజట్టువా రెవరు అవుటు కాకుండా 42 పరుగులు చేసియుండిరి.

పరుగులమొత్తము.

దక్షిణాఫ్రికనులు 1 వ ఇన్నింగ్సు. 367

(కౌర్సు 147, కామిరాన్ 58)

సర్రే 1 వ ఇన్నింగ్సు (ఎవరు అవుటుకాక) 42

(రూటరు.)

రాజగోపాలాచారి అన్సారీగార్ల రాజీనామా

రాజేంద్రబాబుగారి ప్రకటన

మంగుళూరు, మే 11:—

బాబు రాజేంద్రప్రసాదుగారి క్రింద్రప్రకటన గావించిరి:—

"ఆరోగ్యము సరిగాలేనందున నాను పరిక్షించుకమిటీ సభ్యత్వమును వదులుకొనుటకు అనుమతి కోరుచు డాక్టరు అన్సారీగారు నాకు లేఖ వ్రాసిరి. నాకు అంతగా ఇష్టములేకున్నను, ఒప్పుకొనక తప్పనదికాదు. జబల్పూరు సమావేశము జరుగునపుడు పూర్వము రాజగోపాలాచారిగారు గూడ తన రాజీనామాను అంగీకరింపమనికోరుచు నాకు జాబు వ్రాసిరి. ఆరోగ్యము సరిగాలేదనియు, విశ్రాంతి అవసరమనియు వీరు తెలిపిరి. జబల్పూరు సమావేశమునకు హాజరు కావలెనని వీరికి తంతివార్తనిచ్చిరి. జబల్పూరులో వీరితో సంభాషించితిని. నిర్ణయమును మార్చుకొనవలెనని వీరినికోరితిని. వా రందుల కిష్టపడలేదు. తర్వాత మరల వీరితోకలసి మాట్లాడితిని. ఉత్తరములను వ్రాసితిని. తనకు విశ్రాంతి అవసరమని వీరు కోరుచున్నారు. నాకు అంతగా ఇష్టములేకున్నను వీరి రాజీనామాను స్వీకరించుచున్నాను. వీరిద్దరు ఆరోగ్యము సరిగాలేనందున తాత్కాలికముగా విశ్రాంతి గైకొనుచున్నారనియే నేను భావించుచున్నాను. అనారోగ్యమువలన వీరి సహాయము నాకు లేకుండ పోవుచున్నందులకు నేను వగచుచున్నాను. ఆరోగ్యము సరిగానున్నప్పుడు వీరు మరల దేశసేవయందు నిమగ్నులగుదురనియే నేను విశ్వసించుచున్నాను. త్వరలో వీరికి ఆరోగ్యము కలుగవలెనని నేను కోరుచున్నాను." (అ. ప్రె.)

ప్రభుత్వోద్యోగములు

మహమ్మదీయులకు తగినన్ని లేకుండుట

సిమ్లా, మే 9:—

ప్రభుత్వోద్యోగములలో వివిధమతములవారికి సమానముగా పంచిపెట్టవలెనని క్రిందటిజూలయి నెలలో ప్రభుత్వమువారు తీర్మానించిరి. ప్రస్తుత పరిస్థితులను విమర్శించుటకు ప్రత్యేకయుద్యోగిని నియమించిరి. మహమ్మదీయులకు వీశాఖలోను తగినన్ని స్థానములు లేవని ప్రత్యేక ఉద్యోగి తేల్చి చెప్పిరి. వచ్చే భారతశాసనసభ సమావేశము నాటికి ప్రభుత్వమునకు పూర్తి వివరములు తెలియును. (అ. ప్రె.)

సర్ చారు చందర ఘోషుగారి స్మారకము

బెంగాలు ప్రధాన న్యాయమూర్తి యొక్క విజ్ఞాపనము

కలకత్తా, మే 8:—

కీర్తిశేషులయిన సర్ చారు చందరఘోషు గారి స్మారకపు సందర్భమున బెంగాలు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తియగు గౌ॥ సర్ హరాల్డు డర్బీషైర్ గారిట్లు విన్నవించుచున్నారు:—

సర్ చారు సుందరఘోషుగారు 1898వ సం॥ నహైకోర్టులో వక్కీలుగ చేరెను. అప్పటినుండి కలకత్తాహైకోర్టుతోను, బెంగాలు ఆస్థానంలోని న్యాయపరిపాలనముతోను సంబంధమును కలిగియున్నారు. గడచిన సం॥ జారు మరణించువరకు వారిసంబంధము తెంపులేక నిలిచియుండెను. న్యాయవాదిగానున్న కాలమున వారు అగ్రగణ్యులగనుండిరి 1919వ సంవత్సరములో న్యాయాధికారిగ నియమింపబడెను. నాల్గుతడవలు, వారు ప్రధాన న్యాయమూర్తిగ, తాత్కాలికముగ పనులను చేయుచుండిరి. న్యాయశాస్త్రమునందు వారికి అధిక పరిచయము గలదు. వారి బుద్ధిబలము అపారమైనది. అట్టి గొప్పన్యాయమూర్తియొక్క స్మారకము చిరస్థాయిగ నుండుటకై న్యాయశాస్త్రముతోను న్యాయస్థానములతోను సంబంధముగల వారందరును యీ యుద్యమమునకు దోడ్పడవలెనని నేను కోరుచున్నాను.

విరాళములను ప్రధానన్యాయమూర్తిగారి కార్యదర్శిపేర పంపవలెను. (అ. ప్రె.)

స్త్రీ స్వాతంత్ర్యము

మంచిదగునా కాదా?

హిందూ మహాసభాధ్యక్షుల అభిప్రాయభేదము

అమృతసర్, మే 11:—

హిందూ మహాసభ వార్షిక అధ్యక్షుడగు రెవరెండు ఒటామగారికిని, ప్రధానఅధ్యక్షుడగు భాయి పరమానందగారికిని స్త్రీ స్వాతంత్ర్యము విషయమై అభిప్రాయభేదము కలిగినది.

రాజకీయ బానిసత్వమువలె సాంఘిక బానిసత్వముగూడ పరిహరింపదగినదియు, స్త్రీలకు పురుషులకు స్వేచ్ఛ యొసంగవలెనియు ఒటామగారు స్పష్టపఱచిరి.

అన్యమతములకు చెందిన తుంటరులు హిందూస్త్రీల నవమానపఱచి, చెఱచుచుండిరని భాయి పరమానందగారు తెలియజేసిరి. అందుచే వీరిమానమును కాపాడుశక్తిసామర్థ్యములు వీరి సోదరులకు చేకూరువరకు చదువు లేకపోయినను హిందూస్త్రీలు ఇండ్లలోనే ఘోషాపద్ధతి నవలంబించుట ఉత్తమమని వీరు అభిప్రాయమును వెల్లడించిరి. (అ. ప్రె.)

FRESHNESS & PURITY

బాగుగా వికసించిన యెర్రనిసలాబి లోకమంతటికిని యింపుగా నుండును. పాటలవర్ణము గలిగి పట్టులె మృదువుగా స్వచ్ఛముగా, సువాసనగా నున్న సలాబిని చూచిన కో ప్రపంచమంతయు మోహపరవశము కాకమానదు.

మీశరీరముగూడ అదేవిధముగా పాటలవర్ణముగలిగి-పట్టువలె మృదువుగానుండి, స్వచ్ఛముగాను సువాసనగాను, నుండుటకు వీల్కులదు. మీదేహము విషయమై కొంత దయజూపుము. మీశరీరమే మీధనము—మైసూరు శాండల్‌సోప్‌యొక్క మనోహరమైన నురుగుతో శరీరమును శుద్ధముగాతోమి, కడిగి తడియార్చుము. ఆమురికి, గరుకుదనము, అందవికారము, సమస్తము మటుమాయమగును. బాగుగావికసించిన ఎర్రనిసలాబివలె మీశరీరమునకుగూడ పాటలవర్ణము, పట్టువలె మృదుత్వము, సువాసనఏర్పడును.



MYSORE SANDAL SOAP

ఆధునిక శాస్త్రీయపద్ధతులమీద గొప్పగొప్పనిపుణుల పరిశీలనతో తయారు చేయబడును. కేవలము స్వచ్ఛమైన భారతదేశచందన పరిమళము నలుదిక్కులకు ప్రసరించుచుండును.

గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరి,

బెంగుళూరు.

ఫెడరేటెడ్ మల్టీస్టేట్సు, స్ట్రైయిట్సు సెటిల్‌మెంట్సు, సయాం. యీస్టు యిండీసుకు సోల్ ఏజెంట్లు:—నారాయణస్వామి అండ్ సన్సు. పో. బా. 413 సింగపూరు యస్. యస్.

(83-2)

1000 ప్రతుల ధరకు 1500

తెలుగు, హిందీ, అఱవము, ఇంగ్లీషు, సంస్కృతభాషలలో అన్నిరకముల అచ్చుపనులు త్వరితముగచేసి యియ్యగలము.

ప్రచురణకై 1000 ప్రతుల ధరకు 1500 ప్రతులు అచ్చువేయుచున్నాము.

ఎస్.ఆర్.పి.వర్కు, కాకినాడ.

(with which the Scape & Co, is incorporated)

(52-2)

వైశ్యులలో వితంతు వివాహము

సహపంక్తిభోజనము

బరంపురం, మే 9:—

ఈపురవాసు లైనట్టియు, వైశ్యకులమునకు చెందినట్టియు, భర్తకులైనట్టియు శ్రీయుత ప్రత్తి రామమూర్తిశ్రేష్ఠిగారు, తమ వితంతుకుమార్తె అయిన శ్రీమతి నరసమ్మగారికి, హిందూపద్ధతి ప్రకారము, కార్పొరేషనుకు చెందిన వైశ్యులు శ్రీరాజపు నారాయణ చెట్టిగారికిచ్చి రెండు సంవత్సరములకు పూర్వము, విశాఖపట్నము నందు వివాహము చేసి, వైశ్యులలో సంఘసంస్కారమువకు యీజిల్లాలో దారితీసినవారై, అందరి అభినందనములకు పాత్రులైరి. కానినాటినుండి వేటి పరకు, ఆదంపతులు వైశ్యసంఘము నుండి బహిష్కృతులై, అనేకకష్టములకు పాలైరి. ఈ పట్నములోని వైశ్యులు వారిలో సహపంక్తిభోజనమునకు అంగీకరింపరైరి. శ్రీనారాయణ చెట్టిగారు కటకులో కాపురముంచి, అచ్చటకూడా, తోటివైశ్యుల బహిష్కారమున కింతవరకు గురియయి బాధపడుచు వచ్చిరి. కానిక సం. శ్రీరామనవమి సందర్భమున, కటకు వైశ్యులు, వీరిపైని బహిష్కారమును తొలగించి, వారిలో సహపంక్తి భోజనమును కావించి, సంఘసంస్కారమునకు చేయూత యొసగినందుకు సంతోషగానున్నది. (ఒ. వి.)

అసెంబ్లీ ఎన్నిక

శరత్ చంద్రబోసుగారి స్థానమునకు యస్. సి. సెన్.గారు

కలకత్తా, మే 8:—

ఇండియన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యత్వమునకు శరత్ చంద్రబోసుగారు రాజీనామా నిచ్చుటచే ఏర్పడిన ఖాళీస్థానమునకు కలకత్తామహమ్మదీయేతర నియోజకమునుండి ఎన్నికైన బంధువైన సతీష్ చంద్రసెన్‌గారు పోటీచేయుదురని తెలియుచున్నది.

సెన్‌గారు బెంగాలు జాతీయవాణిజ్యసంఘము యొక్క ప్రతినిధిగ యిదివరకుండిన అసెంబ్లీలో యుండిరి. (అ. ప్రె.)

ఆభరణములు

మరియు

వెండిసామానులు

బాపాలాల్ అండు కొ.

216 వైనాబజార్, మద్రాసు. 2

(142-35)

ఫిరోజబాదులో అదనపు పోలీసు

ఆరుసెలలు

లఖ్నో, మే 11:—

ఆగ్రాజిల్లాలోని ఫిరోజబాదు పట్టణవాసుల నడత సక్రమముగాలేనందున 6 నెలలవరకు అదనపు పోలీసువారిని నియమింపవలెనని గవర్నరు కార్యనిర్వాహకసంఘమువారు నిర్ణయించినటుల సం॥రా॥ X లేటులో ప్రకటింపబడెను. (అ. ప్రె.)

ఆంధ్ర శైతాంగవిద్యాలయము

భూమి స్థితిగతులు

పంటలు: ఎరువులు

ఇతర దేశముల స్థితి

కల్లూరి చంద్రమౌళిగారి ఉపన్యాసము

(స్వకీయ విలేఖరి)

నిడుబ్రోలు, మే 8:—

శ్రీయుత కల్లూరి చంద్రమౌళిగారు జాలు గుపన్యాసాలలో వ్యవసాయశాస్త్రి, సంగ్రహాన్ని చక్కగా నివేదించారు. వారి ప్రథమఉపన్యాసం లో భూమి స్థితిగతులు, పశువులు మున్నగువాటిని గురించి చెప్పారు.

I

భూమియొక్క స్థితి రెండువిధాలు. ఒకటి (Structure). రెండోది (Texture). మొన్న టి రకగా భూమి బురదగా యున్నదా లేక పొడి పొడిగా యుంటున్నదా అనే విషయాన్ని తేల్చు టం. భూమి సాధారణముగా నీటినీల్చి దాచు కొను శక్తి ఉంటే చాలా లాభంగా ఉంటుంది. భూమి గాలిని సైతము పీల్చి అందును నత్రజనును పీల్చి దానిని తిరిగి చెట్టునకుఅనువగు ఆహారముగా మార్చును. భూమిలో వేసిన చెత్తాచెదారం (Humus) కనుక దానికొక సూర్యరశ్మిలో చెట్ల కు పనికివచ్చు పదార్థములను నిలువచేసి నల్లరం గులో తిరిగి చెట్లకునిచ్చును.

ప్రస్ఫుటపరుగా, భౌతికరూపంగా, చెట్లకువ లయు ఆహారపదార్థములను అను మార్చు భూశక్తిని.

భూస్థితులు

నల్లరేగడిభూములు, మిక్కిలి జిగటగనూ, గట్టిగానుండి చెట్టుయొక్క పేరును నిశాలముగా వ్యాపించుట కవకాశమివ్వదు. ఆలాంటిభూమిని పదునుగనిపెట్టి పక్రమముగా దున్ని భూకణములకు విడదీయవలసియున్నది. తరువాత చెట్లుకుపయో గించు ఎరువులకేయాలి. ఇదిగాక భూమి రెండు విధాలగా యుండును. దీన్ని సాయిల్, సబ్‌సా యిల్ అంటారు. పై 9 అంగుళముల భూమిని "Soil' అంటారు. దానికింద (Sub soil) ఈ పైభాగమునందే చెట్లకు వలయు ఆహారము ఉండును. కాని (Sub soil) నందు విషతుల్య మగు ఆహారపదార్థము లుండును. అంచేత ఆధా మిని ప్రతిసంవత్సరం ఆత, అరఅంగుళములంగా పట్టున దున్నుచుండవలెను. అప్పుడు సూర్యరశ్మి గాలితగిలి అందున్న విష ఆహారం మంచి ఆహారంగా మారును. ఈవిధంగా ప్రతిసంవత్సరం దున్నుచూ భూమికి నడుము విరుగకుండునట్లు Sub s il ను అనేకమారులు దున్ని నీటిని పెట్ట వలెను.

పంటలమార్పు

ఒకసారి ఒకరకపు చెట్టును పాతినపుడు దాని వలన కొంతకాలానికి, కొన్ని విషపదార్థములు భూమిలో మిగిలిపోవును. రెండవసారి కూడా ఆమొక్కనే తిరిగి నాటితే, వెనుకటి విషపదా ర్థాలచేత భూమి నిరసించి పంటక్రమేణా పంట పొడైపోవుటకు అవకాశము గలదు. ఈవిషపదా ర్థము మరో మొక్కకు మంచి ఆహారముగానాం డవచ్చును. అందువల్ల పైరులను మార్చుచేయుట లాభకరం. భూమియొక్క సారాన్ని మార్చేదా నికి, ఈనాడు మనరైతులు పంచల్ని మారు స్తుంటారు.

ఈవిధంగా భూమియొక్క సారమును నిల బెట్టి, బలపర్చుటకు మనదేశములో ఒకపంట అయినతరువాత, దానిని పీకులుగా నుంచియో యెరువుల వేసియో, లేక కొంతకాలం ఏపంట గానీ వేయకుండా ఉంటంగా నీ పైరులను మా ర్చుటచేతనో సారాన్ని అట్టిపెడతారు. భూమి యొక్క స్థితినిబట్టి, ఏపదార్థములను వేసినట్ల యితే అది తీర్చి చుకొనగలదో, ఆ ఆహారమును మొక్క ఎంతవరకు తానుపయోగ పరచుకొను నో తెలిసికొని చేయుట మొక్కయొక్క ఆ యారోగ్యాభివృద్ధికి సహాయపడినవారగుదుము.

ఎరువులు

ఎరువులను వేయుటంలో రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలి. అవసరమగు దానికంటె ఎక్కువ ఎరువును భూమిలోవేసిన, మొక్క తన కు కావాలిసినదానికంటె, దొరికిన ఎడల ఎక్కు వఆహారమును తీసికొను స్వభావముకలదిగాన, ఆమొక్కఆహారమును, తీసుకొని జీర్ణించు ఙానలేక తుదకు పండిపోతోంది.

విషయాల్ని రైతులెరుకపర్చడానికి పర్చడ్డ వ్యవసాయశాఖ నిష్ప్రయోజనంగా ఉంది.

ఇసుకప్రదేశం

కేవలం ఇసుకప్రదేశం నిష్ప్రయోజనం. కాని సాధారణంగా గరువుప్రదేశంలో విసుకైనా అందులో కొంతను న్నుండకతప్పదు. అందుచే వివిధతరగల్ల భూములలో వివిధములను పంట పండుచుండును ఇదిగాక వర్షపునీడిభూమి నిలుంది. అందులో పత్తితక్క ఇంకోటేమీపండదు ప్రతి అందులో కప్ప ఇంకేమి పండదుకూడాను.

ఏలా సాగుచేయాలి ?

భూమికిముదలకుణం నీటిని తనలో నిలువ చేసుకొని అనీటిని ప్రవహించునటుల చేయుట. ఈలాంటిభూమిని ఆవర్ణమైన స్థితిలోనుండు నట్లు చేసినచో ఏవిధమగు ఎరువు అవసరంలేదు. కాని అపలు నిరువులు వేయకుండిన కొన్ని సంవ త్సరములకు భూములు నిస్సారమగును. అంచేత భూములను ఎరువువేయుటకు కొన్నిప్రదేశములలో పశువులను గట్టియూ, చెత్తాచెదారములను వేసియూ, భూమిమీద గడ్డితినుట, మున్నగు వానిచేకప్పబడు, దున్నుటకుముందు ఆ గడ్డితిను లను తొలుబెట్టుదురు. ఇటుల చేయుటవలన, భూమిమంచిపడుటకును వచ్చుటయేగాక కాలిన బూడిద నుంచి ఎరువుగామారును.

తరువాతి సాగుచేయుటకుముందు నీరు పెట్టుట యందు కొంచెం జాగ్రత్తగాపెట్టాలి. ఒకొక్క సమయాలనీరు ఎక్కువవుతుంది. అందువల్ల పంటకు నష్టము కలుగవచ్చును. మాగాణిభూము లలో ఇట్టి ఎక్కువనీటిపారుదలకై కాలువల అవ్వుబడును. మెట్టభూములలో తలాంటికాలు వలు భూములో పలవేయుండును. ఈ రీతిగా నీటిని అవ తలకు పంపిన దానితో కూడుకున్న ఎరువులు కూడా పోవును. నీటివలన నష్టమెక్కువగుట చే నీటిని ఆవలకు పంపవలెను.

ఎరువులు నుపయోగించు విధానం

శాస్త్రసమ్మతమగు ఎరువులు సూపర్ఫరసు, నత్రజని, పోటాషియం ఇవే మొక్కలకు అవసర మగు ఎరువులు, అందుచేత ఎరువుల వేయుటకు ముందు, భూమిలోని ఆహార పదార్థముల పాళ్లను నిర్ణయించి, తక్కువైన పదార్థములనే వేసిన మొక్కలకు లాభకరంగా యుండును.

ఇతరంగా ఉన్న ఎరువులు మూడురకాలు, మొదటిది, గోడ్ల ఎరువు, "గడ్డి, పేడ, ఉచ్చ" వరుసగా ముఖ్యం, రెండు, పచ్చి ఎరువులు; ఆకులు, కొమ్మలు, రెమ్మలు; మూడు; పిండి పరువులు; ఆముదం, వేరుసెనగ, గానుగ, వేప, పిండి మంచిది. ఇదిగాక పాటిమన్ను కూడా ఉపయోగం.

మొక్కలికి ముఖ్యంగా ద్రవ పదార్థం మం చిది. అంచేత గోడ్ల ఎరువు చాలా అవసరం. మ

పశుపోషణ

పశువుల ఎరువు మంచిదవటం వల్ల అందులో, మీ అధికంగా సారవంతంగా బలంగా ఉన్న ఎరువు సంపాదించాలంటే పశువులు ఆరోగ్యంగా ఉంటం అవసరం. అందుకని పశువులను జాగ్రత్తగా పోషించాలి.

చిన్నదూడలు, ముసలి యెద్దులు, మంచి ఆహారము వానిని తీసుకొనవలెను. ఉచ్చ యొక్క సుగుణములు గొడ్డుయొక్క స్వభావ మును, బట్టియుండును. పాడి ఆవులకలన బల హీనమగు ఎరువు వచ్చును. ఈ పశు ఎరువు అను జాగ్రత్త పరచి ఉపయోగించిన మరితర ఎరువు లవసరం లేదు. మనము సాధారణంగా ఉప యోగించు 0-2-6 విలువగల పంటచెరుకు అయిన పశువుల ఎరువులను భూమిలో వేసిన 0.11.6 విలువగల ఎరువుకు సమానమగును. ఈవిధంగా అవసరంగా విలువగల పశువులను ఉపయో గించు చున్నాను, మనరైతులు, కొన్ని సమయా లందు ఈ ఎరువును అజాగ్రత్తగా పారవేయు దురు.

ఇతర దేశాల్లో పశుపోషణ

ఇతర దేశాలలో పశువులకు మంచిగచ్చుపావి ళ్లుకట్టి, గడ్డిని క్రిందపరచి అందులో పశువులను గట్టివేయుదురు. అందుమూలముగా ఆపశువుల మలమూత్రాలు, భూమిలోనికి ఇంకి పోకుండ వడ్డిని జానబెట్టి మంచి ఎరువు తయారు చేయు దురు. మరియూ ఈగచ్చు పావిళ్లను స్లోపుగా కాలువలు వేసి ఆమూత్రమును ఒకగోతిలోకి పం పుదురు. ఈవిధంగా ఇతర దేశాలలో పశువుల ఎరు వును చాలా విలువగా చూచెదరు.

మనదేశంలోనో

సాధారణంగా మనపశువులను కట్టు పావిళ్లు లోకి వెళ్లి తేలు దుర్వాసన వచ్చును. అది అమ్మో నియా అవబడును. అందులో భూమికి మిక్కిలి ఉపయోగకరమగు నత్రజని ఉండును. ఆ అ మ్మోనియా గాలిలో అవిరి రూపంగా పోవుట చే ఆఎరువు నిరుపయోగ మగును. ఈపశువుల ఎరువును, ప్రతిదినమునూ, తీసి ఒకగోతిలో వేసి దానిమీద కొంతమట్టిని వేసిన కొంతకాలమునకు పులిసి మంచిఎరువగును. ఈఎరువును ఒకముడ్డిగా వేసిన సుద్దగా గడ్డకట్టుకొని నిరుపయోగమగును.

గొడ్ల ఎరువే లాభకరం

ఈ పశువుల ఎరువునందు 100 కి $1\frac{1}{2}$ ఫాస్ఫ రస్సునూ, 2 పోటాషియమునూ, 4 నత్రజనునూ ఉండును. కాబట్టి ఇన్నాళ్లు ఎరువులు భూమి యొక్క Structure, Tescture లు సంగా ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించును. కాని నీటికి సౌకర్యమున్న భూములకు పశు ఎరువుల నుపయోగించుటయే లాభకరము. కేవలం రసా యన ఎరువుల నుపయోగించుట వలన భూమి యొక్క శక్తి క్షీణించునియూ, దానికి గొడ్డ ఎరువే మంచినియూ, ప్రభుత్వమువారు కూడా అంగీకరించారు.

ఇతర ఎరువులు

వర్షములు కురియకముందు, ఏండాకాలంలో గొర్రె ఎరువు పొలములో వేసిన మంచిది. అందు లో నత్రజను ఉంది. నత్రజను మొక్కలు పచ్చ గాను, నిగనిగ పెరిగే లాచేస్తుంది. ఆకులను, రెమ్మలను వృద్ధిచేస్తుంది. ఫాస్ఫరసు గింజలను వృద్ధిచేసి, బలపరచి, కాయలలో రసమును పెం పొందింప చేయును. ఇక పోటాషియం కమ్మ దనాన్ని ఏర్పరచ చేస్తుంది. రుచిభేదే బాగా వుండేలా చేస్తుంది. ఒక ఏకరానికో రాత్రి 1800 లేక 2000 గొర్రెలను కట్టిన మంచి ఏరువగును.

పంది ఏరువుందు వేడి ఏర్పరచ కలదు. అందువలన మొక్క యొక్క అభివృద్ధి ఏర్పరచై తాత్కాలికంగా పంట ఏర్పరచై లాభం ఉన్న ట్లు కన్పించును గాని కడకు క్షీణమగు నష్టము కలుగును. అదిగాక కాయలు ఒకవిధముగ పాడన మొదలు వానిని బొందును. ఈ ఏరువును కేవ లము వర్తక దృష్టితోనే ఉపయోగింతురు. ఈ ఏరువులవ భూమి లీపై పాడైపోవును.

పాటిమన్నులో సాధారణంగా గొడ్ల ఎరువు లోనున్న పోటాషియం, ఫాస్ఫరసు, నత్రజనుకా క అధికంగా లాభకరమగు పదార్థములు కలవు. ఈ ఏరువులవల భూసారము క్రమముగా హెచ్చి అదివిధముగా తిస్తుచుండును. మరియూ గింజకు మంచి గుచిని కలుగచేయును. ఈ మన్నును ఎంత ఎక్కువగాశోలినా పంటకుపకారం మాత్రం లే దు. ఇది పరిపూర్ణనుగు ఎరువులలో మొదటిదిగా పరిగణింపబడుచున్నది. ఇది అన్ని పైరులకూ ని రాఘాటంగా ఉపయోగ పడుతుంది.

ఎముకలను యంత్రములందు పొడిగాచేయబడి పొలములలో వేయుదురు. ఇందులో ఫాస్ఫ్రరసం డుటచే కాయలలోని రసము, గింజలు మొదలగు నవి బాగా పెంపొందును. ఈ పొడి భూమిలో కలపి అనేకమార్పులు చెందినగాని ఎరువుగా త యారుగాదు. అందుచే చాలా కాలమునకు గాని చెట్టుకు సారవంతముగా నుండదు. ఇది పాటిమ న్నంతి లాభంగాను. చమురులుగూడా నిటులనే ఉపయోగించబడును.

ఎరువుగా పిండ్లుకూడా ఉపయోగింతురని చె ప్పియున్నాను. వీనిలో ఆముదపు పిండికన్న వేరు సెనగయందు నత్రజను ఎక్కువగా కలదు. అయి నాకాన్ని పైరులకి ఆముదపు పిండియూ, నురి కొన్నింటికేవేరుసెనగపిండియూ ఉపయోగింతురు ఆముదంపిండి చలువ చెక్కువచేయును అందుచే వీరు తిక్కువగా యున్న ప్రదేశాలో ఉపయో గింతురు. ఆముదపు పిండిలో రెండు రకాలు న్నాయి.

మొదటిది పాడితోకూడినపిండి, రెంటోది, పై పొట్టులేనిది. పట్టిపప్పు దానికన్న పొట్టుతో నున్నది. మిక్కిలి లాభకరం కాని బలముతో పొ ట్టులోనున్న పిండి రెండు బస్తాలకి పొట్టులేనిదో బస్తాయే సమానం పంటామదం పిండిలో చాలా మట్టుకు ఆహారపదార్థములు మాడిపోయి. గట్టిగా నుండి మొక్కకు నిరుపయోగముగా నుండును.

వేఱు సెనగను మంచినీటి స్పష్టయి ఉన్నచో యుపయోగించిన లాభకారి. తోట పైరులకు ని మ్మ, దబ్బ- మొదలగుచెట్లకు వేరుసెనగపిండే మం చిది. మాగాణి మెట్టపైరుల నుపయోగించవచ్చును ఇందులో Ph0phates ఏక్కువగా నుండును. అందువల్ల భూమియొక్క శక్తి. స్థిక్కబ్బు స్వక్రమముగా నుండును. ఎముకల పొడిలోకంటె ఇందులో Netr0gen తక్కువకలదు. ఈఏరువు లలో 100 కి 5 పాళ్ల నూసెయుండిన లాభకారి గాని అంతకన్న ఎక్కువున్న నష్టదాయకము.

రసాయన ఎరువులు

ఇందులో Super ph0rphats Amn0niem nichates మొదలగునవి ముఖ్యం వీటిని వాడున పుడు ఆభూమియొక్క గుణమునుబట్టియూ. ఈ ఏరువుల పాళ్లను కొనుగా తెలిసినవేగాని ఉప యోగించకూడదు. ఇవి సరిగా ఉపయోగించని యెడల నష్ట మధికముగా నుండును. ఇన్నాళ్లదా కా పశువుల ఎరువును ఉపయో గించుచూ కొత్తగా ఈ ఏరువులను పయో గించిన మొదటి ఏరువును నాశనంచేసిరి తరువాత గానిపైరుకు లాభంచేయదు.

సూపర్ ఫాస్ఫేటు, భూమిలోని సారమంత యూ నొక్కసారిగా తీసికొని మొక్కకిచ్చి వేయును. అప్పుడు మొక్క పెరుగునేగానీ, భూమి కే విధమగు పహాయమునూ చేయదు.

ఈఏరువులను ఆయాకాలములందే ఉపయో గించవలయును. అప్పుడే లాభంకలుగును. లేనిచో రసాయన ఏరువులవలన పంటకు చాల నష్టములకలు గును. పైరునాశనము కూడాఅగును. దేశీయ ఏరువులవలన ఇట్లెన్నడునూహంభవించదు.

ఏరువెప్పుడెయ్యాలి

ఏరువువేయుటకుముందు భూమిని తడిపి, ఏరు వువేసి, అమరువాడు, కలుపు మొక్కలను తీసి వేసినయెడల, ఏరువుసారము, కలుపుమొక్కలు తో పోకుండా ఉంటేగాక త్రోక్కుడు వలన ఏరువుభూమిలో కలియుటకవకాశం కలదు. ప్రతిఒక్క ఏకరానికి 2 బండ్ల పశుఏరువుకావ లెను. రసాయనక ఏరువులు జాగ్రతనను, రొలది గను, వాడిన లాభకరము. మన్నెం ఏరువుగా పరిగణింప బడకపోయినా, భూమియొక్క StreectureTedcture లనుబాగుగానుంచును. మట్టికుంను జిగటను తగ్గించును. ఇదిపైరునకు లాభకరం."

II

భూములలో నుండు లేడాలను బట్టి ఆ యా భూములందు ఒకొక్క పైరువిశేషంగా పం డులు రేగడభూములందు ప్రత్తి, గోధుమ, కంది పెసగ, మొదలను మెట్టపంటలు పండును. ఇసుక భూముందు వేరు సెనగ, అల్లం, బంగాళాదుం ప, మొదలగునవి పండును.

భూములను విభజించినట్లే పంటలను కూడా నాల్గు విధాల విభజించిరి. వరి, జొన్న, గోధుమ సజ్జమొదలగు ఆహార పదార్థాలు, 2. కంది, పె సర మొదలైన పప్పుపదార్థాలు 3. కంప, పెండ లంమొదలగు రుంపజాతులు 4. చంగల్వమొదలగు గడ్డిజాతులు,

భూమి సారవంతం కోలుపోకుండా ఉండేం దుకు, భూమి అవసరంగా వీదుగా ఉంచకుం డుటకు పైపంటలు వరుసగా చేయుచుందురు.

వరిబాగుగా పెరగటానికి నత్రజను ఎక్కువ అవసరం. అందుచేత భూమిలోని నత్రజను ఎక్కువగా ఖర్చవును. అంచేత ఓసారి వరిపంట వేసి తరువాత ఆచేలో పప్పుజాతగు జనుము వేయుటవలన, దానిచేళ్లలో Nitrojen నిలువ చేయబడి యుండును.

